RNI No : TELTEL/2008/24799
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం
పేజీలు: 12
వెల: రూ.5
ఆదిలాబాద్, హైదరాబాద్ సోమవారం, 14 ఏప్రిల్ 2025 సంపుటి: 18 సంచిక: 37
Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com






# సంపాదకీయం

## అతి పెద్ద దౌత్య విజయం

ప్రపంచాన్ని వణికించిన ముంబయి ఉగ్రదాడి ప్రధాన కుట్రదారుల్లో ఒకడైన తహవ్వుర్ హుస్సేన్ రాణాను ఎట్టకేలకు భారత్‌కు తీసుకుని రావడం ఓ రకంగా భారత్ దౌత్య విజయంగా చెప్పుకోవాలి. వివిధ దేశాలతో దౌత్యపరంగా అనుసరిస్తున్న వ్యవహారాలను గమనించినప్పుడు రాణాను అమెరికా అప్పగించడం అన్నది ఓ రకంగా మోడీ దౌత్య విజయంగానే చూడాలి. అలాగే ఎన్ఐఎ చేసిన కృషి కూడా తక్కువేం కాదు. ఈ కారణంగానే రాణను అమెరికా అప్పగించడంతో భారత్‌కు తీసుకొచ్చారు. ప్రస్తుతం అతడు ఎన్ఐఏ కస్టడీలో ఉన్నాడు. ఈ పరిణామాల నేపథ్యంలో తహవ్వుర్ రాణా కేసుకు సంబంధించి గతంలో ప్రధాని మోదీ చేసిన ఓ ట్వీట్ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.14 ఏళ్ల క్రితం చేసిన ఆ పోస్ట్‌లో రాణా కేసును ఉద్దేశిస్తూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ దౌత్య విధానాలను మోదీ తీవ్రంగా విమర్శించారు. 2011లో ఈ కేసుపై అమెరికా కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ముంబయి దాడుల్లో రాణా ప్రత్యక్ష పాత్ర లేదని తేల్చింది. అయితే, ఆ ఘటనకు కారణమైన ఉగ్ర సంస్థకు అండగా నిలిచాడన్న అభియోగాలపై అతడిని దోషిగా తేల్చింది. ఈ తీర్పుపై 2011 జూన్ 10న ప్రధాని మోదీ ట్విటర్ వేదికగా స్పందించారు. ముంబయి దాడుల ఘటనలో తహవ్వుర్ రాణాను అమాయకుడని యూఎస్ ప్రకటించడం.. భారత సార్వభౌమత్వాన్ని అవమానించడమే. మన దేశ విదేశాంగ విధానానికి ఇది భారీ ఎదురుదెబ్బ అని మోదీ ఆనాటి పోస్ట్‌లో రాసుకొచ్చారు. అప్పుడాయన గుజరాత్ సిఎంగా ఉన్నారు. ప్రస్తుతం రాణా అప్పగింత నేపథ్యంలో ఈ పోస్ట్‌ను నెటిజన్లు షేర్ చేస్తూ.. ప్రధాని దౌత్య విధానాలను కొనియాడుతున్నారు. తహవ్వుర్ రాణాను తీసుకురావడంలో కేంద్ర ప్రభుత్వం భారీ విజయాన్ని సాధించిందని ప్రశంసిస్తున్నారు. ఇకపోతే రాణా అప్పగింతపై అమెరికా స్పందించింది. ఉగ్రదాడుల బాధ్యులకు తగిన శిక్ష పడేలా భారత్ చేస్తున్న ప్రతి పనికి సుదీర్ఘకాలంగా అమెరికా మద్దతు అందిస్తూ వస్తోంది. ప్రపంచవ్యాప్తంగా పెను సమస్యగా మారిన ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ఈ రెండు దేశాలు కలిసి పని చేస్తున్నాయి. ఆ నిబద్ధతను చాటిచెబుతూ తహవ్వుర్ రాణాను అప్పగించాం అని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి టమ్మీ బ్రూస్ వెల్లడించారు. అమెరికాలోని లాస్ ఏంజెలెస్ నుంచి తహవ్వుర్ రాణాను అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ ప్రత్యేక విమానంలో గురువారం దిల్లీకి తీసుకొచ్చారు. అనంతరం పటియాల హౌస్ కోర్టులో హాజరుపర్చారు. దీనిపై కోర్టు విచారణ జరిపి రాణాను 18 రోజుల ఎన్ఐఏ కస్టడీకి అప్పగించింది. ఇప్పుడు కస్టడీలో రాణాను ప్రశ్నించడం ద్వారా వివరాలు రాబట్టనున్నారు. ప్రధాని మోదీ ఫిబ్రవరిలో అమెరికా వెళ్లినప్పుడే రాణా అప్పగింతకు మార్గం సుగమమైంది. 14న మోదీతో జరిగిన సమావేశానంతరం సంయుక్త మీడియా సమావేశంలో ట్రంప్ ఈ విషయాన్ని ప్రకటించారు. భారత్, అమెరికాల మధ్య నేరస్థుల అప్పగింత ఒప్పందం ఉండటంతో రాణాను అగ్రరాజ్యం కస్టడీలో ఉంచింది. అతడి అప్పగింతపై అన్ని కోర్టుల్లో ఎన్ఐఏ విజయం సాధించడంతో తరలింపు సాకారమైంది. రాణాను భారత్‌కు అప్పగించాలని 2023 మే 16వ తేదీన సెంట్రల్ డిస్ట్రిక్ట్ ఆఫ్ కాలిఫోర్నియా జిల్లా కోర్టు ఆదేశాలిచ్చింది. దానిని నైన్త్ సర్క్యూట్ కోర్టులో పలు లిటిగేషన్లద్వారా అతడు సవాలు చేశాడు. వాటన్నింటినీ కోర్టు తిరస్కరించింది. అనంతరం రిట్ ఆఫ్ సర్టియోరరితోపాటు హెబియస్ పిటిషన్లను, అత్యవసర అప్పీళ్లను యూఎస్ సుప్రీంకోర్టులో రాణా దాఖలు చేశాడు. వాటిని సుప్రీంకోర్టు ఇటీవల తిరస్కరించడంతో అతడి అప్పగింతకు మార్గం సుగమమైంది. రెండు దేశాల మధ్య ఒప్పందం కారణంగా భారత్ సరెండర్ వారెంట్‌ను పొందడంతో రాణాను తరలించడం ప్రారంభమైంది. చివరకు అతడిని భారత్‌కు తీసుకొచ్చి భారత్ భారీ విజయం సాధించింది. తహవ్వుర్ రాణాను దేశానికి తీసుకు రావడాన్ని అతి పెద్ద దౌత్య విజయంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఇది మోదీ ప్రభుత్వ దౌత్య నైపుణ్యాన్ని, న్యాయంపై నిబద్ధతను తెలియజేస్తుందని షా పేర్కొన్నారు. అయితే రాణా అప్పగింత పక్రియను యూపీఏ హయాంలో ప్రారంభించామని కాంగ్రెస్ స్పష్టం చేసింది. కానీ మోడీ విదేశాంగ విధానంపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ ఇప్పుడు సమాధానం చెప్పాలి.

## ఈవీఎంలు పూర్తిగా సురక్షితం

మొదటిపేజీ తరువాయి..

ప్రతి ఓటర్ సరైన సమాచారాన్ని పొందేలా, పూర్తి భద్రతతో, పారదర్శకతతో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడడం ఎన్నికల కమిషన్ ప్రథమ ప్రాధాన్యత అని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ అన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి భారతీయ పౌరుడు తప్పనిసరిగా ఓటర్‌గా మారాలని ఆయన సూచించారు. ఝూర ండ్ పర్యటనలో ఉన్న సీఈసీ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను (ఈవీఎం)లను హ్యాకింగ్ చేయవచ్చని, దీనికి సాక్ష్యాలు కూడా ఉన్నాయంటూ ఇటీవలే అమెరికా జాతీయ నిఘా విభాగం అధిపతి తులసీ గబార్డ్ అన్నారు. ఈ వ్యాఖ్యలను సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించి విచారణ జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఈ అంశంలో కేంద్ర ప్రభుత్వం, భారత ఎన్నికల సంఘం తమ నిజాయితీని కచ్చితంగా నిరూపించుకోవాలని పేర్కొంది. "త్వరలో పలు రాష్ట్రాలకు ఎన్నికలు జరగనున్న వేళ ఈవీఎంలపై కలుగుతున్న సందేహాలకు ఎలక్షన్ కమిషన్ జవాబుదారీగా వ్యవహరించాల్సిన సమయమిది" అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రణదీప్ సూర్జేవాలా అన్నారు.

## ఒకే తప్పును మళ్లీ చేయవద్దు..

మొదటిపేజీ తరువాయి..

జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని, బీఆర్ఎస్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ప్రజల మధ్య తిరుగుతూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని కేటీఆర్ ప్రశంసించారు.



"డంపింగ్ యార్డ్ వంటి కీలక సమస్యలపై పోరాడుతున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నారు. మంచి నాయకుడిని గెలిపిస్తే మార్పు సాధ్యమని ఆయన నిరూపించారు" అని కేటీఆర్ పేర్కొన్నారు. రాజశేఖర్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించడానికి శ్రమిస్తున్నారని తెలిపారు."ఏ ఎన్నికైనా, ఏ సందర్భమైనా, ఈసారి కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పాలి. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడే పార్టీ బీఆర్ఎస్ మాత్రమే" అని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ప్రజల భవిష్యత్తును కాపాడాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. "ఈ నెల 27న పార్టీ 25 ఏళ్ల ప్రయాణాన్ని ఘనంగా జరుపుకుందాం. ఇది తెలుగు రాష్ట్రాల్లో రెండో ఘనత సాధించిన పార్టీగా మన గర్వం" అని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేటీఆర్ సభకు ముందు భారీ ర్యాలీ జరిగింది. కాంగ్రెస్, బీజేపీలకు చెందిన పలువురు నేతలు కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

## నేడు ఎస్సీ వర్గీకరణ జిఓ విడుదల చేస్తాం

మొదటిపేజీ తరువాయి..

దాంతో దేశంలోనే ఎస్సీ వర్గీకరణ అమలు కోసం జీఓ విడుదల చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ రికార్డ్ క్రియేట్ చేసేందుకు సిద్ధమైంది. ఇప్పటికే అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలపగా, ఆ బిల్లుకు గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ ఆమోదం తెలిపారు.సచివాలయంలో ఎస్సీ వర్గీకరణ క్యాబినెట్ సబ్ కమిటీ తాజాగా సమావేశం అయింది. ఎస్సీ వర్గీకరణ క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిఅధ్యక్షతన సబ్ కమిటీ సమావేశం జరిగింది. అనంతరం మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ సబ్ కమిటీ నేడు ఉదయం 11 గంటలకు మరోసారి బేటీ కానుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రేపు ఉదయం ఎస్సీ వర్గీకరణ జి.ఓ విడుదల



చేస్తామని తెలిపారు. జీవో మొదటి కాపీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేస్తామని చెప్పారు. తాజాగా జరిగిన సమావేశంలో సబ్ కమిటీ వైస్ చైర్మన్, మంత్రి దామోదర్ రాజా నర్సింహ, సభ్యులు, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, ఏక సభ్య కమిషన్ చైర్మన్ శమీమ్ అక్తర్, సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, న్యాయ శాఖ కార్యదర్శి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఈ మార్చి నెలలో ఆమోదం తెలిపింది. మంత్రి దామోదర రాజనర్సింహ ప్రవేశ పెట్టిన ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. దశాబ్దాలుగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ఇది గొప్ప విజయం అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిన తరువాత సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ దళితులకు అండగా ఉంటోంది. మరోవైపు దశాబ్ధాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం కొనసాగుతోంది. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. 1960 లోనే ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్య లాంటి దళితున్ని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే. దళితుడు మల్లికార్జున ఖర్గేను ఏఐసీసీ అధ్యక్షుడిగా కాంగ్రెస్ నియమించింది. పంజాబ్ కేసు సుప్రీం కోర్టులో సుదీర్ఘ కాలం కొనసాగింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏడుగురు జడ్జిల ముందు ఎస్సీ వర్గీకరణకు సంబంధించి సుప్రీం కోర్టులో మన వాదనలు వినిపించాం. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే వర్గీకరణకు అనుకూలంగా తెలంగాణ శాసనసభలో తీర్మానం చేశాం. అందుకు అనుగుణంగా మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం. వన్ మెన్ కమిషన్ ను ఏర్పాటు చేసి.. కమిషన్ ఇచ్చిన నివేదికను ఆమోదించాం.59 ఎస్సీ ఉపకులాలను 3 గ్రూపులుగా విభజించి 15 శాతం రిజర్వేషన్లు వారికి న్యాయం జరిగేలా పంచాం. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాల్లో ప్రాధాన్యం కల్పిస్తాం. 2026 జనగణన పూర్తి కాగానే ఎస్సీ రిజర్వేషన్లు పెంచుతామని' సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

## నేటి నుండి భూభారతి రెవెన్యూ కొత్త చట్టం!

మొదటిపేజీ తరువాయి..

పథకాలపై విస్తృత ప్రచారం కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. రాజ్యాం గం ప్రకారం అప్పీల్ వ్యవస్థ ఉండేలా తీసుకువస్తున్న భూభారతిపై ప్రచారంలో సైతం వెనకబడి ఉన్నామని కార్యకర్తలే విమర్శిస్తున్నా రు. ధరణికి, భూ భారతికి మధ్య తేడాలు ఏమేం ఉ ంటాయో కూడా జనానికి చేర్చకపోతే.. రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతిప క్షాలదే పైచేయి అవు తుందని చెబుతున్నారు. మళ్లీ పట్వారీలు వచ్చేశా రంటూ బీఆర్ఎస్ చేసే ప్రచారానికి కౌంటర్ ఇవ్వలేకపోతే.. ఎందుకు గ్రామ రెవెన్యూ వ్యవస్థ ఎంత అవసరమో? అర్థమయ్యేలా చేయకపోతే కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందులు తలెత్తుతాయన్న ఆందోళనను సీఎం రేవంత్ రెడ్డి గుర్తించాలని, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రైతులు అనుకుంటున్నారు.




## ఇందిరమ్మ కమిటీలు అత్యంత జాగ్రత్తగా పనిచేయాలి

మొదటిపేజీ తరువాయి..

తదితరులు పాల్గొన్నారు. గ్రామ స్థాయిలో లబ్ధిదారుల ఎంపికలో ఇందిరమ్మ కమిటీలు జాగ్రత్త వహించాలని అర్హులనే ఎంపిక చేయాలని సీఎం సూచించారు. ఇందిరమ్మ కమిటీ తయారు చేసిన జాబితాను మండల అధికారులతో తహశీల్దార్, ఎంపీడీవో, ఇంజినీర్‌లతో కూడిన బృందం క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీ చేయాలని సీఎం ఆదేశించారు. ఎవరైనా అనర్హులకు ఇల్లు దక్కినట్లయితే తక్షణమే దానిని ఇందిరమ్మ కమిటీకి తెలియజేసి ఆ స్థానంలో మరో అర్హుడికి ఇల్లు మంజూరు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఎవరైనా దందాలు చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే కేసులు నమోదు చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అనర్హులు ఎవరైనా ఇల్లు దక్కించుకొని నిర్మించుకుంటే చట్టపరంగా చర్యలు తీసుకోవడంతోపాటు వారు పొందిన మొత్తాన్ని వసూలు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుకు మంజూరైన ఇంటికి అతని సౌలభ్యం ఆధారంగా అదనంగా 50 శాతం మేర నిర్మించుకునే అవకాశం కల్పించాలని సీఎం సూచించారు. లబ్ధిదారుకు ఆర్థికపరమైన ఊరట లభించేందుకుగానూ సిమెంట్, స్టీల్ తక్కువ ధరలకు అందేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లు చొప్పున, ప్రతి గ్రామంలో లబ్ధిదారుల ఎంపిక ఉండేలా ఇందిరమ్మ ఇళ్ల జాబితాను సిద్ధం చేసే పనిలో అధికారులు



నిమగ్నమయ్యారు. మొదటి విడతలో మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి 71 వేల లబ్ధిదారులతో ఒక జాబితాను సిద్ధం చేశారనే విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ గ్రామాన్ని వదిలేసి మిగతా గ్రామాల నుంచి ఇందిరమ్మ కమిటీలు లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నాయి. లబ్ధిదారుల ఎంపికలో ఎమ్మెల్యేల సూచనలను కూడా అధికారులు పరిగణనలోకి తీసుకుంటారు. మొత్తంగా రెండు విడతల్లో కలిపి రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల మందితో జాబితాను సిద్ధం చేశారు. ఆ జాబితాను ఈనెలాఖరు లోగా ప్రకటించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

కాగా లబ్ధిదారుడు సొంత ఖర్చులతో తన స్థలంలో పునాదులు తీసి బేస్‌మెంట్ వరకు పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా చేస్తే లబ్ధిదారుడి బ్యాంకు అకౌంట్లో ప్రభుత్వం రూ.లక్ష జమ చేస్తుంది. మెజారిటీ లబ్ధిదారులకు డబ్బులు లేక నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ముందుకు రావడం లేదు. పూరి గుడిసెలు, షెడ్లలో నివాసముంటున్న కొంతమంది లబ్ధిదారులు వాటిని తొలగించి ఇళ్లు నిర్మించాలి. మరికొందరు సర్కారు నిర్దేశించిన రూల్స్‌నకు అనుగుణంగా నిర్మించుకునేందుకు సిద్ధంగా లేర ఈ విధంగా పలు కారణాలతో జిల్లాలో ఆశించిన స్థాయిలో ఇళ్ల నిర్మాణ పనుల్లో పురోగతి కనిపించడం లేదు. ఏప్రిల్ నెలాఖరులోగా కేటాయించిన లక్ష్యాన్ని చేరుకునేందుకు అధికారులు మార్గాలను అన్వేషిస్తున్నారు. ఇందులో భాగంగానే స్వశక్తి సంఘాల్లో సభ్యులైనటువంటి లబ్ధిదారులకు ఇంటి నిర్మాణాల నిమిత్తం లోన్లు అందించేందుకు గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ యంత్రాంగం కార్యాచరణ రూపొందించింది. ఇంటి నిర్మాణంలో పునాదుల వరకు వెచ్చించనున్న వ్యయం నిమిత్తం స్వశక్తి సంఘాల నుంచి అర్హులైన లబ్ధిదారులకు రూ.లక్ష రుణాన్ని ఇవ్వాలని గ్రామీణాభివృద్ధి శాఖ నిర్ణయించింది. ఇంటి నిర్మాణం ప్రారంభించే లబ్ధిదారులు స్వశక్తి సంఘంలో సభ్యులై ఉండి దరఖాస్తు చేసుకుంటే గ్రామైక్య సంఘం లేదా మండల, జిల్లా సమాఖ్యల ద్వారా లోన్‌ను ఇవ్వాలని నిర్ణయించారు. రోజువారీగా సమీక్షించి ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ పనులు చేసేందుకు లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నామని ఇన్‌ఛార్జి అదనపు పాలనాధికారి చందర్‌నాయక్ వెల్లడించారు. నిరుపేదలైన లబ్ధిదారులకు స్వశక్తి సంఘాల నుంచి రుణసాయాన్ని అందించాలని నిర్ణయించినట్లుగా ఆయన పేర్కొన్నారు.

## భూభారతి కనీసం 100 ఏళ్ల పాటు ఉంటుంది

మొదటిపేజీ తరువాయి..

అప్పగించాలని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీసీఎల్ఏ ప్రధాన కమిషనర్ నవీన్ మిత్తల్, సీఎం ఓఎస్డీ, రెవెన్యూశాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్ పాల్గొన్నారు. సోమవారం రోజున ముందుగా 3 మండలాల్లో పైలట్‌గా భూభారతి అమలు కానుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జూన్ 2 నాటికి రాష్ట్రవ్యాప్తంగా భూభారతి అమలవుతుందని పేర్కొన్నారు. శాసనసభ ఎన్నికలకు భూభారతి రిఫరెండం అవుతుందని అన్నారు. మే నెల మొదటివారంలో గ్రామపరిపాలనాధికారుల నియామకం ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. భూములకు భద్రత కల్పించడమే ప్రధాన ధ్యేయంగా భూ భారతి చట్టాన్ని, పోర్టల్‌ను అందుబాటులోకి తెస్తున్నామని రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సచివాలయంలోని తన ఛాంబర్‌లో మీడియాతో ఆదివారం ఇష్టాగోష్టి నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ఈ భూభారతి చట్టాన్ని, పోర్టల్‌ను ప్రజలకు అంకితం చేస్తారని తెలిపారు. రాష్ట్రంలో రైతుల భూముల పరిరక్షణ బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అధికారంలో వస్తే ధరణి ()ని బంగాళాఖాతంలో కలుపుతామని మేమిచ్చిన హామీని నమ్మి.. ప్రజలు మాకు అధికారం కట్టబెట్టారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ధరణిని బంగాళాఖాతంలో వేసి అందరికీ ఆమోదయోగ్యమైన భూ భారతి చట్టాన్ని తీసుకురావడం ఇందులో రెవెన్యూశాఖ మంత్రిగా భాగస్వామ్యం అయ్యే అవకాశం తనకు వచ్చినందుకు తన జన్మ ధన్యమైందన్నారు. భూ భారతి చట్టాన్ని తొలుత మూడు జిల్లాలలోని 3 మండలాలలో ప్రయోగాత్మకంగా అమలు చేయబోతున్నాం. ఈ 3 మండలాలలో వచ్చిన ఫలితాలను దృష్టిలో పెట్టుకొని జూన్ 2వ నాటికి పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నారు. భూభారతి చట్టం 2029 శాసనసభ ఎన్నికలకు మాకు రిఫరెండమని గతంలో శాసనసభలోనే ప్రకటించాం, ఇప్పుడు కూడా మరో మారు స్పష్టం చేస్తున్నానని పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. భూములపై రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా రైతాంగానికి ఒక భరోసా , భద్రత కల్పించడమే లక్ష్యంగా ఈ చట్టం రూపొందించాం. గతంలో మాదిరిగా రాత్రికి రాత్రే ఇద్దరు వ్యక్తులు కలిసి చట్టాన్ని రూపొందిస్తే మా ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా రైతులు మేధావులు నిపుణులతో చర్చించి చట్టాన్ని రూపొందించాం. భూ భారతి అమలులోకి వచ్చిన తర్వాత గతంలో చెప్పినట్లుగానే ధరణి ముసుగులో జరిగిన భూ అక్రమాలపై ఫోరెన్సిక్ ఆడిట్ చేయిస్తామని తెలిపారు ఒకేసారి



భూ యజమానులు తమ భూమి వివరాలు తెలుసుకునేందుకు పోర్టల్‌ను సందర్శించవద్దని మంత్రి పొంగులేటి రిక్వెస్ట్ చేశారు. దాంతో మొత్తం పోర్టల్ ఆగిపోయే ప్రమాదం ఉందన్నారు. కొంతమంది ఉద్దేశ పూర్వకంగా పోర్టల్‌ను ఆగిపోయేలా చేయాలని చూస్తే చర్యలు తీసుకునేందుకు రేవంత్ రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారని పొంగులేటి తెలిపారు. కేంద్రప్రభుత్వ ఎన్ ఐ సి ఆధ్వర్యంలో నిర్వహించే పోర్టల్ లో ఆధునిక అంశాలను జోడిస్తూ అత్యాధునిక వెర్షన్‌ను ప్రజలకు అందించే ప్రయత్నాలు సాగుతున్నాయి. రిజిస్ట్రేషన్లకు ఆటంకం లేకుండా పోర్టల్ అభివృద్ధి సాగుతుంది. మే నెల మొదటివారంలో గ్రామ రెవెన్యూ పాలనా అధికారులను అమలులోకి తెస్తాం. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభమైంది. గతంలో ధరణిని తీసుకువచ్చిన సమయంలో దాదాపు 4 నెలల పాటు రిజిస్ట్రేషన్లు నిలిపివేశారని గుర్తుచేశారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా క్రమ క్రమంగా పోర్టల్‌ను అభివృద్ధి చేస్తామన్నారు రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి చట్టం, పోర్టల్ అమలుకు సంబంధించి ప్రయోగాత్మక గ్రామాలలో స్వయంగా పర్యటిస్తానని మంత్రి పొంగులేటి వెల్లడించారు. సంబంధిత జిల్లాల మంత్రులు కూడా పర్యటిస్తారని తెలిపారు. కలెక్టర్ల ఆధ్వర్యంలో అవగాహనా సదస్సులు నిర్వహించనున్నాం. భూభారతిలో ఎమ్మార్వో స్థాయి నుంచి సిసిఎల్ వరకు సుమారు 5 స్థాయిలలో భూ సమస్యల పరిష్కారానికి వీలుగా అధికారాలు వికేంద్రీకరణ చేశామన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల సంఖ్య ఆధారంగా ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. తర్వాత సమస్యలు తగ్గితే ట్రిబ్యునల్స్‌ను కుదిస్తాం. ధరణిలో గతంలో ఉండే 33 మాడ్యూల్స్‌ను ఆరు మాడ్యూల్స్‌కు తగ్గించాం, దీనివల్ల అందరికీ ఈ పోర్టల్ సులభతరంగా ఉంటుందని మంత్రి తెలిపారు.

## నేడు జాతీయ సెలవుగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

కావడంతో.. సోమవారం కూడా హాలిడే రావడం విద్యార్థులకు వరుసగా మూడు రోజులు సెలవులు వచ్చాయి.ఇటీవల కేంద్ర ప్రభుత్వ సైతం కీలక నిర్ణయం తీసుకుంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ హాలిడేగా ప్రకటించింది. సమాజానికి, రాజ్యాంగానికి ఆయన చేసిన కృషికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 14వ తేదీన ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించింది. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లోని విద్యాసంస్థలకు ఏప్రిల్ 14న సెలవు ఉండనుంది. అయితే.. ఈ వారంలోనే ఏప్రిల్ 18న గుడ్ ఫ్రైడే ఉంది. ఆరోజు స్కూళ్లకు సెలవు ఉండనుంది.

## కాల్పులు విరమించండి.. శాంతి నెలకొల్పండి

మొదటిపేజీ తరువాయి..

పార్టీ అఫ్ ఇండియా - మావోయిస్టు పార్టి %లిఖూ× - మీుశీఅర్ాఖుతీఎరి% మధ్యన కాల్పుల విరమణ, శాంతి చర్చల కోసం జోక్యం చేసుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షాలకు లేఖలు రాసింది. ప్రధాని మోదీ, హెూం మంత్రి అమిత్ షా జోక్యం చేసుకోవాల్సిన ఆవశ్యకత పేర్కొంటూ పీస్ డైలాగ్ కమిటీ అధ్యక్షుడు జస్టిస్ చంద్ర కుమార్ ఆదివారం నాడు ప్రధాని మోదీ, అమిత్ షాకు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ' మేము పీస్ డైలాగ్ కమిటీ బాధ్యులము. ఈ కమిటీ పౌర సమాజానికి ప్రాతినిధ్యం వహిస్తున్నది. సిపిఐ - (మావోయిస్టు) పార్టీ, కేంద్ర ప్రభుత్వము మధ్యన కాల్పుల విరమణ - శాంతి చర్చల స్థాపన కోసం ఏర్పాటు అయింది పీస్ డైలాగ్ కమిటీ. ఇరు పక్షాల మధ్య శాంతియుత చర్చలను సులభతరం చేయడంకోసం, కాల్పుల విరమణను ప్రోత్సహించడం, హింసను అంతం చేయడానికి స్థిరమైన పరిష్కారాలను కనుక్కోవడం, ఇరు పక్షాలకు సూచనలు చేయటం కమిటీ ముఖ్య ఉద్దేశం. ఈ కమిటీలో సమాజంలోని వివిధ వర్గాల నుండి న్యాయ కోవిదులు, ప్రొఫెసర్లు, డాక్టర్లు , మానవ హక్కుల నిపుణులు, జర్నలిస్టులు, ప్రజా నాయకులు భాగస్వాములుగా ఉన్నారు. మధ్య భారతదేశములో మావోయిస్టు పార్టీ సాయుధులకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సాయుధులకు మధ్య జరుగుతున్న హింసా విధానాలకు సామాన్య ప్రజలు, ఆదివాసీలు జీవించే హక్కును కోల్పోతున్నారు. నిత్యం ఆయా ప్రాంతాలలో నెత్తుటి మధ్యలోనే ప్రజలు జీవిస్తున్నారు అని పత్రికలలో వస్తున్న వార్తలు చూసి మేము కలవరపడుతున్నాం. ఇద్దరి హింసా విధానాల ఫలితముగా మహిళలు, పిల్లలు, యువత భయభ్రాంతులకు గురవుతున్నారు. గ్రామాలు, గూడేలు వదిలి తరలివెళుతున్నారని వార్తలు వస్తున్నాయి. ప్రభుత్వాలు, రాజ్యంగములో చెప్పిన విధంగా సంక్షేమ రాజ్యము ఏర్పాటు చేయుటకు సరియైన, తగినటువంటి వాతావరణం రోజురోజుకూ సమాజంలో క్షిణిస్తోందని ఆందోళన చెందుతున్నాము. మావోయిస్టు పార్టీ గెరిల్లాలు, ప్రభుత్వ బలగాల మధ్య జరుగుతున్న ఘర్షణను నివారించడానికి కాల్పుల విరమణ - శాంతి చర్చలు ఒక్కటే మార్గం అని ప్రజాస్వామిక వాదులముగా భావిస్తున్నాము. ఇరు పక్షాల మధ్య జరుగుతున్న ఈ సాయుధ సంఘర్షణ దేశంలోని అనేక ప్రాంతాలలో అశాంతి, మరియు ప్రాణనష్టానికి కారణమవుతోంది. మహిళలు మానభంగాలకు గురవుతున్నారు. చిన్నపిల్లలు తల్లి తండ్రులను కోల్పోతున్నారు, గిరిజన సముదాయాలు, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, పెద్దఎత్తున మానవ హక్కులకు విఘాతము కలుగుతున్నది, ఈ హింసా విధానాలు సమాజంలో సామరస్యాన్ని దెబ్బతీస్తూ, అభివృద్ధికి ఆటంకం కలుగుతున్నది. ఈ పరిస్థితుల దృష్ట్యా, భారత రాజ్యాంగం కల్పిస్తున్న సంక్షేమ రాజ్య స్థాపన కోసం మీరు వెంటనే జోక్యం చేసుకోవాలని, దేశంలో రగులుతున్న హింసను, వాటి పరిణామాలను, పరిస్థితులను చక్కపెట్టాలని కోరుతున్నాం. ఇరు పక్షాలు కాల్పుల విరమణకు పూనుకునే విధంగా, ఇరు పక్షాలు శాంతి చర్చల వైపు ప్రయాణించే వాతావరణాన్ని కల్పించుటకోసం, ఈ దేశ భవిష్యత్తు కోసం మీ జోక్యం తక్షణావసరం ఉందని మీరు భావించాలి. దీనికి మీరు సానుకూలముగా స్పందిస్తారని ఆశిస్తున్నాం' అని పీస్ డైలాగ్ కమిటీ లేఖలో పేర్కొంది.

## జానారెడ్డి ధృతరాష్ట్రుడు, దుర్మార్గుడు

మొదటిపేజీ తరువాయి..

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన మంత్రి పదవి అంశంపై స్పందించి కీలక వ్యాఖ్యలు చేశారు. 'నాకు మంత్రి పదవి ఇస్తే కిరీటం కాదు ఒక బాధ్యతగా వ్యవహరిస్తా. నాలాంటి వ్యక్తి మంత్రి పదవి ఇవ్వాలని పదేపదే అడుగుతుంటే చాలా బాధేస్తుంది' అని పేర్కొన్నారు. 'ఒకాయన అంటాడు ఒక ఇంట్లో ఇద్దరి మంత్రి పదవులు ఎలా ఇస్తారు? అని. దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రికెట్‌లో యూసుఫ్ పటాన్, ఇర్ఫాన్ పఠాన్ ఇద్దరు అన్నదమ్ములు ప్రాతినిధ్యం వహిస్తే లేనిదే మంత్రి పదవులు ఇద్దరు ఇస్తే తప్పా' అని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు.మంత్రి పదవి అనేది అడుక్కుంటే వచ్చేది.. కాదు కెపాసిటిని బట్టి వస్తుందని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా జానారెడ్డిపై స్పందిస్తూ.. '30 ఏళ్లు మంత్రి పదవి అనుభవించిన జానారెడ్డికి ఈరోజు రంగారెడ్డి, హైదరాబాద్‌కు మంత్రి పదవి ఇవ్వాలని ఇప్పుడు గుర్తుకు వచ్చింది' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'హైదరాబాద్, మహబూబ్‌నగర్, మెదక్‌లాంటి జిల్లాల్లో మంత్రులకు ఇన్‌చార్జి బాధ్యతలు ఇచ్చినా ఎంపీలు గెలవలేదు. భువనగిరిలో ఒక ఎమ్మెల్యేగా నేను గెలిపించా' అని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రకటించుకున్నారు. 'కేసీఆర్‌ను గద్దె దింపాలని లక్ష్యంతోనే కాంగ్రెస్ పార్టీలోకి వచ్చా. కేసీఆర్‌ను గద్దె దింపిన అది నా కమిట్‌మెంట్' అని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వివరించారు. 'నా మంత్రి పదవి విషయంలో కొందరు దుర్మార్గులు జానా రెడ్డి లాంటి వ్యక్తులు ధృతరాష్ట్ర పాత్ర పోషిస్తున్నారు' అని మండిపడ్డారు. 'రాజగోపాల్ రెడ్డి అంటే గల్ల ఎగరేసుకొని ఉంటాడే తప్పా అడుక్కునే పొజిషన్లో ఉ ండడు' అని పునరుద్ఘాటించారు.

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం, 14 ఏప్రిల్ 2025 | సంపుటి: 18 | సంచిక: 37 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , చైత్రమాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 06:06 AM , సూర్యాస్తమయం : 06:33 PM. దిన ఆనందాది యోగము : చత్ర యోగము, ఫలితము: స్త్రీ లాభము, మర్యాద మన్ననలు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com


## నేడు జాతీయ సెలవుగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం

హైదరాబాద్, ఏప్రిల్ 13: విద్యార్థులకు గుడ్‌న్యూస్. ఎందుకంటే నేడు (ఏప్రిల్ 14న) అంబేద్కర్ జయంతి సందర్భంగా విద్యాసంస్థలకు మరో రోజు సెలవు వచ్చింది. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14న సెలవు దినంగా ప్రకటించారు. ఇప్పటికే.. ఏప్రిల్ 12 రెండో శనివారం, ఏప్రిల్ 13 ఆదివారం సెలవులు

మిగతా1 2లో..

## కాల్పులు విరమించండి.. శాంతి నెలకొల్పండి

**మోదీ, అమిత్ షాలకు పీస్ డైలాగ్ కమిటీ లేఖ**

గత కొంతకాలం నుంచి వరుసగా జరుగుతున్న ఎన్‌కౌంటర్లలో ఎందరో మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. అయితే ఇకనైనా కాల్పుల విరమణ, శాంతి చర్చలు చేపడితే మంచిదని శాంతి చర్చల కమిటీ భావిస్తోంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వము, కమ్యూనిస్టు

మిగతా 2లో..




## నేటి నుండి భూభారతి రెవెన్యూ

# కొత్త చట్టం!

- నేడు భూభారతి పోర్టల్ ఆవిష్కరణ
- మూడు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు
- శిల్పారామంలో ప్రారంభించనున్న సీఎం
- భూ వివాదాలకు చెక్ పెట్టేలా కార్యాచరణ

హైదరాబాద్:ఏప్రిల్ 13

భూభారతి రెవెన్యూ కొత్త చట్టాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తున్నది. శిల్పారామంలో అధికారు లు, మేధావుల మధ్య నేడు ప్రారంభించడానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నది. అయితే కొత్త చట్టంపై అన్నదాతలకు అవగాహన కలిగేలా రైతుల మధ్యే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తేనే బాగుంటుందనే అభిప్రా యం వ్యక్తమవుతున్నది. దీని ద్వారా కొత్తచట్టంపై విస్తృత ప్రచారం కలిగి అన్నదాతలతోపాటు ప్రభు త్వానికీ మేలు జరుగు తుందని గుర్తించాల్సిన అవసరముంది. ధరణిని తీసుకువచ్చిన ప్పుడు గత బీఆర్ఎస్ ప్రభుత్వం మూడుచింతల పల్లిలో రైతుల మధ్య గొప్పగా ఆవిష్కరించింది. చట్టం అమల్లోకి రాగానే గులాబీ కార్యకర్తలు ఊరూరా ఎండ్లబండ్లతో ర్యాలీలు తీశారు. అయితే ఇప్పుడు అన్నదాతల సమస్యలను పరిష్కరించేలా ఏడాదిన్నర కష్టపడి ప్రజామోదంతో తీసుకువస్తున్న ఆర్వోఆర్ -2025 లాంచ్ ప్రోగ్రామ్ ను సాదాసీదాగా నిర్వహిం చాలని ప్రభుత్వం నిర్ణయించడం రైతాంగానికి నిరాశకు గురి చేస్తున్నది. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ప్రధానాంశాల్లో ధరణి పోర్టల్ వైఫల్యం ఒకటి. అందుకే తమ భూములు ఎక్కడికీ పోవని ధైర్యం, నమ్మకం కల్పించేలా భూభారతి అమలుకు శ్రీకారం చుట్టాలని ధరణి బాధితులు కోరుతున్నారు.సన్నబియ్యం పంపిణీలో తప్పా.. ఇతర సంక్షేమ

మిగతా 2లో..

## భూభారతి కనీసం 100 ఏళ్ల పాటు

# ఉంటుంది

- సామాన్య రైతుకు కూడా అర్థమయ్యేలా భూభారతి
- అత్యాధునికంగా భూభారతి వెబ్‌సైట్ ఉండాలి
- భద్రతాపరమైన సమస్యలు రాకుండా చూడాలి
- అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి
- భూభారతిపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష
- భూములకు భద్రత కల్పించడమే ధ్యేయం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



తెలంగాణ రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టుగా మూడు మండలాల్లో అమలుచేయనున్న భూభారతి పోర్టల్‌పై అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మేరకు భూభారతి పోర్టల్ సోమవారం జాతికి అంకితమివ్వనున్నట్లు తెలిపారు. సామాన్య రైతుకు కూడా అర్థమయ్యేలా భూభారతి పోర్టల్ ఉండాలని సీఎం అధికారులను ఆదేశించారు. భూభారతి కనీసం 100 ఏళ్ల పాటు ఉ ంటుందని ఆకాంక్షించారు. అత్యాధునికంగా భూభారతి వెబ్‌సైట్ ఉండాలని, భద్రతాపరమైన సమస్యలు రాకుండా పకడ్బందీగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. భూభారతి నిర్వహణను మంచి విశ్వసనీయత కల్గిన సంస్థకు

మిగతా 2లో..

## ఇందిరమ్మ కమిటీలు అత్యంత జాగ్రత్తగా

# పనిచేయాలి

- దందాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు
- త్వరలో లబ్ధిదారుల జాబితా విడుదల
- ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లు కేటాయింపు
- మొదటి విడతలో 71వేల లబ్ధిదారులకు అందజేత
- ఇందిరమ్మ ఇళ్లపై సీఎం కీలక ఆదేశాలు
- **ఇందిరమ్మ ఇళ్లపై సీఎం సమీక్ష**



ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలు అత్యంత జాగ్రత్తగా పనిచేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. కమిటీలు తయారు చేసిన అర్హుల జాబితాను తహశీల్దార్, ఎంపీడీవో, ఇంజినీర్‌లతో కూడిన మండల స్థాయి బృందం క్షేత్రస్థాయిలో స్వయంగా తనిఖీ చేసి, ధృవీకరించాలన్నారు. ఒకవేళ అనర్హులకు ఇండ్లు కేటాయించబడినట్లు తేలితే, ఆ స్థానంలో అర్హులైన వారికి గృహం మంజూరు చేయాలి. దందాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు . ఇందిరమ్మ ఇళ్లు అత్యంత నిరుపేదలైన అర్హులకే కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ కమిటీల ద్వారానే లబ్ధిదారుల ఎంపిక జరగాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. శనివారం తన నివాసంలో నిర్వహించిన సమీక్షలో రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శులు వి. శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం జాయింట్ సెక్రటరీ సంగీత సత్యనారాయణ, సీఎం ఓఎస్ డీ వేముల శ్రీనివాసులు, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాష్

మిగతా 2లో..

## ఈవీఎంలు పూర్తిగా సురక్షితం

**ఎవరూ ట్యాంపర్ చేయలేరు**

**సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెల్లడి**




భారతదేశంలో ఉపయోగిస్తున్న ఈవీఎంలు పూర్తిగా సురక్షితమని, వాటిని ఎవరూ ట్యాంపర్ చేయలేరని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ స్పష్టం చేశారు. యూఎస్ ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ తులసీ గబ్బార్డ్, కాంగ్రెస్ నాయకుడు రణ్‌దీప్ సుర్జేవాలా ఈవీఎంల విశ్వసనీయతపై ప్రశ్నలు లేవనెత్తిన నేపథ్యంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఈ విధంగా స్పందిం చారు. భారతదేశంలో వాడుతున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎం) పూర్తిగా సుర క్షితం. ఇవి ఇంటర్నెట్, బ్లూటూత్, ఇన్‌ఫ్రారెడ్‌కి కనెక్ట్ కావు. కనుక వాటిని హ్యాక్ చేయడం, ట్యాంపర్ చేయడం సాధ్యం కాదు. మీరు ఓటు వేసినప్పుడు, వీవీపాట్ స్లిప్ వస్తుంది. ఇప్పటి వరకు ఈవీఎంల్లో నమోదైన ఓట్లకు, వీవీపాట్‌లో వచ్చిన స్లిప్‌లకు మధ్య ఎలాంటి తేడా కనిపించలేదు. అంతేకాదు భారత ప్రజాస్వామ్య వ్యవస్థ పూర్తిగా పారదర్శకంగా, సురక్షితంగా ఉ ండేలా భారత ఎన్నికల సంఘం చూసుకుం టుందని అన్నారు.

మిగతా 2లో..

## నేడు ఎస్సీ వర్గీకరణ జిఓ విడుదల చేస్తాం

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి
- ఎస్సీ వర్గీకరణ క్యాబినెట్ సబ్ కమిటీ భేటీ
- నేడు మరోసారి బేటీ కానున్న సబ్ కమిటీ

హైదరాబాద్ తెలంగాణలో సోమవారం నాడు కీలక ఘట్టం ఆవిష్కృతం కానుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ జీఓను విడుదల చేయనుంది.

మిగతా 2లో..



# ఒకే తప్పును మళ్లీ చేయవద్దు..

- జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ది చెప్పండి
- ప్రజలు రేవంత్ రెడ్డిని నమ్మి తీవ్రంగా నష్టపోయారు
- అబద్ధపు హామీలతో ప్రజల జీవితాలు ఛిద్రం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి వంటి మోసగాడిని నమ్మి తీవ్రంగా నష్టపోయారని, రాష్ట్రం ఇప్పుడు చిప్ప చేతికి తీసుకున్నట్లుగా తయారైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మల్కాజిగిరిలో పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు.రేవంత్ రెడ్డి ఇచ్చిన అవాస్తవ వాగ్దానాలు, కాంగ్రెస్ పార్టీ హామీలు ప్రజల జీవితాలను సంక్షోభంలోకి నెట్టాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. “ఒక్కసారి మోసపోతే మోసగాడి తప్పు, కానీ మళ్లీ మళ్లీ మోసపోతే అది మన తప్పే. ఈసారి ఏ ఎన్నిక వచ్చినా కాంగ్రెస్‌ను ఓడించాలి” అని ప్రజలను హెచ్చరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజలు కష్టాల్లో కూరుకుపోయారని, హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు.”ఒకే తప్పును మళ్లీ చేయకండి. జీహెచ్‌ఎంసీతో పాటు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను తరిమికొట్టండి” అని కేటీఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రం మొత్తం చీకటిలోకి వెళ్తున్నా, రేవంత్ రెడ్డి మాత్రం ఆనందంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. “రేవంత్ పాలనలో మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలే అసంతృప్తిగా ఉన్నారు. ఇక ప్రజల పరిస్థితి చెప్పనవసరం లేదు. ఇది వారి వైఫల్య పాలన” అని ఆయన నిప్పులు చెరిగారు.

మిగతా 2లో..



## జానారెడ్డి ధృతరాష్ట్రుడు, దుర్మార్గుడు

**మంత్రి పదవి రాకుండా కొందరు అడ్డుకుంటున్నారు**

**మంత్రి పదవి అడుక్కుంటే వచ్చేది కాదు**

**సామర్థ్యం బట్టి మంత్రి పదవి వస్తుంది**

**కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**

తనకు మంత్రి పదవి రాకుండా కొందరు అడ్డుకుంటున్నారని.. తనలాంటి వ్యక్తి మంత్రి పదవి ఇవ్వాలని పదే పదే అడగడం బాధేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి పదవి అడుక్కుంటే వచ్చేది కాదని.. సామర్థ్యం బట్టి వస్తుందని పేర్కొన్నారు. తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుకుంటున్న జానారెడ్డి ధృతరాష్ట్రుడు లాంటోడని రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అతడి వ్యాఖ్యలతో కాంగ్రెస్ పార్టీలో కలకలం రేపింది.యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో జరిగిన ఓ సమావేశంలో

మిగతా 2లో..

# వర్షం బీభత్సం

**పలు జిల్లాల్లో వడగళ్ల వాన**

**రాష్ట్రంలోని పలుచోట్ల ఈదురుగాలులు**

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షం బీభత్సం సృష్టించింది. జనగామ జిల్లాలో పలు గ్రామాల్లో ఈదురుగాలులు, వడగళ్లతో కూడిన వర్షం కురిసింది. జనగామ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వర్షపు నీటికి ధాన్యం కొట్టుకుపోయింది. జనగామ, లింగాల గణపురం, రఘునాథపల్లి మండలాల్లో వర్షం పలుచోట్ల వర్షానికి పంట నేలరాలింది. అకాల వర్షం తమను నిండా ముంచిందని రైతులు ఆవేదన చెందుతున్నారు.సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట, భీమదేవరపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో కురిసిన అకాల వర్షానికి వరి ధాన్యం, మొక్కజొన్న పంటలు తడిసిపోయాయి. మధ్యాహ్నం ఆకాశం మేఘావృతమై అకస్మాత్తుగా వర్షం కురవడంతో కల్లాల్లో ఆరబోసుకున్న వరి ధాన్యం, మొక్కజొన్న పంటలకు టార్పాలిన్ కవర్లు కప్పుకునే సమయం రైతులకు లేకుండా పోయింది. అరుగాలం పండించిన పంట అకాల వర్షానికి తడిసిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో తిరుమలగిరి, నాగారం మండలాల్లో వర్షం పడుతోంది. పలు గ్రామాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వాన కురుస్తోంది. యాదాద్రి జిల్లా అడ్డగూడూర్ మండలం చిర్రగూడూరు, శాలిగౌరారంలో వడగళ్ల వాన పడుతోంది. హనుమకొండ జిల్లాలోని భీమదేవరపల్లి మండలం పలు గ్రామాల్లో కురిసిన వర్షానికి ధాన్యం, మొక్కజొన్న తడిసింది. అకాల వర్షానికి రైతులు తీవ్రంగా నష్టం చేకురిందని వాపోతున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోఉరుములు మెరుపులతో పాటు ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడుతోంది. పలు మండలాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది.



## మనువాదం నశించాలి.. రాజ్యాంగం రక్షించాలి

### –సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సిఆర్ గోవింద్ రాజ్

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):
ఏప్రిల్ 6 నుండి 14 వరకు సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు "సామాజిక న్యాయ సాధన క్యాంపియన్"ను పురస్కరించుకొని నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో పురి వీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మాగనూరులో బైకులు బయలుదేరి మక్తల్ పట్టణంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం దగ్గరకు చేరుకొవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.ఆంజనేయులు మాట్లాడుతూ నశించాలని నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ కు కారణమైన





మనువాదం నశించాలని అందుకే కార్మిక వర్గం ఐక్యంగా సామాజిక ఉద్యమాలు నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా గోవిందరాజ్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ కార్మిక వర్గం ఆర్థిక పోరాటాలతో పాటు కుల వివక్షకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమంలో భాగస్వాములు కావాలని మన ఐక్యతకు ఆటంకం కలిగిస్తున్న కుల వ్యవస్థను నశించాలని ప్రపంచంలో ఎక్కడా లేని కుల వ్యవస్థను పెంచి పోషిస్తున్న పాలకవర్గాలు కుల వ్యవస్థ సుస్థిరంగా ఉండే పద్ధతుల్ని అనుసరిస్తూ పైకి ప్రజలు నమ్మించడం కొరకు అంబేద్కర్ కు నివాళులు జ్యోతిబాపూలేకు నివాళులు సామాజిక ఉద్యమకారులకు నివాళులర్పిస్తూ ప్రజల్ని మభ్యపెడుతున్నారని కుట్రపూరిత పాలకవర్గాల ధోరణి కార్మిక వర్గం అర్థం చేసుకుని ఐక్య ఉద్యమాల ద్వారా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు భరత్ కుమార్,వివోఏ ల సంగం జిల్లా నాయకులు రామ్ రెడ్డి, మున్సిపల్ యూనియన్ నాయకులు కృష్ణ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరసింహ, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు, ఏపీఎస్ జిల్లా నాయకులు నరసింహ, రై సంఘం నాయకులు బి శివ, అశోక్, ఎల్లప్ప, లోకేష్, గోప్లాపూర్ రాము, డివైఎఫ్ఐ నాయకులు బాలు, రాము , గోవింద్, రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామ గ్రామాన బిజెపి జెండా ఎగురవేయాలి

### –మాజీ ఎంపిటిసి బలరాం రెడ్డి

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి): భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ వేడుకలు మరియు భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా భాగంగా నారాయణపేట జిల్లా మక్తల్ మండలం





పంచాలింగాల్ గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంనిర్వహించడం జరిగింది భారత ప్రధాని నరేంద్ర మోడీ గారుపిలుపు మేరకు గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమంలో భాగంగా పంచాలింగల్ గ్రామంలో నాయకులు మరియు కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ లబ్ధిదారుల దగ్గర కు వెళ్లి వివిధ పథకాలగురించి వివరించడంతోపాటు గ్రామంలో ర్యాలీ నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు నాయకులు సమిష్టిగా పని చేసి విజయం సాధించాలని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు సంగంబండ బలరాం రెడ్డి, మరియు బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు దేవారింటి నర్సింహ రెడ్డి, బీజేపీ మక్తల్ తాలూకా కన్వీనర్ కర్ని స్వామి,రూరల్ మండలా అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి మరియు బీజేపీ మాజీ కౌన్సిలర్ చీరాల సత్యనారాయణ, నర్సిరెడ్డి లక్ష్మిపతి, బాలరాజ్ గౌడ్,శివ లింగం, వెంకటప్ప, మరియు గ్రామస్తులు యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు తేదీని పొడిగించాలి

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 13( ప్రజా జ్యోతి ప్రతినిధి)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఇస్తున్న రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తుకు తేది పొడిగించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్థ0 సైదులు ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి కులం ఆదయ ధ్రువపత్రాల కోసం దరఖాస్తు చేసుకొని సర్టిఫికెట్ రాక అనేకమంది యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రభుత్వం 14 తేదీ సోమవారం రోజు గడువు ముగియనున్నది కానీ మూడు రోజులు వరుసగా సెలవులు రావడం వల్ల సర్టిఫికెట్లు అందక అనేకమంది దరఖాస్తు



చేసుకోలేదని ప్రభుత్వం తేదీని పొడిగించాలని ఆయన డిమాండ్ చేశారు రాష్ట్రంలో లక్షలాదిమంది యువత దరఖాస్తు చేసుకోవడం వల్ల సర్వర్ బిజీ అని ఒక్కొక్క దరఖాస్తుకు అర్థగంట పైన సమయం పట్టడం వల్ల ఇంకా అనేకమంది దరఖాస్తు కోసం ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు ఆన్లైన్ చేసిన తర్వాత ఎంపీడీవో కార్యాలయంలో సెలవుల వల్ల చాలామంది అందించలేదని కావున ప్రభుత్వం అందరూ అందించేందుకు మరింత గడువు ఇవ్వాలని కోరారు

# నల్లమల్ల వాసికి భారత్ విభూషణ్ అవార్డు అందజేత

### ఉమామహేశ్వర ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందజేసినందుకు
### ఆలయ మాజీ చైర్మన్ కందూర్ సుధాకర్ కి అవార్డు ప్రధానం
### విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి ప్రతినిధి)
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రానికి చెందిన కందూరు సుధాకర్ శ్రీశైలం ఉత్తర ద్వారకంగా బాసిల్లుతున్న ఉమామహేశ్వర క్షేత్ర





మాజీ చైర్మన్ కందూరు సుధాకర్ ఉమామహేశ్వర ఆలయ అభివృద్ధికి ఆయన హాయంలో ఎండోమెంట్ శాఖ ద్వారా 9 కోట్ల రూపాయల నిధుల తో పాటు అన్ని సామాజిక వర్గాల ద్వారా విరాళాలు సేకరిస్తూ, ఆలయ అభివృద్ధికి నిరంతరాయంగా కృషి చేసినందుకు గ్రహించిన విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ సమస్త ప్రతినిధులు ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని, మాజీ చైర్మన్ కందూరు సుధాకర్ కుభారత్ విభూషణ్ అవార్డు ను హైదరాబాద్ రవీంద్ర భారతి లో జరుగుతున్న కార్యక్రమంలో ఆ సంస్థ ప్రతినిధులు కందూర్ సుధాకర్ కి అవార్డు అందజేయనున్నారు. ఇదిలా ఉండగా నల్లమల్ల వాసి అయిన కందూరు సుధాకర్ కి భారత్ విభూషణ్ 2025 అవార్డు, ఆలయ చైర్మన్ గా కందూరు సుధాకర్ ఉన్నప్పుడు ఉమామహేశ్వర ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందజేసినందుకు అవార్డు వచ్చినందుకు, మాజీ ఆలయ చైర్మన్ కందూరు సుధాకర్ కి అచ్చంపేట నియోజకవర్గ ప్రజలు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

**చైర్మన్ కందూరు సుధాకర్ హయాంలో ఆలయం అభివృద్ధి ఇలా చెందింది**

శ్రీశైలం ఉత్తర ద్వారకంగా భాసిల్లుతున్న శ్రీ ఉమామహేశ్వర ఆలయం చైర్మన్గా కందూరు సుధాకర్ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రెండు దఫాలుగా చైర్మన్గా విధులు నిర్వహిస్తూ, ఆయన హాయంలో భోగ మహేశ్వరం వద్ద నుంచి భక్తులకు మెట్ల మార్గం




ఏర్పాటు చేసి లోతట్టు ప్రాంతంలోని అందాలను వీక్షిస్తూ.. గుట్టపై ఉన్న ఉమామహేశ్వర క్షేత్రానికి చేరుకునే విధంగా నూతన హంగులతో మెట్ల మార్గాలు ఏర్పాటు చేయడంతో పాటు రైలింగ్ ఏర్పాటు చేసి భక్తులు ఎలాంటి వాహనాలు లేని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెట్లు ఏర్పాటు చేసి భక్తులతో పాటు నియోజకవర్గ ప్రజల అభినందనలు పొందారు. అదేవిధంగా తెలంగాణ ఆంధ్ర, రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర కర్ణాటక భక్తులు శ్రీశైలం వెళ్లే క్రమంలో, మొదటగా శ్రీశైలం ఉత్తర ధారకంగా బాసిల్లుతున్న ఉమామహేశ్వర పరమశివుని ఆలయాన్ని దర్శించుకొని భక్తులు శ్రీశైల మల్లికార్జున దర్శనానికి వెళ్తారు, అట్టి భక్తులకు మధ్యాహ్న భోజనం పరంగా ఇబ్బందులు కలగకుండా అప్పటి ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ సహాయ సహకారాలతో పాటు భక్తుల నుంచి లక్షల్లో విరాళాలు సేకరించి, ఉమామహేశ్వర క్షేత్రంలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి నిత్య అన్నదానానికి పునాదులు వేసిన ఘనత మాజీ చైర్మన్ కందూరు సుధాకర్ కి దక్కడంలో చైర్మన్ పదవికి వన్నె తెచ్చారు, ఆయన హయంలో భారీగా విరాళాలు సేకరిస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు కమిటీ సభ్యులతో కలిసి నిర్వహించారు, అదేవిధంగా చైర్మన్గా ఉన్నప్పుడు స్థానిక మాజీ ఎమ్మెల్యే గువ్వల




బాలరాజు సహాయ సహకారంతో పాటు ఎండోమెంట్ నిధులనుంచి 10 కోట్ల రూపాయల తో వివిధ అభివృద్ధి పనులు ఆలయం వద్ద నిర్వహించారు, ఆయన హాయంలో ఛాలెంజ్గా తీసుకొని ఉమామహేశ్వర కేంద్రంలో నిత్య అన్నదాన కార్యక్రమానికి సత్రం ఏర్పాటుచేసి భక్తులకు నిత్యాన్నదానం ప్రారంభించారు. అదేవిధంగా ఆలయం ముందర భక్తుల వాహనాలు నిలుపుకోవడానికి భారీ పెద్ద మొత్తంలో షెడ్డు ఏర్పాటు చేశారు దీంతో పాటు వీఐపీలు సమీక్ష సమావేశాలు నిర్వహించుకునే విధంగా ఆలయం ప్రాంగణంలో హాలు నిర్వహించారు, ఆలయంలో పెద్ద మొత్తంలో రైలింగ్ తో పాటు స్టోన్స్ భక్తుల సేవార్త టాయిలెట్స్ అన్ని మౌలిక వసతులు మాజీ చైర్మన్ కందూరు సుధాకర్ ఏర్పాటు చేసినందుకుగాను, విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ ఆధ్వర్యంలో నేడు హైదరాబాద్లోని రవీంద్ర భారతిలో కందూరు సుధాకర్ కి భారత్ విభూషణ్ అవార్డ్ దక్కింది. దీంతో నల్లమల్ల వాసుకి అవార్డు రావడం ద్వారా అచ్చంపేట నియోజకవర్గ ప్రజలు మేధావులు కవులు వక్తలు మాజీ చైర్మన్ కందూరు సుధాకర్ కి అభినందనలు తెలుపుతూ నల్లమల్ల ప్రాంతానికి అవార్డు దక్కినందుకు పలువురు హర్షం వ్యక్తం చేశారు

**ఉమామహేశ్వర ఆలయ అభివృద్ధికి నిస్వార్థగా సేవలు అందజేశా మాజీ చైర్మన్ కందూరు సుధాకర్**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామ సమీపంలో శ్రీశైలం ఉత్తర ద్వారకంగా భాసిల్లుతున్న ఉమామహేశ్వర క్షేత్రం ఆలయ చైర్మన్ గా ఉమామహేశ్వరుడు కృపాతో లభించిన చైర్మన్ పదవికి, నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా.. నిస్వార్థకంగా ఉమామహేశ్వరుడు సేవలు అందించే విధంగా నాకు అవకాశాలు కల్పించిన ఉమా మహేశ్వరునికి రుణపడి ఉంటూ, అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వ హాయం లో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ సహాయ సహకారాలతో మరియు దాతల విరాళాల సహకారాలతో పాటు ఎండోమెంట్ సహాయ సహకారాలు ఈవో ఆలయ కమిటీ సభ్యుల సహాయ



సహకారాలతో ఆలయ అభివృద్ధికి నిరంతరాయంగా అందుబాటులో ఉంటూ ఆలయ అభివృద్ధి ధ్యేయంగా విధులు నిర్వహిస్తూ, నా జన్మకు ఉమామహేశ్వరునికి సేవ చేసే అవకాశం లభించిందని కందూరు సుధాకర్ వివరణలో తెలిపారు. నేను చేసిన ఆలయ అభివృద్ధికి శివుని కృపతో నాకు ఈ రోజు భారత్ విభూషణ్ అవార్డు దక్కినందుకు చాలా సంతోషంగా ఉందని మాజీ ఉమామహేశ్వర ఆలయ చైర్మన్ కందూరు సుధాకర్ పేర్కొన్నారు. అదేవిధంగా సమాజంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా సేవ చేసే అవకాశాలు దొరుకుతే తూచా తప్పకుండా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని మాజీ చైర్మన్ కందూరు సుధాకర్ వ్యాఖ్యానించారు.

# సహాయక చర్యలు వేగవంతం

### –కొనసాగుతున్న బండరాళ్ల తొలగింపు
### –టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 13ప్రజా జ్యోతి:
శ్రీశైలం ఎడమ గట్టు కాలువ ఎస్ ఎల్ బి సి, సొరంగంలో జరిగిన ప్రమాద ఘటన నేపథ్యంలో, ప్రమాద స్థలం సమీపంలోని పెద్ద పెద్ద



బండ రాళ్లను ఎస్కవేటర్ సహాయంతో విచ్చినం చేసి, లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు %హాదీజ% టన్నెల్ ప్రత్యేకాధికారి శివశంకర్ లోతేటి తెలిపారు.ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమలపెంట గ్రామంలో గల ఎస్ ఎల్ బి సి, టన్నెల్ ఇన్లెట్ 1 ఆఫీస్ వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శివశంకర్ లోతేటి మాట్లాడుతూ సొరంగ ప్రమాదంలో చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు చేపడుతున్న సహాయక చర్యలలో దినదినంగా పురోగతి సాధిస్తున్నట్లు,తెలియజేశారు.సహాయక చర్యల్లో భాగంగా కన్వేయర్ బెల్ట్ మరమ్మతులు, వెంటిలేషన్ పొడిగింపు,మట్టి తవ్వకాలు,టిబిఎం భాగాలను కత్తిరించే పనులు,స్టీలు ను బయటకు తరలించే పనులు,ఊట నీటిని బయటకు పంపించే పనులు జరుగుతున్నాయని,సహాయక బృందాలు నిర్విరామంగా టన్నెల్ లో సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు ఆయన వివరించారు. ఎస్ ఎల్



బి సి, సొరంగంలో సహాయక బృందాలు తమ సహాయక చర్యల ద్వారా మట్టి తవ్వకాలకు ఏర్పడే ఆటంకాలను నివారించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని,సహాయక చర్యలు నిరాటంకంగా కొనసాగేలా ప్రతి చిన్న అంశంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ప్రమాద ప్రదేశానికి చేరుకునే మార్గాన్ని త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా, సహాయక చర్యల వేగం పెరిగే అవకాశం ఉందని తెలిపారు.టన్నెల్ లోపల సహాయక చర్యలు అత్యంత సమగ్రంగా,ప్రణాళికాబద్ధంగా సాగుతున్నట్లు తెలిపారు.జియోగ్రాఫికల్ సర్వే ఆఫ్ ఇండియా కు చెందిన శాస్త్రవేత్తలు, నీటిపారుదల శాఖ నిపుణులు, టన్నెల్ నిర్మాణాల్లో అనుభవం కలిగిన ఇంజినీర్లు, మరియు ఇతర సంబంధిత శాఖల నిపుణుల సూచనలు,సలహాలను అనుసరిస్తున్నామన్నారు. ప్రతి చిన్న అంశాన్ని కూడా సాంకేతికంగా విశ్లేషిస్తూ,భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా సహాయక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. టన్నెల్ లోపల వాతావరణం,మట్టినిల్వ,నీటి ప్రవాహం తదితర అంశాలపై నిత్యం పరిశీలనలు చేయబడుతున్నాయని,దాని ఆధారంగా తదుపరి చర్యలు వేగవంతంగా తీసుకుంటున్నామని పేర్కొన్నారు.సమీక్ష సమావేశంలో సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, జేపి కంపెనీ సీనియర్ ప్రాజెక్టు ఇంజనీర్ సంజయ్ కుమార్ సింగ్,హైడ్రా ధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలలో ఇచ్చిన హామీలను పూర్తి చేయాలి

### –సూర్య శివశంకర్ గౌడ్ డిమాండ్

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 13ప్రజా జ్యోతి
ఎన్నికలో ఇచ్చిన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి చేయాలనీ ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య శంకర్ గౌడ్ అన్నారు.లక్ష్మణాచారి భవన్ లో నిర్వహించిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ రైతులకు రైతు భరోసా,రుణమాఫీ పూర్తిగా చెయ్యాలి, రైతులకు వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ రుణాల కింద ఇవ్వాలని,రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని,పిడుగు పడి చనిపోయిన కుటుంబాలకు ఒక్కొక్కరికి 10 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి డిమాండ్ చేసారు.తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు వేనెపల్లి రవీందర్ మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ చట్టం ద్వారా నిర్వహిస్తున్న ఉపాధి పనిని 300 రోజులు పని కల్పించాలి,జాతీయ ఉపాధి హామీ పనిని వ్యవసాయ రంగానికి



అనుసంధానం చేయాలి,జాబ్ కార్డు ఉంటేనే రైతులకు రైతు భరోసా ఏడాదికి 12,000 ఇస్తామనడం సరైన విధానం కాదన్నారు,డిహెచ్పిఎస్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీపతి మాట్లాడుతూ,అంబేద్కర్ అభయస్థ అని వెంటనే అమలు చేయాలి,ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కడ్బందిగా అమలు చేయాలి,ఎస్సీ వాడలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని,ఇందిరమ్మ ఇల్లు ఎస్సీలకు ఇవ్వాలని,రాజీవ్ యువ వికాసాన్ని ఏ రాజకీయ జోక్యం లేకుండా పకడ్బందీగా నిరుద్యోగ యువకులకు ఇవ్వాలన్నారు.బీసీల సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షుడు బి.శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 42% రిజర్వేషన్ అమలు చేయాలని,మతాల పేరా రాజకీయాలను చేయ రాదనీ అన్నారు.కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఏ ఐ కె ఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు, పి కృష్ణాజి, నాయకులు నిరంజన్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు బుగ్గ స్వామి, ఏఐవైఎఫ్ ఉపాధ్యక్షులు కేశముల శివకృష్ణ బాలపీర్, ధా0గట్ల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక శాఖ వారోత్సవాలు

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 13ప్రజా జ్యోతి
అగ్నిమాపక శాఖ వారోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 14 నుంచి ఏప్రిల్ 20 తేది వరకు వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు అగ్నిమాపక శాఖ ఒక ప్రకటన లో తెలిపింది.కార్యక్రమాల గోడ,కరపత్రాలను ను జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్ ఆదివారం ఆవిష్కరించారు.వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజు ఏప్రిల్ 14 న అగ్నిమాపక శాఖలో పని చేస్తూ చనిపోయిన వారికి రెండు నిముషాల మౌనం పాటించడం,అగ్నిమాపక శాఖ యొక్క స్టాల్స్



ఏర్పాటు చేయడం, 15వ.తేదీన బహిరంగ ప్రదేశాలలో అనగా బస్టాండ్,రైల్వే స్టేషన్,సినిమా థియేటర్లులో అవగాహన కార్యక్రమం చేయడం జరుగుతుందని,16వ. తేదిన నివాస గృహాల సముదాయాల దగ్గర అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,17వ. తేదిన ఇండస్ట్రీస్ అనగా ఎల్పిజి గోడౌన్స్,పెట్రోల్ పంపు ల వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,1 8వ.తేదిన హాస్పిటల్స్ యందు ఫస్ట్ ఎయిడ్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,1 9వ తేదిన పాఠశాలలు,కళాశాలల యందు విద్యార్థులకు అగ్నిమాపక శాఖ పైన అవగాహన కల్పించి వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరుగుతుందని. చివరి రోజు 20వ తేదిన వారం రోజులపాటు జరిగిన కార్యక్రమాలపై ప్రెస్ మీట్ నిర్వహించడం జరుగుతుందని అధికారులు తెలిపారు.

## అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలి



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 13 నియోజకవర్గ రిపోర్టర్ ( ప్రజాజ్యోతి) : భారత రాజ్యాంగ నిర్మాత భీమ్ రావ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం జరగబోయే ఈ ఉత్సవాన్ని ఘనంగా చేపట్టాలని శివునిపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ ఒక సమావేశంలో పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రం లోని శివునిపల్లి గ్రామంలో ఆదివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో భారత రాజ్యాంగాన్ని రచించిన దళిత బిడ్డ, బడుగు బలహీన వర్గాల కోసం, అనగారిన పేదల హక్కుల కోసం కృషి చేసిన అంబేద్కర్ పుట్టినరోజు ను శివునిపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయవంతంగా జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు నీలరాములు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభ్యుదయ యువజన సంఘం నియోజకవర్గ కన్వీనర్ పోశాల కృష్ణ, మాజీ వార్డు నెంబర్లు, సీనియర్ కార్యకర్తలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పేద ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం

- పెంచిన వంట గ్యాస్ పెట్రోల్, డీజిల్ దరను వెంటనే ఉపసంహరించుకోవాలి



చెన్నారావుపేట( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 13 : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ బండపై రూ. 50ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ మండల నాయకులు జన్ను రమేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, చెన్నారావుపేట మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల నాయకులు జన్ను రమేష్ పాల్గొని. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరరూ 50కి పెంచడం మూలంగా గ్యాస్ ధర876 నుండి905 పెరగడం మూలంగా పేద, మధ్యతరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల కాలం నుండి పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారం పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి పెరిగిన ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ములిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా ధరల మీద ధరల తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై గ్యాస్ ధరలు మోపటం దారుణమని అని ప్రశ్నించారు. అంతర్జాతీయ వ్యాప్తంగా ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దానికి అనుగుణంగా పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాల్సిన మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతుందని ఆరోపించారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించేంతవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువును పెంచాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ మొహమ్మద్ యూనుస్



స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ రిపోర్టర్, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం నూతనంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు తేదీని మరో వారం రోజులు పొడిగించి కుల ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్లు త్వరగా వచ్చేలాగా చూడాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కోరారు. అర్హులైన నిరుద్యోగ యువతకు ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అండగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకోడానికి కుల, ఆదాయ, ధ్రువీకరణ పత్రం కోసం నిరుద్యోగులు రోజుల తరబడి తీవ్రంగా ఇబ్బందులు పడుతూ తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే లక్షలాది మంది దరఖాస్తు చేసుకోగా, దరఖాస్తు చేసుకోవడానికి ప్రయత్నిస్తున్న వారు ఇంకా లక్షల్లో ఉన్నారని తెలిపారు. దీన్ని బట్టి చూస్తే ఉద్యోగ ఉపాధి అవకాశం లేని వారు ఎంత ఉన్నారో మీకు అర్థమవుతుందన్నారు. నిరుద్యోగులకు దాదాపు పది రోజులైనా గానీ ధ్రువీకరణ పత్రం రావడం లేదని, ఇదేమిటని తాసిల్దార్ కార్యాలయంలో అడిగితే సాఫ్ట్వేర్ ఇబ్బంది ఉందని సమయం పడుతుందని చెప్పడంతో దరఖాస్తు చేసుకోవాలనుకున్న నిరుద్యోగులకు తీవ్ర నిరాశ, ఇబ్బంది జరుగుతుందన్నారు. కొన్ని బ్యాంకులకే ఈ పథకం అనుసంధానం ఉన్న నేపథ్యంలో కొత్తగా బ్యాంకులో అకౌంట్లు తీసుకోవడానికి సమయం పడుతుందని, దరఖాస్తు స్వీకరణకు ఈనెల 14 వరకు చివరి తేదీ ఉండడంతో నిరుద్యోగులు తాసిల్దార్ కార్యాలయాల వద్ద బ్యాంకుల వద్ద ధ్రువీకరణ పత్రాల కోసం పడిగాపులు కాస్తున్నారని తెలిపారు. తరచూ సర్వర్ డౌన్ సాంకేతిక సమస్యలు తలెత్తడంతో రోజుల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వరుసగా మూడు రోజులు పాటు బ్యాంకు సెలవల దృష్ట్యా ప్రభుత్వం ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని మరో వారం రోజులపాటు దరఖాస్తు తేదీనే పొడిగించాలని కోరారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి





చెన్నారావుపేట ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) : చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో శనివారం గుడి చైర్మన్ ఊడుగుల వేణుఆధ్వర్యంలోశ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలోశివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్మించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగాఆలయానికి చేరుకుని నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మొక్కులు చెల్లించాడు, అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని ఆయన అన్నారు, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో. ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ వట్టే తిరుపతి రెడ్డి,వ్యవసాయ శాఖ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్. జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, చెన్నారావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్,అమీనాబాద్ మాజీ సర్పంచ్ రమేష్ , తోకల శ్రీనివాస్ రెడ్డి, నన్నే బోయిన రమేష్ ,మండల యువ నాయకుడు వట్టే శ్రీనివాసరెడ్డి. సిద్ధన మంచాల సదయ్య, అందే వెంకటేశ్వర్లు మాజీ కాంగ్రెస్ సర్పంచ్, పెరుమాండ్ల లక్ష్మారెడ్డి, రమేష్, పెరుమాండ్ల మల్లారెడ్డి, బల్గూరి నరేందర్ రెడ్డి, అనుమాండ్ల నాగరాజ్ , దొనకొండ కర్ణాకర్ రెడ్డి, రూపిక, శ్రావణ్ , పెరుమాండ్ల సుదర్శన్ రెడ్డి,సమ్మెట బిక్షపతి, వట్టే రవి కిరణ్ రెడ్డి, వట్టే భరత్ కుమార్ రెడ్డి, సామల సంపత్, కుంట తిరుపతి, పోలాటి గణపతి రెడ్డి, గుల్లపల్లి రమేష్, బొమ్మెర కుమ్మాలు, పులి సారయ్య ,తదితరులు పాల్గొన్నారు

## కనుల పండుగగా హనుమాన్ శోభాయాత్ర





భీమదేవరపల్లి ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి : మండలంలోని ముత్తారంలో హనుమాన్ శోభాయాత్ర శోభాయమానంగా, కన్నుల పండువగా జరిగింది. ముత్తారంలో ఇప్పటివరకు కనీవినీ ఎరుగని రీతిలో సుమారు 10 ఫీట్ల హనుమాన్ విగ్రహంతో, ర్యాలీలో 100 కు పైగా మంది హనుమాన్ భక్తులు పాల్గొన్నారు. అన్ని చోట్లా కాషాయ జెండాలతో, జైశ్రీరామ్ నినాదాలతో అంగరంగ వైభవంగా జరిగిన ఈ హనుమాన్ శోభాయాత్ర ప్రజలను ఎంతగానో అలరించింది. భక్తి పాటలపై హనుమాన్ దీక్ష స్వాములు నృత్యాలు చేస్తూ త్రికూటేశ్వర ఆలయం నుండి ర్యాలీగా ప్రారంభించి, అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద ముగించారు. అంతకుముందు ఆలయ పూజా రులు కోటేశ్వర చారి, చక్రాచారి, అర్చన, హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ధ్వజారోహణ జెండాను అర్చకులు ఆవి ష్కరించారు.

ఈ కార్యక్రమాన్ని ముల్క నూర్ ఎస్సై సాయి బాబు జండా ఊపి ప్రారంభించారు. ముత్తారం మహిళ కోలాట బృందం నృత్యాలు పలువురిని అలరించాయి. శోభాయాత్రలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జైశ్రీరాం.. జైజై శ్రీరాం.. రామలక్ష్మణ జానకీ.. జై బోలో హనుమాన్‌కీ అంటూ భక్తుల నినాదాలతో రామ, హనుమంతుల నామస్మరణ మార్మోగింది. రత్నగిరి, కొప్పూర్, ముల్కనూర్, కొత్తపల్లి తదితర గ్రామాల హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చింతగట్టు, సూదన్ పల్లి గ్రామాల సమస్యలపై సిపిఎం మండల కమిటీ సర్వే

మండల కమిటీ సభ్యులు అశోక్, సుచందర్





హసన్ పర్తి, ఏప్రిల్-13(ప్రజాజ్యోతి) : హసన్ పర్తి మండలంలోని చింతగట్టు, సూదన్ పల్లి గ్రామాలలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామ సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. సర్వేలో భాగంగా మండల కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామాల్లో సర్వే ద్వారా వివిధ సమస్యలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా సైడ్ మోరీలు లేవు, మురికి కాలువలు శుభ్రం చేయకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. చేతి పంపులు చెడిపోయాయి. వృద్ధులకు పెన్షన్లు అందడంలేదు. మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోకపోవడం దోమల మందు పిచికారీ చేయకపోవడం వల్ల దోమలు విచ్చలివిడిగా పెరిగిపోయాయి. ప్రతి మహిళకు నెలకు రూ.2500 అందిస్తామని తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీ ఇచ్చినప్పటికీ అది నెరవేరలేదు. కరెంట్ బిల్లుల, గ్యాస్ సబ్సిడీ సమస్యలపై గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ నల్లాలు వేయడం వల్ల దెబ్బతిన్న రోడ్లను కొత్తగా వేయడం లేదు. మరియు మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదు అని ఆయన అన్నారు. ఈ సర్వేలో పార్టీ కార్యకర్తలు , దామెర గట్టయ్య, దామెర సాంబ, దాట్ల వంశీ, దామెర సంపత్, పుల్ల అనిత, దామెర రమ, నందమూరి రాధ, జన్ను బుజ్జమ్మ, సన్ని, తిరుమల రమ్య, వేలు రజితలు పాల్గొన్నారు.

## పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కావాలని కోరిన నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

- స్పందించిన సీఎం నిధులు మంజూరు చేస్తానని హామీ
- ఆత్మీయంగా పలకరించిన సీఎం రేవంత్ రెడ్డి



రాయపర్తి ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి : పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి సానుకూల స్పందన తొర్రురు మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.50 కోట్లు నిధుల కోసం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అభ్యర్థన. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మరియు నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గంలోని అభివృద్ధి ప్రాజెక్టులు, ముఖ్యంగా తొర్రురు మున్సిపాలిటీ అభివృద్ధిపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు. తొర్రురు పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి టియుఎఫ్ఐడిసి (తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) నిధుల ద్వారా రూ.50 కోట్ల మేర నిధులు కేటాయించాలన్న అభ్యర్థనను సీఎంకు వినతి చేశారు. పట్టణంలో రోడ్ల విస్తరణ, డ్రైనేజ్ వ్యవస్థ అభివృద్ధి, వీధిదీపాల స్థాపన, పార్కులు, నీటి సరఫరా మరియు ఇతర మౌలిక అవసరాల కోసం ఈ నిధులు అత్యవసరమని వివరించారు. ఈ అభ్యర్థనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరించనున్నట్లు హామీ ఇచ్చారు. సీఎంను కలిసిన వారిలో వరంగల్ మాజీ జడ్పీ చైర్మన్ లకవత్ ధన్వంతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాలక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ మున్నూరుకాపు పరపతి సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

- ములుగు జిల్లా అధ్యక్షుడిగా మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన చింతనిప్పుల భిక్షపతి
- ప్రధానకార్యదర్శిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన పొడాల ఓం ప్రకాష్





ములుగు జిల్లా బ్యూరో (ప్రజా జ్యోతి) : ములుగు జిల్లా కేంద్రంలో ఎడ్ల సంపత్,బాణాల సుధాకర్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ బాలాజీ మున్నూరుకాపు సహకార పరపతి సంఘం ములుగు జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. అట్టి ఎన్నికల్లో శ్రీ బాలాజీ మున్నూరు కాపు పరపతి సహకార సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడిగా మూడవ సారి చింతనిప్పుల బిక్షపతి ఏకగ్రీవంగా నియమితులయ్యారు. అనంతరం ఎన్నికల నిర్వహణ సభ్యులు మాట్లాడుతూ.. ఇప్పటికే రెండు సార్లు శ్రీబాలాజీ మున్నూరు కాపు సహకార పరపతి సంఘం జిల్లా అధ్యక్షుడిగా చింతనిప్పుల బిక్షపతి ఎన్నికై మున్నూరు కాపు పరపతి సంఘాన్ని అభివృద్ధిపథంలో నడిపారని నూతన ఒరవడితో మున్నూరుకాపు సంఘాన్ని ముందుకు తీసుకెళ్లడంలో తనవంతు పాత్ర చాలా చక్కగా పోషించారు. అందుకే మరొకసారి అంటే మూడవ సారి కూడా చింతనిప్పుల బిక్షపతిని ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా చింతనిప్పుల బిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా పొడాల ఓం ప్రకాష్, ఉపాధ్యక్షుడిగా తోట తిరుపతి, కోశాధికారిగా సముద్రాల రఘు, సంయుక్త కార్యదర్శిగా ఎ.సురేష్, కార్యవర్గ సభ్యులుగా గందె మధు, జి.రాజు, జి.బిక్షపతి, ఎస్.కుమార్, జి.విజేందర్, సహాయ కార్యనిర్వహణ కార్యదర్శిగా చక్రపు రాజు నూతన కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు. అలాగే ఇప్పటికే రెండుసార్లు శ్రీ బాలాజీ మున్నూరు కాపు పరపతి సహకార సంఘం జిల్లా అధ్యక్షుడిగా చింతనిప్పుల బిక్షపతి ఎన్నికై మున్నూరుకాపు పరపతి సంఘాన్ని అభివృద్ధిపథంలో నడిపారు. నూతన ఒరవడితో మున్నూరు కాపు సంఘాన్ని ముందుకు తీసుకెళ్లడంలో తనవంతు పాత్ర చాలా చక్కగా పోషించారు.అందుకే మూడవసారి కూడా చింతనిప్పుల బిక్షపతిని ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.

## సెయింట్ పీటర్స్ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




భూపాలపల్లి టౌన్ ప్రజా జ్యోతి, ఏప్రిల్ 13 : భూపాలపల్లి పట్టణంలోని సెయింట్ పీటర్స్ హైస్కూల్లో శనివారం రోజున ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు నిర్వహించారు.2024 25 విద్యా సంవత్సరానికి గాను నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ విద్యార్థులను క్యుమిలేషన్ రికార్డ్‌తో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి శ్రీ దేవా నాయక్, సిఐ శ్రీ నరేష్ కుమార్, సెయింట్ పీటర్స్ హై స్కూల్ డైరెక్టర్ శ్రీ జాన్ థామస్ పాల్గొన్నారు అనంతరం జాన్ థామస్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదల వినయ విధేయతలతో చదవాలని తెలియజేశారు ఎంఈఓ దేవా నాయక్ గారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మట్టిలో ఉన్న మాణిక్యాలను వెలికి తీసి సృజనాత్మకత శక్తిని పెంపొందిస్తుందని తెలియజేశారు. సిఐ నరేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాల వైపు పయనించాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఉపాధ్యాయుల పర్యవేక్షణలో పయనించాలని సూచించారు ఈ కార్యక్రమంలో శ్రీ జోసెఫ్ బీనా మేడం బోని మేడంగారు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హసన్ పర్తి, ఏప్రిల్-13(ప్రజాజ్యోతి) : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పలివేల్పుల గ్రామానికి చెందిన గదారబోయిన రాజు (రైతు రాజు) తల్లిదండ్రులు గదారబోయిన చిత్తయ్య, ఈరమ్మ జ్ఞాపకార్థం పలివేల్పుల క్రాస్ రోడ్ నందు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే



హసన్ పర్తి, ఏప్రిల్-13(ప్రజాజ్యోతి): హసన్ పర్తి మండల పరిధి లోని సిద్ధాపూర్ గ్రామానికి చెందిన టిపిసిసి లీగల్ సెల్ స్టేట్ కన్వీనర్, న్యాయవాది అయిన కూనూరు రంజిత్ గౌడ్ కుమారుడు కూనూరు శ్రీహిత్ సాయి మొదటి జన్మదిన వేడుకలో పాల్గొని చిన్నారి చిరంజీవిని ఆశీర్వదించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



హసన్ పర్తి, ఏప్రిల్-13(ప్రజాజ్యోతి): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ రామారం ప్రాంతానికి చెందిన అటికం ఎర్రగట్టు గౌడ్ ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోరిన కోరికలు తీర్చే పాటిమిది ఆంజనేయస్వామి



పాలకుర్తి ఏప్రిల్ 12/ ప్రజా జ్యోతి : మండల కేంద్రంలోని అత్యంత పురాతనమైన, మహిమాన్వితమైన భక్తులు కోరిన కోరికలు తీర్చే శ్రీ పాటిమీది ఆంజనేయస్వామిని శనివారం హనుమాన్ జయంతి (హనుమాన్ జన్మోత్సవం) సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో మండల దీక్ష స్వీకరించాడానికి తెల్లవారు జామునుంచే ఆంజనేయ భక్తులు ఆలయానికి చేరుకొని పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన పాటిమిది ఆంజనేయ స్వామి కోరిన కోరికలు తీర్చే స్వామని మహావీర్ జయంతి సందర్భంగా మండల పూజకు మాలలు వేసుకొని స్వామిని దర్శించుకున్నామన్నారు. భక్తులకు పూజారి గంగు రఘు ప్రత్యేక పూజలు నిర్వహించరు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి



రాయపర్తి, ఏప్రిల్ 13, ప్రజా జ్యోతి : రాయపర్తి మండలంలోని పెర్కవేడు గ్రామ మాజీ ఉప సర్పంచ్ నిజమైన తెలంగాణ ఉద్యమకారుడు అయిన అబ్బోజు రాంసుధాకర్ కూతురు సువర్ష వివాహనికి ఆదివారం హాజరై వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ మాజీ సెక్రటరీ బిళ్ల సుధీర్ రెడ్డి. ఆయన వెంట పార్టీ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వధించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



రాయపర్తి ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి : వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుండె రంగయ్య కూతురు సింధుర - జగదీష్ల వివాహ రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించిన రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు .ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకుడు, బిఆర్ఎస్ మండల శాఖ కార్యదర్శి పూస మధు, యూసఫ్ స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పాండురంగ స్వామి భజన మండలి "చలివేంద్రము ప్రారంభం"

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి)

పట్టణ కేంద్రంలోని శ్రీ పాండురంగ స్వామి భజన మండలి ఆధ్వర్యంలో ఆదివారం రోజున చలివేంద్రం ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా దాతలు గుత్తికొండ పెంటయ్య-చంద్రకళ, మాజీ కౌన్సిలర్ భోగ విష్ణు-భానుమతి, బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యనారాయణ-అపర్ణ, శ్రీ దోర్నాల కరుణాకర్-కమలమ్మ భజన మండలి శాశ్వత చందాదారుల ఆర్థిక సౌజన్యంతో ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చలివేంద్రంను ప్రజలు





సద్వినియోగించుకోవలని కోరారు. ఈ కార్యక్రమంలో భజన మండలి అధ్యక్షులు చక్రాల నరసింహ ఉపాధ్యక్షులు భారత వెంకటేష్ కార్యదర్శి పుప్పాల నాగేశ్వర్ సహాయ కార్యదర్శి దోర్నాల శ్రీనాద్ శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయ అధ్యక్షులు సీత సత్యనారాయణ బోనగిరి యాదగిరి భారత బాలయ్య భారత గిరివాసు గురం కృష్ణ ఆడెపు బాలకృష్ణ సహకార సంఘం మేనేజర్ రుద్ర ఆంజనేయులు ఆడెపు శ్రీనివాస్ మరియు భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బీసీ రిజర్వేషన్ల పితామహుడు బిపి మండల్ 43 వర్ధంతి

**మండల్ కమిషన్ సిఫారసులన్నింటిని వెంటనే అమలు చేయాలి**

– బిసి నేత లింగంగౌడ్

మిర్యాలగూడ, ఏప్రిల్ 13,( ప్రజాజ్యోతి ):

బీసీలను పట్టిపీడిస్తున్న పేదరికం,వెనుకబాటు తనం నుంచి వారిని



బయటపడేసేప్రయత్నంలో బీహార్ మాజీముఖ్యమంత్రి బీపీ మండల్ చేసిన కృషి మరువలేనిదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. బీసీ రిజర్వేషన్ల పితామహుడు 43వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించిన అనంతరం లింగంగౌడ్ మాట్లాడుతూ బిపి మండల్ వెనుకబడిన తరగతుల కమిషన్‌కు అధ్యక్షత వహించారు, ఇది 1980లో తన నివేదికను సమర్పించింది. ఈ కమిషన్ సిఫార్సులప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలువిద్యా సంస్థలలో వెనుకబడిన తరగతుల వారికి రిజర్వే షన్ల అమలుకు దారి తీశాయి.మండల్ సామా జిక న్యాయం,అణగారిన వర్గాల హక్కుల కోసం, ముఖ్యంగా ఓబీసీ ల కోసం గట్టిగా వాదించారని జాజుల తెలిపారు.ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, జ్వాలా, ఊరిబండి శ్రీనివాస్ యాదవ్,ఎస్పీ నాయుడు, దోనేటి శేఖర్,నక్క నాగ రాజు,వంశీ,సైదులు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## కరాటే ఆత్మరక్షణకు దోహదం : మాజీ ఎమ్మెల్యే

హాలియా,ఏప్రిల్13(ప్రజా జ్యోతి)

కరాటే శిక్షణతో జ్ఞానం,దృఢత్వం తో పాటు ఆత్మరక్షణకు ఎంతగానో దోహదపడుతుందని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. హాలియా పట్టణంలో ఆదివారం విక్టరీ ఫోటో ఖాన్ కరాటే అకాడమీ



వేసవి కాల క్యాంపు ప్రారంభోత్సవం చేసి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యార్థి దశలో చదువుతోపాటు ఆత్మరక్షణకు శరీర దృఢత్వానికి కరాటే ఎంతో ఉపయోగపడుతుంధని అన్నారు. అనంతరం విద్యార్థులకు శిక్షణ పొందే విద్యార్థులకు బెల్టులు ప్రధానం చేశారు.కార్యక్రమంలో మాస్టర్ కందుల రమేష్,పట్టణ పార్టీ అధ్యక్షుడు వద్దే సతీష్ రెడ్డి,మాజీ ఎంపిటిసి ఉర్లగోండ వెంకటేశ్వర్లు, సురభి రాంబాబు,బొమ్మిశెట్టి ఆంజనేయులు,సైదాచారి,జానకి రాములు,మహేష్,పిల్లి నాగరాజు, భాష,మేకల శంకర్,బొమ్ము శివ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లో చేరిన ఎంపీటీసీ వెంకటరమణ

గరిడేపల్లి,ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి):

ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పోనుగోడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ-2 మేళ్లచెరువు వెంకటరమణ కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ నియోజవర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి,రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు మాశెట్టి శ్రీహరి,అధికార ప్రతినిధి రామ్ సైదులు,రామచంద్రాపురం మాజీ సర్పంచ్ బొలిశెట్టి సుధీర్,నియోజకవర్గ యూత్ నాయకులు అనంతు కరుణాకర్ గౌడ్,తరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# బాహుబలిలా వస్తున్న కేసీఆర్

## దండుల గులాబీ దళం కదలి రావాలి
## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి
## ఎన్నికలు ఎప్పుడొచ్చినా బీఆర్ఎస్‌దే గెలుపు
## మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

తుంగతుర్తి, ఏప్రిల్ 13,(ప్రజా జ్యోతి):

గులాబీ పార్టీ 25 ఏళ్ల పండుగకు బాహుబలి లా వస్తున్న కెసిఆర్ సభకు లక్షలాది మంది దండులా తరలివచ్చి విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం



మండల కేంద్రంలోనీ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై రజితోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారులకు వచ్చి ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. కేసీఆర్ సీఎంగా లేకపోతే రాష్ట్రం ఎలా ఆగమవుతున్నదన్నది ప్రజలకు అర్థమవుతున్నదన్నారు. విజన్ ఉన్న నాయకుడు కేసీఆర్ అని, ఎడారిగా ఉన్న తెలంగాణను సస్యశ్యామలంగా మార్చాడన్నారు. సాగు, తాగు నీరు, ఉచితంగా 24 గంటల కరెంటు, రైతుబంధు, రైతు బీమా తదితర అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. రేవంత్‌రెడ్డి మోసపూరిత మాటలు నమ్మిన ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టారని, ఇప్పుడు కేసీఆర్‌ను ఎప్పుడు ముఖ్యమంత్రిని చేద్దామా అని



ఎదురుచూస్తున్నారని తెలిపారు.గులాబి దళపతి కెసిఆర్ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, కేతిరెడ్డి గోపాల్ రెడ్డి, గాజుల యాదగిరి, మల్యాల రాములు,మల్లెపాక రాములు, ఆంగోతు నరేష్, వీరోజీ, గౌడ్ చర్ల సత్యనారాయణ,గోపగాని రమేష్ గౌడ్,మట్టిపల్లి వెంకట్, పూర్ణా నాయక్, నాగమల్లు యాదవ్, జాజుగల అంబేద్కర్,వివిధ గ్రామాల టిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ సామాజిక సేవ అభినందనీయం

## ఉచిత కంటి వైద్య శిబిరం ఎంతో ఉపయోగం: ఎంఇఓ సలీం షరీఫ్
## యూటీఎఫ్ కోదాడ డివిజన్ కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

కోదాడ టౌన్, ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి):

యూటీఎఫ్ విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు చేయడమే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు. ఆదివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ కోదాడ డివిజన్ ఆధ్వర్యంలో మ్యాక్స్ విజన్ హైదరాబాద్ కంటి వైద్యశాల సౌజన్యంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎంప్లాయ్ హెల్త్ కార్డు ఉన్న సర్వీస్ లో ఉన్న ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులకు ఈ కంటి వైద్య శిబిరం ఎంతో మేలు చేస్తుందన్నారు. యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు లు మాట్లాడుతూ అధ్యయనం అధ్యాపనం సామాజిక స్పృహ సంఘ లక్ష్యాలలో భాగంగా ఈ సేవా కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. కాగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన చేకూరింది సుమారు 150 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనంత గిరి ఎంఇఓ తల్లాడ శ్రీనివాసరావు, చిలుకూరు ఎంఇఓ మాగి గురవయ్య,మెడివిజన్ వైద్యశాల డాక్టర్ దీప్ సింగ్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఖలీల్ అహ్మద్, యూటిఎఫ్ జిల్లా మహిళాకార్యదర్శి జ్యోతి, యుటిఎఫ్ సీనియర్ నాయకులు చందా శ్రీనివాసరావు, మోతీలాల్,



సనత్ కుమార్, కిషోర్, హమీద్, డివిజన్ బాధ్యులు మైసయ్య, శ్రీనివాస చారి, బచ్చయ్య బాబు, ఆంజనేయులు, సైదులు, సైదిరెడ్డి, విక్రమ్ రెడ్డి, నక్క శీను తదితరులు ఉన్నారు.

# మిగిలింది ఒక్క రోజు మాత్రమే!!

## -రాజీవ్ యువ వికాసానికి వెల్లువలా దరఖాస్తులు..
## -నేటితో ముగియనున్న గడువు

నిడమానూరు , ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి):

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువవికాసం పథకం దరఖాస్తులకు ఒక్క రోజు మాత్రమే మిగిలి ఉన్నది. ఆన్ లైన్ తో పాటు ఆఫ్ లైన్ లోనూ



దరఖాస్తులను తీసుకుంటున్నారు. ఆఫ్లైన్లో వచ్చిన దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులు ఆన్లైన్ చేయనున్నారు.

### ఆన్ లైన్ సేవలకు ఇబ్బందులు

దరఖాస్తుదారులు కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం మీసేవల్లో దరఖాస్తు చేసుకుంటున్నారు. కానీ గత రెండు రోజులుగా వెబ్సైట్ మొరాయిస్తోంది. గత నెలాఖరులో ప్రారంభమైన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఈనెల 4న ముగిసిపోవాల్సి ఉండగా 14 వరకు పొడిగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు నిరుద్యోగులు, ఔత్సాహికులు ఆన్ లైన్, మీసేవ సెంటర్ల వద్ద క్యూ కడుతున్నారు.

### యూనిట్లు ఇలా..

రాజీవ్ యువ వికాసంలో నాలుగు రకాలుగా యూనిట్లు మంజూరు చేయనున్నారు. వంద శాతం సబ్సిడీతో రూ.50వేలు, 90 శాతం సబ్సిడీతో రూ. లక్ష, 80 శాతం సబ్సిడీతో రూ.2 లక్షలు, 70శాతం సబ్సిడీతో రూ.4లక్షల వరకు మంజూరు చేస్తారు. సబ్సిడీపోను మిగతాది బ్యాంక్ లోను.

**-సద్వినియోగం చేసుకోవాలి: భువనగిరి రమేష్, ఎంపీడీవో, నిడమనూరు**

రాజీవ్ యువ వికాసం పథకాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని నిడమనూరు ఎంపిడివో భువనగిరి రమేష్ అన్నారు . నిడమానూరు మండలంలో శనివారం సాయంత్రం వరకు 682 దరఖాస్తులు అందినట్లు సమాచారం.దరఖాస్తుల సమర్పణకు ఈనెల 14వరకు గడువు మిగిలి ఉన్నది. దరఖాస్తులను ఆన్ లైన్ గాని, ఆఫ్ లైన్ గాని సమర్పించేందుకు వీలుంది. మండల పరిషత్ లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి అధికారులను అందుబాటులో ఉంచడం జరిగింది.

**సర్టిఫికెట్లకు దరఖాస్తు కావడం లేదు: నర్సింగ్ శ్రావణ్,ఊట్కూరు**



రాజీవ్ యువశక్తి పథకానికి దరఖాస్తు చేసుకోవాలంటే కుల, ఆదాయం సర్టిఫికెట్లు కావాలి.

వాటి కోసం దరఖాస్తు చేద్దామంటే సర్వర్ పనిచేయడం లేదు. దరఖాస్తు చేసుకున్న వారికి సర్టిఫికెట్లు కూడా రావడం లేదు. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి.

## కోతకు గురైన ముదిమాణిక్యం మేజర్ కాల్వ కట్ట

నిడమనూరు, ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి): నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులోని ముదిమాణిక్యం మేజర్ కాలువకు మొదట (తుము) కుడివైపున కోతకు గురైంది. ప్రస్తుతం కాలువకు తక్కువ మొత్తంలో నీరు వెళ్లడంతో ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదు.మేజర్ కాలవకు అధిక మొత్తంలో నీరు విడుదల చేస్తే ప్రమాదం పొంచి ఉన్నదని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముదిమాణిక్యం మేజర్ కాలువకు సంబంధించిన లస్కర్ లు,మేజర్ కాల్వ పరిధిలోని





ఏఈ,జేఈలు మొద్దు నిద్రలో ఉన్నట్లుగా స్థానిక రైతులు పేర్కొంటున్నారు. ఈ విషయంపై పలుమార్లు మేజర్ కాలువ పరిధిలో ఉన్న జేఈ ,ఏఈలకు నాగార్జునసాగర్ ఎడమ కాలువ వెంట ముదిమాణిక్యం మేజర్ కాల్వకు తూము వద్ద కాల్వకట్ట కోతకు గురి అయ్యే ప్రమాదం పొంచి ఉందని రైతులు పలుమార్లు ఎన్నెస్పీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకపోవడంతో ముదిమాణిక్యం మేజర్ కాల్వ పరిధిలోని నారమ్మగూడెం,తుమ్మడం ,వల్లభాపురం, నేతాపురం,మేగ్యాతండా ,ముదిమాణిక్యం ,అడవిదేవులపల్లి పలు గ్రామాల్లో రైతులతో పాటు ఈ మేజర్ కాలువ చివరి భూములకు సంబంధించిన రైతులు ఆందోళన చెందుతున్నారు. ముదిమాణిక్యం మేజర్ కాల్వ పరిధిలో ప్రస్తుతం పంటలు కోత దశలో ఉండడంతో రైతులకు సాగునీటి అవసరం లేకపోవడంతో మేజర్ కాలువ వైపు ఎన్నెఎస్పీ అధికారులు కన్నెత్తి చూసి పట్టించుకునే నాధుడే కరువైయ్యారు .ఇదిలా ఉంటే ఈ మేజర్ కాలువ పరిధిలో రైతులు వేల ఎకరాల్లో వరి పంట సాగు చేస్తున్నారు. వచ్చే వానకాలం సీజన్లో రైతులు పంటలు సాగు చేసుకోవాలంటే ముదిమాణిక్యం మేజర్ కాల్వకు మొదట ఉన్న తూము కోతకు గురైన స్థలాన్ని వెంటనే మరమ్మతులు చేపట్టాలని ముదిమాణిక్యం మేజర్ కాల్వ పరిధిలోని రైతులు అధికారులను కోరుతున్నారు.

## మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా దాచేపల్లి నరసింహ

నాంపల్లి, ఏప్రిల్, 13(ప్రజా జ్యోతి):

మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షునిగా దాచేపల్లి నరసింహ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఆదివారం మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మశెట్టిశ్రీనివాస్, ఎన్నికల అధికారి నల్లగొండ శ్రీనివాస్, పర్యవేక్షకులు కిరణ్ ,సోమ చంద్రశేఖర్ల సమక్షంలో జరిగిన ఎన్నికలలో దాచేపల్లి నరసింహ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దాచేపల్లి నరసింహ మాట్లాడుతూ సంఘ పటిష్టత కోసం పాటుపడతామని, పేద ఆర్యవైశ్యులకు ప్రభుత్వం తరఫున అందాల్సిన అన్ని పథకాలను వర్తింప చేస్తామన్నారు.ఈ సందర్భంగా దాచేపల్లి నరసింహులు జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు గౌరు కేశవులు, గౌరు కిరణ్ కుమార్,ఎల్లా వెంకటేశ్వర్లు, సోమ శ్రవణ్ కుమార్ ,బండారు లక్ష్మయ్య , వీరమల్ల నరసింహ, వీరమల్ల యాదయ్య, అలంపల్లి మురళి గౌరు లలితయ్య, మంచుకొండ సత్తయ్య, మంచుకొండ శ్రీనివాసులు, వీరమల్ల శ్రీనివాస్ కామిశెట్టి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన వడ్లను తక్షణమే ప్రభుత్వం విక్రయించాలి

-రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గి బ్రహ్మం

హుజూర్ నగర్ ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)

రైతులు పండించిన వడ్లను ప్రభుత్వం తక్షణమే విక్రయించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గి బ్రహ్మం కోరారు. ఆదివారం పట్టణ పరిధిలోని పంట పొలాల వద్ద పోసి ఉన్న వరి రాశులను ఆయన పరిశీలించి మాట్లాడారు. రైతులు ఆరుగాలం పండించిన పంటను ప్రభుత్వం కొనకుండా ఉండడంతో పంట పొలాల్లోనే రాశులుగా పోసి ఉంచారని ఈ విధంగా ఉంచడం ద్వారా ప్రకృతి విపత్తులకు రైతులు ఇబ్బందులు గురవుతున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి ఐకెపి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వడ్లు విక్రయించాలని కోరారు. కార్యక్రమంలో రైతులు మంగారెడ్డి రవీందర్ రెడ్డి వేణు పచ్చిపాల గోపి రేపకుల వెంకన్న పాల్గొన్నారు.



# బడిబాటను ప్రభుత్వం నిర్వహించాలి

**బడి బాటలో అందరూ భాగస్వాములు కావాలి**

**బడిబాటకు నిధులు వెంటనే మంజూరు చేయాలి**

**మన ఊరు మనబడి పెండింగ్ పనులు పూర్తి చేయించాలి**

**ఘనంగా యుటిఎఫ్ 12వ ఆవిర్భావ దినోత్సవం**

**టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎన్ నాగేశ్వరరావు**

కోదాడ టౌన్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):

బడిబాటలో ప్రభుత్వం సమాజంలో అందరినీ భాగస్వాములు చేయాలని టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎన్ నాగేశ్వరరావు లు అన్నారు. ఆదివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో టీఎస్ యుటిఎఫ్ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. అధ్యయనం అధ్యాపనం సామాజిక స్పృహ లక్ష్యాలతో యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నేడు రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉందన్నారు. ఆవిర్భావం నాటి నుండి నేటి వరకు ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణమే కర్తవ్యం గా విద్యారంగ సమస్యలపై పోరాడుతుందన్నారు. ఉపాధ్యాయులు హక్కులతో పాటు బాధ్యతలు నిర్వర్తించాలన్నారు స్వచ్ఛందంగా బడిబాటలో పాల్గొని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించి పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు ప్రభుత్వం బడిబాటను అధికారికంగా నిర్వహించాలని బడిబాటకు నిధులు మంజూరు చేయాలన్నారు మన ఊరు మనబడి పథకంలో మంజూరైన పాఠశాలల అసంపూర్తి పనులను పూర్తి చేయాలన్నారు ఉపాధ్యాయుల పెండింగ్ మెడికల్ జిపిఎఫ్ ఈయల్స్ బిల్సు మంజూరు చేయాలన్నారు. ఉపాధ్యాయులకు యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా కార్యదర్శి జ్యోతి , సీనియర్ నాయకులు తల్లాడ శ్రీనివాసరావు ,చందా శ్రీనివాసరావు ,సనత్ కుమార్, మోతిలాల్, కిషోర్ , హమీద్, శౌరీ, డివిజన్లోని మండలాల బాధ్యులు శ్రీనివాస చారి మైసయ్య శ్రీనివాసరావు, బచ్చయ్య బాబు ఆంజనేయులు సైదులు సైదిరెడ్డి ,విక్రమ్ రెడ్డి ,నక్క శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ సిబ్బందికి ధన్యవాదములు తెలిపిన ఆలయ ఈఓ, చేర్మెన్

ధర్మపురి (ఏప్రిల్ 13)ప్రజా జ్యోతి : హనుమాన్ జయంతి సందర్భంగా చాలామంది భక్తులు జగిత్యాల జిల్లా ధర్మపురి గోదావరిలో స్నానం చేసి వారి బట్టలను గోదావరిలో వేయడం జరిగింది.వాటిని మున్సిపల్ సిబ్బంది సహకారంతో శనివారం, ఆదివారం రోజు నీళ్లలో వేసిన బట్టలను, ఫోటోలను తీసి



కుప్ప వేయడమైనది.వాటిని సోమవారం జెసిపి ద్వారా ట్రాక్టర్లలో అక్కడి నుండి పంపించడం జరుగుతుందని అదేవిధంగా భక్తులు స్నానం చేయడానికి షవర్లకు సంబంధించి రిపేర్ చేసి స్నానం చేయడానికి సౌకర్యం చేయడం జరిగింది.మున్సిపల్ సిబ్బందికి, సానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్ కి,మున్సిపల్ కమిషనర్ కి ఈసందర్భంగా తమ పక్షాన లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ధర్మపురి,ఆలయం చైర్మన్ జక్కు రవీందర్,పాలక మండలి సభ్యులు ధన్యవాదములు తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**జ్యోతి ప్రజ్వలన చేస్తున్న పూర్వ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు**

**కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థిని విద్యార్థులు**

ధర్మపురి(ఏప్రిల్ 13)ప్రజా జ్యోతి : జగిత్యాల జిల్లాలోని ధర్మపురి పట్టణ కేంద్రంలో గల స్థానిక శ్రీ వాణీ విద్యాలయం ఉన్నత పాఠశాల ఆవరణ యందు ఆది వారం రోజు ఉదయం వేళలో ఉన్నత పాఠశాల నందు విద్యను అభ్యసించిన 2004 – 2005వ సంవత్సరం నకు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలను ఎంతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమ నిర్వహణ శుభ సందర్భంగా పాఠశాల యజమాన్యం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఉన్నత పాఠశాలలో ఉన్నత విద్యాను అభ్యసించి వారు ఉ




న్నత స్థానంలో ఉండడం తమకు ఎంతో గర్వ కారణం అని 2004 – 2005వ విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులు ఇరవై సంవత్సరాల తర్వాత నేడు పూర్వ విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం లను ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం లతో ప్రారంభించి, ఆనాటి తమ మధుర స్మృతులను నెమరు వేసుకోవడం జీవితంలో మరచి పోలేని అనుభూతి అని వారు కార్యక్రమాన్ని ఉద్దేశించి తమ అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు.కార్యక్రమ తదానంతరం పాఠశాల యాజమాన్యం గట్ల శ్రీనివాస్, సంఘన భట్ల దినేష్, అక్కెన పెల్లి శ్రీనివాస్, సంఘన భట్ల దత్తాత్రి లతో పాటు, సబ్జెక్ట్ వారిగా భోదించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు జ్ఞాపికలు అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదం లను తీసుకున్నారు. చాలా కాలం తర్వాత మళ్లీ చిన్న పిల్లల లాగా మారి తరగతి గది జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆట పాట లతో ఆడి పాడి ఎంతో ఆనందంగా తమ సంతోషం లను వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో వారితో పాటు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయ ట్రస్ట్ కమిటీ సమావేశం

చొప్పదండి, ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి): సాయిబాబా ఆలయ ట్రస్టు కమిటి అధ్యక్షులు గుర్రం హన్మంతరెడ్డి అధ్యక్షతన 2024–2025 సంవత్సర ఆదాయ, వ్యయాల వార్షిక సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు.

సమావేశంలో ఆదాయ వ్యయాలు ట్రస్టు సభ్యులకు వివరించారు. ఆదాయ, వ్యయాలను సభ్యులు ఆమోదించారు.

ట్రస్టు సభ్యులు బోయినపెల్లి నర్సింగరావు, నలుమాచు రామక్రిష్ణ, పెరుమండ్ల గంగయ్య, కొమ్ముల హన్మంతరెడ్డి,దండె రాజయ్య,గుర్రం ఆనందరెడ్డి, కమిటి సభ్యులు ప్రధాన కార్యదర్శి డోలి రాజయ్య, కోశాధికారి దండె లింగన్న ,సంయుక్త కార్యదర్శి కొల్లూరి ఆనందం,



దూస రాము, ట్రస్టు సభ్యులు తాటిపెల్లి అంజయ్య, కొత్తపెల్లి లక్ష్మణ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## మధ్య దళారులను నమ్మి మోసపోవద్దు ఏఎంసీ చైర్మన్ కచ్చకాయలఎల్లయ్య

కోనరావుపేట: ఏప్రిల్. 13(ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని నిమ్మ పెల్లి ధర్మారం గ్రామాలలో సింగిల్ విండో ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం ఇవ్వాలని అలాగే చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని దీనిపై రైతులు అధైర్య పడవద్దని అన్నారు ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ లు రామ్మోహన్ బండ నరసయ్య వైస్ చైర్మన్ లు బూమ్రెడ్డి మహేష్ ఏఎంసి వైస్ చైర్మన్ ప్రభాకర్ పాక్స్ డైరెక్టర్లు సత్యనారాయణ రావు గంగయ్య ఏఎంసి డైరెక్టర్లు వెంకన్న నాగరాజు అజీమ్ పాషా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ఉప సర్పంచ్ శ్రీనివాస్ మానుక సత్యం ప్రతాపరెడ్డి శ్రీధర్ శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు



## ఇల్లందకుంట అపర భద్రాద్రిలో చంద్ర రథోత్సవం

**శ్రీ సీతారాముల దర్శనానికి భారీగా హాజరుకానున్న భక్తులు.....**

**ఏర్పాట్లను పరిశీలించిన ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు...**

ఇల్లందకుంట,ఏప్రిల్13( ప్రజాజ్యోతి ): ఇల్లందకుంట అపర భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి 11గంటలకు చంద్ర రథోత్సవం (పెద్ద రథం) పైన శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువు కొలువుదీరనున్నారని ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు తెలిపారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఆదివారం రాత్రి 11 గంటల తర్వాత మేళతాళాలతో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారిని చంద్ర రక్తం పైకి తీసుకువస్తారని అన్నారు. ఆదివారం రాత్రి నుండి సోమవారం సాయంత్రం 5 గంటల వరకు తెలంగాణలోని వివిధ జిల్లాల నుండి భక్తులు సుమారు స్వామి వారిని 70 వేల మంది దర్శించుకోనున్నారు. భక్తులకు కోసం హనుమకొండ, జమ్మికుంట, పరకాల, పెద్దపెల్లి లాంటి పట్టణాల నుండి ఆలయం వరకు బస్సు సౌకర్యం ఉంటుందన్నారు.. స్వామివారిని దర్శించుకునే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్ మార్గాన్ని, చలువ



పందిర్లు, వైట్ టెంట్ పాండాలు, తాగునీరు, వైద్య సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.. సోమవారం సాయంత్రం 5గంటలకు తిరుమడవీధులలో పెద్ద రతాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి అనంతరం స్వామివారిని ప్రధాన దేవాలయంలోకి తీసుకెళ్తారన్నారు..

అనంతరం సాయంత్రం8గంటలకు మహా పూర్ణాహుతి కార్యక్రమం వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహిస్తారని భక్తులందరూ



ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు తెలిపారు.ఈ కార్యక్రమం లో ధర్మ కర్తలు పరమేష్, చిరంజీవి, రామ్ రెడ్డి, రాజేందర్,నారాయణ రెడ్డి,నాగరాజు రాజు, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గింజ కటింగ్ లేకుండా వరి కొనుగోలు చేస్తాం

- **గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కోతల ప్రభుత్వం**
- **చివరి ఆయకట్టు వరకు ఎస్సారెస్పీ కాలువ నీరు అందించాం**
- **ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

కాల్వ శ్రీ రాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 13 రైతులు కట్టించి పండించిన వరి పంట గింజ కటింగ్ కాకుండా కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు రైతులకు సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు మడిపల్లి కాలనీ ఆశాన్న పల్లె అంకంపల్లి పెగడపల్లి ఉషన్నపల్లె గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఆయన ఆదివారం రోజున ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులు పండించిన వరి కోతలతో రైతులను ఆర్థికంగా నట్టేట ముంచిందని విమర్శించారు ఎస్సారెస్పీ కాలువల గుండా చివరి ఆయకట్టు వరకు నీరు విడుదల చేసి రైతుల పంటలను కాపాడమని అన్నారు



కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఏమేమో మాట్లాడుతున్నారని విమర్శించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజ నవీన సదయ్య మాజీ ఎంపీటీసీ రావి సదానందం మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోల్సాని సునీల్ రావు దాసరి నరేందర్ కొత్తూరి మొండయ్య దాగేటి రామచంద్రం రాజశేఖర్ సి ఈ ఓ కొల్లేటి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బాధితురాలికి ప్రమాద బీమా లక్ష రూపాయల చెక్కు అందజేత

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 13 కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఊషన్న పల్లె గ్రామానికి చెందిన పెండ్లి సంపత్ గత సంవత్సరం విద్యుత్ షాక్ తో మృతి చెందాడు మృతుని భార్య అనే సూర్యకు ప్రమాద బీ మా పథకంలో మంజూరైన రూపాయలు లక్ష చెక్కును ఆదివారం రోజున ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వీణ సదయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి సింగిల్విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ జిన్న రామచంద్రారెడ్డి జంగ శ్రీనివాస్ రెడ్డి మాదాసి సతీష్ సదయ్య సి ఈ ఓ కొల్లేటి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## యాంకర్ వాయిస్

**-రమణీయం...రథోత్సవం...**

**-రామనామస్మరణతో మార్మోగిన రాములగుట్ట**

**-భక్తజనంతో పులకించిన మామిడిపల్లి**

కోనరావుపేట, ఏప్రిల్ 13:(ప్రజాజ్యోతి ) న్యూస్ వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయం అయిన మామిడిపల్లి శ్రీసీతారామస్వామి ఆలయ ఆవరణలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి ఘట్టమైన రథోత్సవం అత్యంత రమణీయంగా సాగింది. ఆదివారం చైత్ర పౌర్ణమి సందర్భంగా రథోత్సవం నిర్వహించగా రాములగుట్ట భక్తజనంతో పులకించిపోయింది. భక్తుల జేజేలు, జయజయ ధ్వానాల మధ్య రామనామస్మరణ మార్మోగింది. యాజ్ఞచార్యులు మరిగంటి రామగోపాలచార్యులు, అర్చకులు కృష్ణ, లక్ష్మణ్‌లు వేకువజామునే స్వామివారిని మేల్కొల్పి ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలతో అలకంరించారు. అనంతరం సుందరాంగుడు రామయ్యను, ముగ్ధ మోహనురాలు సీతమ్మను పల్లకీలో తీసుకువెళ్లి రంగురంగుల పూలతో ముస్తాబు చేసిన రథంపై ఆశీనులు చేశారు. వివిధ గ్రామాల నుండి అశేషంగా తరలివచ్చిన భక్త జనవహిని రథంపై ఉన్న స్వామివారిని దర్శించుకొని అనాధిగా వస్తున్న ఆచారంలో భాగంగా రూపాయి పెట్టి స్వామివారికి కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ప్రధాన ఆలయం నుంచి



గుంటి హనుమాన్ దేవాలయం వరకు రథాన్ని లాగుతూ డీజే పాటలు, యువకుల నృత్యాలు, మహిళల కోలాటాలు, శ్రీరామంజనేయ దీక్షాపరుల భజనల సంకీర్తనలతో తరలివెళ్లి అత్యంత వైభవోపేతంగా అపురూప రథోత్స ఘట్టాన్ని నిర్వహించారు. సాయంత్రం వేళలో పుష్పయాగం నిర్వహించి ఉత్సమూర్తులను రాములగుట్టపైకి తీసుకువెళ్లి ఏకాంత సేవతో బ్రహ్మోత్సవాలను ముగించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఇన్‌చార్జీ నరేందర్, జూనియర్ అసిస్టెంట్ దేవయ్య, శ్రీరామంజనేయ దీక్షాపరులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీపాదరావు సేవలు అజరామరం

**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

గోదావరిఖని , ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ స్పీకర్ దివంగత దుద్దిల్ల శ్రీపాద రావు రాష్ట్రానికి,కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు అజరామరమని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు.ఆదివారం రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో శ్రీపాదరావు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.గోదావరిఖని బస్టాండ్ ఎదుట గల శ్రీపాదరావు విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై శ్రీపాద విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దుద్దిల్ల శ్రీపాద రావు రాష్ట్ర రాజకీయాలలో చెరగని ముద వేశారన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి జీవితాన్ని అంకితమిచ్చిన మహోన్నత వ్యక్తి శ్రీపాదరావు అని,ప్రజాస్వామ్య పరిరక్షణకు చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయన్నారు.శ్రీపాదరావు ఆశయలకనుగుణంగా ప్రతి కార్యకర్త అంకిత భావంతో పనిచేయాలని రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు.



## గుండెపోటుతో యువకుడు మృతి

కోనరావుపేట: ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని వెంకట్రావుపేట గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. ఈరోజు ఉదయం మృదు స్వభావి మంచికి మారుపేరు నిరుపేద యువకుడు. సిర్రం ప్రశాంత్ హార్ట్ స్ట్రోక్



తో మరణించడం జరిగింది చిన్ననాటి నుండి ఎన్నో కష్టాలను అనుభవించి ఇప్పుడిప్పుడే కుదుటపడుతున్న ఆ కుటుంబాన్ని విధి హార్ట్ ఎటాక్ రూపంలో కబలించడం చాలా బాధాకరం అని గ్రామస్తులు చింతిస్తున్నారు కుటుంబానికి ఆధారమైన ఎదిగి వచ్చిన వ్యక్తిని కోల్పోయి ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. మృతుడు ప్రశాంత్ కు భార్య మరియు మూడు సంవత్సరాల కొడుకు వృద్ధురాలైన అమ్మమ్మ ఉన్నారు నిరుపేద అయినా ఆ కుటుంబానికి ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## కొత్త జయపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న అంజన్న స్వాములకు భిక్ష

**300 మంది స్వాములకు అన్నప్రసాద వితరణ**

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 13, (ప్రజాజ్యోతి) మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన హనుమాన్ స్వాముల భిక్ష నాలుగో రోజు కొనసాగింది.



కొత్తపల్లిలోని జయపాల్‌రెడ్డి ఫామ్‌హౌజ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చల్లహరీష్‌శంకర్ అన్నదాతగా వ్యవహరించగా.. పలువురు ఆంజనేయ స్వామి దీక్షాపరులు, భక్తులు హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా విద్యానగర్ బాలభక్తాంజనేయస్వామి ఆలయ ప్రధాన అర్చకులు చింతల రమేష్ హాజరై..ప్రత్యేక పూజలు చేశారు. దాదాపు 300 మంది ఆంజనేయ స్వాములకు గురుస్వామి డి. సంపత్ ఆధ్వర్యంలో అన్నప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మల్లేశంచారి, గొల్ల రవి, రాజ్‌కుమార్, కుమార్, శ్రీను, విజయ్, పొరండ్ల శ్రీను, నాయక్, కొమురయ్య, తీగలగుట్టపల్లి శ్రీను, రాగంపేట శ్రీనివాస్, సాగర్, మహిళా సేవకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించి 50కిలోల రైస్ అందజేత

జమ్మికుంట,ఏప్రిల్13( ప్రజాజ్యోతి ): జమ్మికుంట మండలం నాగారం గ్రామానికి చెందిన దొంతునూరి ఓదెలు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మృతుని కుటుంబాన్ని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ



చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న – సదానందం పరామర్శించి మృతుని కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.. మృతుని కుటుంబానికి తను అన్ని విధాలుగా అండగా ఉంటానని 50కిలోల బియ్యాన్ని అందించి భరోసనిచ్చారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాసాడి కిషన్ రావు నాగారం, వావిలాల కాంగ్రెస్ కమిటీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర కుమార్, వానరాశి జాన్, నాగారం గ్రామ ఉపసర్పంచ్ ప్రతాప్, నాగారం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బుర్ర సాయిరాం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్రి సదానందం, గణేష్, జస్వంత్, విగ్నేష్, రాకేష్, కట్ట శ్రీను, దొంతునూరి కుమార్, దొంతునూరి మహేందర్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్

జమ్మికుంట, ఏప్రిల్13( ప్రజా జ్యోతి ): జమ్మికుంట మండలంలోని మడిపల్లి తాజా మాజీ సర్పంచ్ మూగల పరశురాములు – పద్మ దంపతుల కూతురు ప్రియాంక వివాహం శ్రీకాంత్ తో మడిపల్లి లో జరుగగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న – సదానందం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం, కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి చెన్నవేన రమేష్, కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల సాంబశివరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, ఎగ్గేటి కుమారస్వామి, తొర్నె సంతోష్, మాసాడి కిషన్ రావు, వడ్లూరి రాములు, యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ల్యాదల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..



## మైలారం, అల్లిపూర్ ,కిష్టాపూర్ గ్రామాలలో ముగింపు యాత్ర

చిన్నకోడూర్ ,ఏప్రిల్13 (ప్రజా జ్యోతి): గడచిన పార్లమెంటు సమావేశాల్లో బిజెపి కేంద్రమంత్రి అమిత్ షా ప్రపంచ దేశాల్లోనే గొప్పదైనటువంటి మన భారత రాజ్యాంగాన్ని అవమానించి రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేయడాన్నీ. పాదయాత్ర కు వచ్చిన కోర్డినేటర్లు సీనియర్ నాయకులు షాకి ఆనంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షాబుద్దీన్ ఖండించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ మాట్లాడుతూ గల్లి నుండి ఢిల్లీ వరకు రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త జై భీమ్ జై బాపు జై సంవిధాన్ అనే నినాదంతో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ,బావి భారత ప్రధాని రాహుల్



గాంధీ ,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ. ఆదేశాల మేరకు . మండల పరిధిలో గత రోజుల నుండి ప్రారంభమైన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర మైలారం కమ్మర్లపల్లి.ఎల్లయ్యపల్లి .రంగాయిపల్లి .కిష్టాపూర్ .అల్లీపూర్ .గ్రామాలుకలియతిరిగి .రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న కుట్రను ప్రతి పౌరుడికి వివరిస్తూ దాన్ని ఎలా తిప్పి కొట్టాలో తెలియజేస్తూ. సాగిపోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చందు, శ్రీకాంత్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతిరెడ్డి,తిరుపతిరెడ్డి,అనిల్,ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ రాజేష్, ఫిషర్మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్, వికలాంగుల జిల్లా అధ్యక్షులు సింగరాల రాజు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు జయంత్, జగన్,నాయకులు శేషు, వేణు, రాకేష్, నాగరాజు,రాజు, భాస్కర్, రాజు, గణేష్,ఎల్లారెడ్డి, హరిబాబు, సలీం తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

### జర్నలిస్టు సంఘాల సమ్మేళనంలో దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బండారు రాజు

రాయపోల్ ఏప్రిల్ 13 ప్రజాజ్యోతి

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని, ముఖ్యమంగా దళిత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బండారు రాజు అన్నారు. హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జేఏసీ కన్వీనర్ మోహన్ బైరాగి, రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జర్నలిస్టు సంఘాల సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. దళిత జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాషపోగు జాన్ సూచనల మేరకు కార్యక్రమంలో పాల్గొని పలు అంశాలపై




మాట్లాడారు. తొలిదశ తెలంగాణ, మలిదశ తెలంగాణ ఉద్యమంతో పాటు నక్సలైట్ ఉద్యమంలో కూడా అసువులుబాసింది దళితులేనని పేర్కొన్నారు. దళిత జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల ఫోరం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పుట్ట రాజు, ఉపాధ్యక్షుడు గణేశ్, ఊషనగల్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సిద్ధేశ్వర స్వామి ఉత్సవాలు

### భక్తిశ్రద్ధలతో అగ్ని గుండ, ప్రవేశం పల్లకి సేవ ముగిసిన ఉత్సవాలు

జహీరాబాద్, ఏప్రిల్ 13( ప్రజా జ్యోతి న్యూస్)

ఝరాసంగం మండలం పరిధిలోని పొట్టిపల్లి సిద్ధేశ్వర స్వామి జాతరోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పల్లకి సేవ,స్వామివారి అభిషేకం, నిత్య పూజలు నిర్వహించి అగ్నిదేవతకు ఆహ్వానం పలికారు. అగ్నిదేవతకు పూజలు నిర్వహించిన అనంతరం పీఠాధిపతులు, భక్తుల మధ్య అగ్నిగుండ ప్రవేశం నిర్వ





హించారు. అనంతరం ఆధ్యాత్మిక ధర్మసభ, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహా మండలేశ్వర్, బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతులు అవధూత గిరి మహారాజ్, సిద్దేశ్వరానందగిరి, ధనశ్రీ, తంగేడుపల్లి, న్యామతాబాద్ పీఠాధి పతులు వీరేశ్వర శివాచార్య, శివయోగి, విశ్వగిరి మహారాజ్ హాజరై భక్తులకు ప్రవచనా మృతాన్ని అందించారు. జహీరాబాద్, నారాయణఖేడ్, బీదర్, ఝరాసంగం, న్యాక కాల్ తదితర ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిద్దేశ్వర స్వామి దేవాలయ ట్రస్ట్ సభ్యులు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశారు. పురంతులు వేసిన దండకాలు పలువుని ఆకట్టుకున్నాయి.

# అంబేద్కర్ సాక్షిగా మారాల్సింది బహుజనులే

### – అంబేద్కర్ ఆశయ సాధన సమితి కన్వీనర్ కె. పరశురామ్

జగదేవపూర్:ఏప్రిల్13(ప్రజాజ్యోతి) భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 1891లో ఏప్రిల్14న జన్మించారు. 1956 డిసెంబరు 6న అమరులయ్యారు. తన జీవితాంతం బడుగు బలహీన వర్గాల కోసమే పనిచేశారు. తన లక్ష్యం బహుజనులకు రాజ్యాధికారం. ఎన్నో అవమానాలను భరించి, అసమానతలను తొలగించడానికి కృషి చేశాడు. బహుజనులు రాజకీయంగా రాణించి రాజ్యాధికారం సాధించాలని ఆశించారు.

చేతిలో కత్తి ఉన్నప్పుడే యుద్ధం చేయాలి..ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆర్థికంగా స్థిరపడాలి..అవకాశం వచ్చినప్పుడే ఆకాశమే హద్దుగా ఎదగాలి..మారాల్సింది ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలు..అధిపత్య కూలాల కాదు..భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటిన నేటికి దళిత బహుజనులు రాజ్యాధికారం సాధించలేకపోయారు. కారణం బహుజనులంతా ఐక్యంగా లేకపోవడమే మూలకారణం. జనాభా లెక్కల ప్రకారం దేశంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ ప్రజలు 93 శాతం ఉన్న రాజ్యాంగ ఫలాలు మాత్రం ఏడు శాతం ఉన్న కులాల వారే అనుభవిస్తున్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిద్రలేని రాత్రులు కాపు కాసి రాసిన రాజ్యాంగంలో బహుజనులకు రిజర్వేషన్ అవకాశం కల్పించారు. రాజ్యాంగ హక్కుల కోసం ఏళ్ల తరబడి బహుజనులు ఉద్యమాలు చేస్తున్న హక్కులు అంతంత మాత్రంగానే అమలు అవుతున్నాయి. బహుజనులకు రాజ్యాధికారమే అంబేద్కర్ ఆశయ లక్ష్యం. అణగారిన వర్గాలంతా అంబేద్కర్ ఆశయాన్ని మరిచి అధిపత్య కులాల కుంపటిలో మునిగితెలుతున్నారు.

**సమిష్టిగా ఉద్యమిస్తేనే రాజ్యాధికారం**

భారతదేశంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ కులాల వారు సంఘాలుగా విడిపోవడం ద్వారానే నేటికి రాజ్యాధికారానికి దూరం అవుతున్నారు. ముఖ్యంగా సమాజంలో కులవ్యవస్థ ఉండడం వల్లనే బహుజనులు రాజ్యాధికారానికి దూరం అవుతున్నారు. కులం ఒకటే సంఘాలు మాత్రం చాలానే ఉన్నాయి. ఎస్సీ ఉప కూలలతో కలిసి 59 ఉన్నాయి. సంఘాల ఒక కులంలో వేరు వేరుగా చాలానే ఉన్నాయి. దీని వల్ల న్యాయం కంటే అన్యాయమే ఎక్కువ జరుగుతుంది. ఒక ఎస్సీ కులంలోనే కాదు బిసి, మైనారిటీ, ఎస్టీ కులాలలో కూడ సంఘాలు చాలానే ఉన్నాయి. స్వాతంత్ర్య సంగ్రామంలో సమిష్టి ఉద్యమం వల్లనే భారతదేశానికి స్వాతంత్ర్యం ఫలితం దక్కింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన సమిష్టి ఉద్యమాల ద్వారానే సాధ్యమైంది. అందుకే బహుజన సంఘాలన్ని ఏకతాటిపైకి వచ్చి ఐక్యంగా రాజ్యాధికారం దిశగా కార్యాచరణ రూపొందించుకోవాలి. సంఘాలు పక్కన పెట్టి సమిష్టి ఉద్యమాలకు సిద్దం అవ్వాలి. ఒకే వేదిక ద్వారా బహుజనులంతా పనిచేస్తే తప్పా బహుజనులకు రాజ్యాధికారం దక్కదు.

**రాజ్యాంగం ప్రకారమే**

ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్యం దేశం భారతదేశం. ఇక్కడ రాజ్యాంగం ప్రకారమే ప్రభుత్వాల పరిపాలన కొన సాగుతుంది. వార్డు సభ్యుల నుంచి పార్లమెంటు సభ్యుడు వరకు రాజ్యాంగమే నడుస్తుంది. రాజ్యాంగం పై ప్రమాణం చేసి ప్రజాప్రతినిధులుగా పరిపాలన కొనసాగిస్తారు. నియమ నిబంధనలు పక్కగా అమలు చేస్తారు. రాజ్యాంగంలో పొందుపరచిన నియమ నిబంధనలనే కొనసాగిస్తారు. 1956 అక్టోబర్14న అంబేద్కర్ బౌద్ధాన్ని స్వీకరించారు. అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని అమెరికాలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్రములోని హైదరాబాదు నడిఒడ్డున 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టారు.

**నేటికి మారకపోతే నష్టమే**

స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటిన నేటికి రాజ్యాధికారానికి బహుజనులు అడుగు దూరంలో ఉన్నారు. ఎట్టి నుంచి విముక్తి పొందిన ఇంకా వివిధ రూపాల్లో వివక్ష కొనసాగుతునే ఉంది.



కులాల బలహీనతను ఆసరా చేసుకుని బహుజనులపై ఇతర కులాలు అధిపత్యం కొనసాగిస్తున్నారు. అధిపత్యానైనా భరిస్తున్నారు తప్ప బహుజనులు బలం, బలగం చూపెట్టడంలో వెనుకంజలోనే ఉన్నారు. ఇటీవల కొంత మార్పు రాజకీయంగా పరంగా మొదలైంది. కొన్ని పార్టీలు, ప్రభుత్వాలు బహుజనులకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇస్తున్నారు. తెలంగాణలో మాజీ సీఎం కేసీఆర్ నియోజకవర్గమైన గజ్వేల్ లో బిసిలు అధికంగా ఉండడం వల్ల ఇక్కడ బిజెపి బిసి నేతకు అవకాశం ఇచ్చారు. అంటే బిసిల బలం, బలగం బట్టే అవకాశం ఇచ్చారన్నది నిజం. ఇదే అవకాశాన్ని ఆసరా చేసుకుని బహుజనులంతా మార్పు వైపు అడుగులు వేయాలి. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు అయితే బిసిలకు మేలే. అయిన రిజర్వేషన్లకు పరిమితం కాకుండా అధిక శాతం మేజరు పదవులపై దృష్టి పెట్టాలి. అప్పుడే అంబేద్కర్ కలలు కన్నా ఆశయం నెరవేరుతుంది.

**ఓట్లు మావే సీట్లు మావే**

ఓట్లు మావే సీట్లు మావే అనే నినాదంతో ఎస్సీ బీసీ ఎస్టీ మైనారిటీలు ముందుకు కదలాలి. ఓటును సంతలో సరుకుగా చూడకుండా ఓటును వజ్రాయుధంగా వాడుకోవాలి. ఓటుకు నోటు అనే సిద్ధాంతాన్ని మరిచి ఓట్లు మావే సీట్లు మావే రాజ్యాధికారం పరిపాలన మాదే అనే లక్ష్యంతో ఉద్యమిస్తే రాజ్యాధికారం సాధ్యమవుతుంది. విభజించి పరిపాలించడం ఆధిపత్య కులాలకు వెన్నతో పెట్టిన విద్య.. అయితే విడిపోయి బతకడం బహుజనులకు వెన్నతో పెట్టిన విద్య.. కులాల కుంపటి నుండి ఇప్పటికైనా మేలుకోవాలి. బహుజనులకు నీలినాలి జెండా నినాదం కావాలి. రాజ్యాధికారం ఏజెండా కావాలి.

**మేధావులు, కళాకారులు అవగాహన కల్పించాలి**

బహుజన మేధావులు కళాకారులు, రచయితలు, కవులు తమ మేధస్సుకు పని చెప్పాలి. మేధావులంతా, రచయితలు భారత రాజ్యాంగం చరిత్రపై అవగాహన కలిగేలా వ్యాసాలు రాయాలి. కళాకారులు సాంస్కృతిక పరంగా బహుజనులకు జరుగుతున్న అన్యాయంపై పాటల ఊటను ఉవ్వెత్తున సాగించాలి. విద్యార్థులు విద్య విప్లవానికి పురుడు పోయాలి. అక్షరం మన ఆయుధమై చదువు సంపద సృష్టించాలి. అజ్ఞానాన్ని పారదోలి విజ్ఞానం వైపు ప్రయాణించాలి. అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడిగా అభివర్ణించాలి. అంబేద్కర్ కలలు కన్నా రాజ్యాన్ని స్థాపించాలి.

## పాదయాత్రలో భాగంగా మేక పిల్లను అందజేసిన వికలాంగుల జిల్లా చైర్మన్ సింగరాల రాజు

చిన్నకోడూర్, ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి): మండల పరిధి మైలారం కమ్మర్లపల్లి ఎల్లాయిపల్లి రంగాయిపల్లి ,కిష్టాపూర్,అల్లిపూర్ పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ కు మేక పిల్లను అందజేశారు .భాగంగా



గ్రామంలో పాదయాత్రలో గడచిన పార్లమెంటు సమావేశాల్లో బిజెపి కేంద్రమంత్రి అమిత్ షా ప్రపంచ దేశాల్లోనే గొప్పదైనటువంటి మన భారత రాజ్యాంగాన్ని అవమానించి రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేయడాన్నీ ఖండించారు.ఈ సందర్భంగా వికలాంగుల జిల్లా చైర్మన్ సింగరాల రాజు, దుగ్గెని చేర్లంకిరెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటయ్య మాట్లాడుతూ గల్లి నుండి ఢిల్లీ వరకు రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త జై భీమ్ జై బాపు జై సంవిధాన్ అనే నినాదంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు,ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ,బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ , ఆదేశాల మేరకు మండలంలో గత రోజుల నుండి రాజ్యాంగ పరిరక్షణ రాజ్యాంగం పై బీజేపీ చేస్తున్న కుట్రను ప్రతి పౌరుడికి వివరిస్తూ దాన్ని ఎలా తిప్పి కొట్టాలో తెలియజేస్తూ సాగిపోవడం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షాకి ఆనంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి షాబద్దన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్లయ్య, చందు, మంద శ్రీకాంత్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతిరెడ్డి,తిరుపతిరెడ్డి,అనిల్,ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, ఫిషర్మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఉడుత ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల మాజీఅధ్యక్షులుజయంత్,జగన్,నాయకులు హరిబాబు, సలీం పాల్గొన్నారు.

## రాజ్యాంగం రాసిన చేతులతోనే రాజ్యాధికారం సాధిద్దాం

### రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్టరాజు

రాయపోల్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి

భారతదేశంలో స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం రాజ్యాంగం కల్పించిన హక్కులు, ఫలాలు ప్రజలందరికీ సమానంగా పొందే సమసమాజ నిర్మాణమే బాబా సాహెబ్ అంబేద్కర్ లక్ష్యమని, ఆయన ఆశయాలు ఆచరించినప్పుడే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళని జర్నలిస్ట్ పుట్ట రాజు అన్నారు. సోమవారం డా.బీ.ఆర్.అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ దిశా నిర్దేశంతోనే ఈ దేశ పరిపాలన నడవడిక కొనసాగుతుంది. అంబేద్కర్ అంటే కేవలం ఒక వర్గానికి పరిమితం చేయడం సిగ్గుచేటు. ఈ దేశ ప్రజల కోసం తన ప్రాణాలను కుటుంబాన్ని సైతం త్యాగం చేసి



రాజ్యాంగాన్ని రచించడం జరిగింది. ఆయన రాసిన రాజ్యాంగమే ఈ దేశానికి మార్గదర్శకంగా దిశానిర్దేశం చేస్తూ భారత పరిపాలన కొనసాగుతుంది. మానవులకు హక్కులు చట్టాలను కల్పించి సమ సమాజ నిర్మాణం కోసం మానవులందరూ సమానమని నిచ్చెన మెట్ల వ్యవస్థను తొలగించడానికి అహర్నిశలు కృషి చేశారు.దళితులను అంటరాని వారిగా చూసి ఊరికి దూరంగా వెలివేసి సాటి మనిషిని కూడా మనిషిలాగా చూడని అసమాన భారతదేశంలో ఎన్నో పోరాటాలు చేసి దళిత బహుజనులకు స్వేచ్ఛ సౌభ్రాతృత్వం సమానత్వం కల్పించారు. ఈ దేశంలో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన ఘనత అంబేద్కర్ గారిది. కుల మత ధనిక పేద తేడాలు లేకుండా ప్రతి ఒక్కరికి ఒకే ఓటు ఒకే విలువ కల్పించడం ద్వారా నేడు అగ్రకుల నాయకులు కూడా దళితుల ఇంటికి వచ్చి ఓటు అడుకుంటున్నారు. అలాంటి మహనీయుడిని ప్రపంచ దేశాలు సముచిత స్థానం ఇచ్చి గుర్తిస్తే ఈ దేశంలో మాత్రం ఒక వర్గానికి పరిమితం చేయడం అగ్రకుల దురహంకారమన్నారు. దళిత బహుజనులు చైతన్యవంతమై రాజ్యాధికారం కోసం పోరాడాలి. రాజ్యాధికారంలోకి రానీ జాతి అంతరించిపోతుందని అంబేద్కర్ పేర్కొన్నారు. ఓటును అమ్ముకో కూడదని సరైన నాయకుడు ఎన్నుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. రాబోయే రోజులలో నూటికి 85 శాతం ఉన్న జనాభా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అగ్రకుల పేదలందరూ ఒక తాటిపైకి వచ్చి రాజ్యాధికారాన్ని సాధించుకోవాలి.

**పోరాడితేనే హక్కులను సాధించుకోగలం**

సంస్కృతిక విప్లవంతోనే సమసమాజ స్థాపన సాధ్యమవుతుంది.

రాజ్యాంగం రాసిన చేతులతోనే రాజ్యాధికారం సాధించుకోవాలి. బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితమే త్యాగాలతో కూడుకున్నదని, ఆయన జీవితమే ఒక పోరాటం. చదువు, సాంస్కృతిక విధానాలే మన భవిష్యత్తును నిర్దేశిస్తాయి.పరిపాలన నడపాలన్న, బ్యూరోక్రసీ, న్యాయవ్యవస్థ, పత్రికా స్వేచ్ఛను రూపొందించడం గొప్పవిషయం. మహిళల హక్కులను సాధించడం కోసం అంబేద్కర్ తన న్యాయ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు.

పోరాడితేనే దళిత బహుజనుల హక్కులను సాధించుకోగలరు.బానిసలుగ బతకడం కంటే తిరుగుబాటు చేసి హక్కులు సాధించుకోవాలని అంబేద్కర్ సూచించారు.అంబేద్కర్ అందించిన ఓటు హక్కు అనే ఆయుధాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలి తప్ప అమ్ముకోరాదు, గుంజుకుంటున్నారని ఆరోపించారు. మనుధర్మ శాస్త్రాన్ని మంటగలిపి భారత రాజ్యాంగాన్ని ఆచరిస్తూ ముందుకు సాగితేనే హక్కులు సాధించుకోగలరు. అంబేద్కర్ జయంతి, వర్ధంతులకు విగ్రహాలకు ఫోటోలకు దండలు వేయడం కాదు ఆయన సిద్ధాంతాన్ని ఆచరిస్తూ ఆయన చూపిన మార్గంలో నడిచినప్పుడు ఆయనకు మనమిచ్చే ఘన నివాళి.

## సందేశాత్మక సినిమాలు తీయండి

జహీరాబాద్, ఏప్రిల్ 13( ప్రజా జ్యోతి న్యూస్)

ఝరాసంగం మండల్ బర్దిపూర్ ఆశ్రమంలో భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు, భక్తితో కూడిన సందేశాత్మక చిత్రాలు నిర్మించాలని



మహామండలేశ్వర పీఠాధిపతి, దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ మరియు డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ అన్నారు. ఆదివారం ఆశ్రమ ఆవరణలో అనంత ఆర్ట్స్ పతాకంపై సుమన్, తనికెళ్ల భరణి, టార్జాన్, విజయ్ రంగరాజన్, చిల్లర వేణు, రామ స్వామి, రజాక్, మల్లేశ్, రవిరెడ్డి, రమేష్ యాదవ్, శ్రీకర్, విగ్నేష్ ప్రధాన పాత్రలు నటిస్తున్న శివ శంభో చిత్రానికి సంబంధించిన పాటలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కాలంలో వస్తున్న సినిమాలకు ఎక్కువగా సమాజం మీద చెడు ప్రభావం చూపిస్తున్నాయి. ఇటువంటి తరుణంలో భక్తి ప్రధానమై, సందేశాత్మక చిత్రం వస్తుండటం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, నందినిగిరి మాత, చిత్ర రచయిత దొరవేటి, డైరెక్టర్ నర్సింగ్ రావు, సినిమా టెక్నికల్ హెడ్ భాస్కర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## పేదప్రజల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం పంపిణీ

జహీరాబాద్, ఏప్రిల్ 13( ప్రజా జ్యోతి న్యూస్)

జహీరాబాద్ పట్టణంలోని (గడి విధి) తెల్ల రేషన్ కార్డు సన్న బియ్యం లబ్ధిదారురాలు మంగలి.అనంతరామ్, వడ్ల జగన్ ఇంట్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా||సిద్ధం. ఉజ్వల్ రెడ్డి భోజనం చేశారు. ఈ సందర్భంగా డా|| జ్వల్ రెడ్డి మాట్లాడుతూ.. సన్న బియ్యం పథకం ద్వారా పేదల కళ్ళల్లో





ఆనందం కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. గతంలో దొడ్డు బియ్యంతో దళారులు, రైస్ మిల్లర్లు లాభం పొందారని గుర్తు చేశారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న పేద ప్రజల ఆకలి గోస తీర్చేందుకు సన్నబియ్యం పంపిణీ అనేది గొప్ప వరమని గొప్పోడు తినే సన్న బియ్యం పేదోడు కూడా తినాలన్నదే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమని అన్నారు. దేశ చరిత్రలోనే కాంగ్రెస్ సర్కార్ తీసుకున్న నిర్ణయం పలు రాష్ట్రాలకు దిక్సూచిగా నిలుస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పేదింటి పెద్దకొడుకుగా నిలిచి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి. నర్సింహారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, అరుణ్, అశ్విన్ పాటిల్, నర్సింహా యాదవ్ మరియు గడివిధి యువ నాయకులు పాండు, పవన్, విక్రమ్, ప్రదీప్, జగదీష్, వెంకటరెడ్డి, మాణిక్, చందు, భాను, రవి, సందీప్, గంటన్న, రామన్న తదితరులు పాల్గొన్నారు.

## బివిఆర్ఐటీలో ఎథిన్స్ 2కే25

నర్సాపూర్ (ప్రజాజ్యోతి)

నర్సాపూర్ సమీపంలోని బివిఆర్ఐటి కళాశాలలో శనివారం విద్యార్థులతో ఎథిన్స్ 2కే25 సంస్కృతి కార్యక్రమం నిర్వహించారు.కళాశాల 28వ వార్షికోత్సవం రెండవ రోజు సినీ నాయకులు కృష్ణ ప్రసాద్,గాయత్రి తన పాటలతో ఉర్రూతలూగించారు.విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.పుస్తకాలు,కోడింగ్,ప్రాజెక్టులతో బిజీగా ఉన్నప్పటికీ సంస్కృతిక కార్యక్రమాలలో ఆటపాటలతో మునిగిపోయారు.ప్రిన్సిపల్ డా.సంజయ్ దూబే,కళాశాల డైరెక్టర్ డా.లక్ష్మీ ప్రసాద్,ఫిలిం జర్నలిస్ట్ రామ్ వెంకట శ్రీకర్,డైరెక్టర్ వివేక్ ఆత్రేయ పాల్గొన్నారు.



## పదవ తరగతి 1995-96 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సంఘం ఏర్పాటు

- నూతన కార్యవర్గం ఎంపిక







**పరిగి, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) :** పరిగి పట్టణము లోని జడ్పిహెచ్ఎస్ నెం.1 పాఠశాల 1995-96 బ్యాచ్ పూర్వ విద్యార్థులు నూతనంగా సంఘం ఏర్పాటు చేశారు. ఆదివారం పూర్వ విద్యార్థుల సమావేశంలో అద్యక్షులు, ఉపాదక్షులుతో పాటు కార్యవర్గంను ఎన్నుకున్నారు. అద్యక్షులుగా పి.హన్మంత్ రెడ్డి, గౌరవ అద్యక్షులుగా మీర్ యూసుఫ్ అలి, ఉపాధ్యక్షులుగా డి.శ్రీనివాస్, టి శ్రీనివాస్ రెడ్డి, ఎ దయాకర్, బి.జయరాం రెడ్డి, డి.లక్ష్మి నారాయణ, జలీల్‌ను ఎంపిక చేశారు. ప్రధాన కార్యదర్శిగా జి.వెంకటేష్ గౌడ్, కోశాధికారి బి క్రిష్ణ, కార్యదర్శులు కే వెంకటేష్, ఎస్పి మోహన్, విజయ్ కృష్ణా రెడ్డి, పి.తిరుమలేష్, కే.వెంకటరమణ, బి.యాదయ్య, మసూద్‌ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు హన్మంత్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, గౌరవ అధ్యక్షులు మీర్ యూసుఫ్ అలీ మాట్లాడుతూ మా పదవ తరగతి పూర్వవిద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో పలు రకాల సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. చలివేంద్రం, రక్తదాన శిబిరం, పాఠశాలల్లో నోట్ నోట్ బుక్స్, పెన్నులు ఇవ్వడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సమాజానికి బాధ్యతగా తమవంతు తోడ్పాటు ఇవ్వాలని ఉద్దేశ్యంతో తమ యూనియన్ సహాయసహకారాలు అందిస్తుందని తెలిపారు.

## అన్నదానం మహాదానం





**యాలాల్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి :** అన్నదానం మహాదానం అన్న సూక్తి అక్షరాల నిజం చేస్తూ గత 25 సంవత్సరాలుగా మండల పరిధిలోని హాజీపూర్ గ్రామ సమీపంలోని భాకారం ఆంజనేయ స్వామి దేవాలయంలో జాతర ఉత్సవాలను పురస్కరించుకొని మాజీ ఎంపీపీ బాలేశ్వర గుప్తా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆదివారం సహకారం ఆంజనేయస్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌తో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని దానాల్లో కంటే అన్నదానం మహా గొప్పది అన్నారు. బాకారం ఆంజ నేయస్వామి దేవాలయం ఎంతో ప్రాసెస్తాన్ని కలిగి ఉందన్నారు. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా పేరిందిన ఈ దేవాలయం చాలా మహిమాన్వితమైన దని కొనియాడారు.

## శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మం గారి వీధి నాటకానికి విరాళం అందించిన మారుతి కిరణ్



**పరిగి, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) :** పరిగి మండలం నస్కల్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మం గారి వీధి నాటకం ఆడుతున్నందున మూడవ రోజు సందర్భంగా బీజేపీ పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి అందుబాటులో లేని కారణంగా గ్రామ బిజెపి సీనియర్ నాయకుల ద్వారా వీధి నాటకానికి విరాళం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నాటకాల ద్వారా మన ధర్మాన్ని మన సంస్కృతిని కళ్లకు కట్టే విధంగా అందరికీ తెలిసే విధంగా చూపడం శుభపరిణామని, ప్రత్యేకగా నిలిచిన పౌరాణిక నాటకాలను, అందరూ ఆదరించాలన తెలుపుతూ నిర్వాహకులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వార్ల ఆంజనేయులు, నస్కల్ గ్రామ మాజీ సర్పంచ్ బిజెపి సీనియర్ నాయకులు కాసుల శ్రీనివాస్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు వెంకటయ్య, బిజెపి సీనియర్ నాయకులు దశయ్య, మల్లేష్, బీజేవైఎం వికారాబాద్ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనిల్ కుమార్ రజక, బిజెపి యువ నాయకులు హరి ముదిరాజ్, సాయి కిరణ్, శివ కుమార్, సుదర్శన్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## షిరిడి సాయిబాబా మందిరం వార్షికోత్సవంలో పాల్గొన్న మహేష్ రెడ్డి






**పరిగి, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) :** పరిగి పట్టణంలోని షిరిడి సాయిబాబా మందిరం వార్షికోత్సవంలో అలాగే పోల్కంపల్లి గ్రామంలో మల్లన్న స్వామి మందిర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దోమ మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, పోల్కంపల్లి మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, దోమ మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

◆ కేంద్రంలోని బిజెపి సర్కార్ అహంకారాన్ని నిలువరిద్దాం ◆ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జెన్నె నాగప్ప





**తాండూర్ ఏప్రిల్ 13 ప్రజాజ్యోతి :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ప్రపంచ దేశాలు సైతం గౌరవిస్తుంటే కేంద్రంలోని బిజెపి సర్కార్ మాత్రం భారత రాజ్యాంగాన్ని మారుస్తామంటూ నోటికొచ్చిన మాటలంటున్నారని కాంగ్రెస్ పార్టీ తాండూర్ మండల అధ్యక్షుడు జెన్నె నాగప్ప ఆవేదన వ్యక్తం చేశారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పిలుపుమేరకు జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో చేపట్ట తలపెట్టిన కార్యక్రమాన్ని తాండూరు మండలం బిజ్వార్, ఖంజాపూర్ గ్రామాలలో భారత రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జెన్నె నాగప్ప మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా 75 సంవత్సరాల క్రితమే పొందుపరిచిన మహానుభావుడన్నారు. భారత రాజ్యాంగమే లేకుంటే కేంద్రంలోని బిజెపి సర్కార్ ఏ విధంగా పదవులు అనుభవిస్తుందో అర్థం చేసుకోవాలన్నారు. కేవలం అగ్రవర్ణాల వారికే పదవులు అనుభవించే దిశగా బిజెపి సర్కార్ అవలంబిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయభాస్కర్ రెడ్డి, పండరి, యూత్ కాంగ్రెస్ నాయకుడు జగదీష్, మాజీ సర్పంచ్ జగదీష్,మల్లప్ప,పవర్ చరణ్ సింగ్, నర్సిములు, హనుమంతు, రమేష్, శివకుమార్ తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం

• చలో వరంగల్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే • ఎల్కతుర్తి సభకు వేలాదిగా వెళ్లేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలి • తాండూర్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి







**తాండూరు ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి :** బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించే రజతోత్సవ సభకు తాండూరు నుంచి వేలాదిగా కార్యకర్తలు తరలిరావాలని తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నాడు తాండూరు పట్టణంలోని అయన నివాసంలో బీఆర్ఎస్ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశం వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం రోహిత్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే రజతోత్సవ బహిరంగ సభను పండుగలా నిర్వహించనున్నట్టు తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పటు ఓ చరిత్రలో నిచిపోయేలా కేసీఆర్ హయాంలోని ప్రభుత్వం అభివృద్ధి చేశామని గుర్తుచేశారు. ఇందులో భాగంగా మిషన్ భగీరథ, రైతు బంధు పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపురితమైన హామీలతో అధికారంలోకి వచ్చిందని, ప్రజలకు ఇచ్చిన హామీలలో రుణమాఫీ పూర్తికాలేదని, రైతుబంధు, కల్యాణలక్ష్మి రూ. 1లక్ష రూపాయలు, తులం బంగారం పథకాలు ఏమయ్యాయి అని విమర్శించారు. అర్హులైన వారికీ రూ. 4 వేల పింఛన్, ఆరు గ్యారెంటిల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైదని విమర్శించారు. హెచ్‌సీయూలో 400 ఎకరాల భూమి కబ్జా చేసేందుకు విద్యార్థులపై లాఠీచార్జి చేశారని, హైదరాబాద్ లో హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూల్చేశారని మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీగా ప్రజాసమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.రాకేష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ తాండూర్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు ఆర్ సి గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పటేల్ ఉమా శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగా నిర్మాత విగ్రహానికి పాలాభిషేకం చేసిన బిజెపి

◆ తాండూర్ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించిన బిజెపి శ్రేణులు ◆ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశాన్ని నెరవేరుద్దాం ◆ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యు రమేష్ ◆ సీనియర్ నాయకుడు సాయి రెడ్డి( నరేందర్ రెడ్డి)





**తాండూర్ ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి :** భారత రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచానికి ఆదర్శమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యు రమేష్ కుమార్, గౌతపురం మాజీ ఎంపిటీసీ సీనియర్ నాయకుడు సాయి రెడ్డి (నరేందర్ రెడ్డి) గుర్తు చేశారు. పాత తాండూరు అంబేద్కర్ పార్క్ లో గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలభిషేకం చేసిన బిజెపి నాయకులు అక్కడి నుండి ద్విచక్ర వాహనాలపై ర్యాలీ నిర్వహిస్తూ బస్ స్టేషన్ సమీపంలోని అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యు రమేష్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం నిర్మాత దేశంలోని అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేసి దిశగా చేసిన ఆలోచన విధానం నేడు ప్రపంచమే గర్విస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, సీనియర్ నాయకుడు భద్రేశ్వర్, మాజీ కౌన్సిలర్ బాలప్ప, సీనియర్ నాయకుడు రజిని,ఎస్సీ మోర్చ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్‌గా శంకరప్పను నియమించాలి



• స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు 20 సంవత్సరాల నుండి అత్యంత సన్నిహితులు
• అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటాం
• వికారాబాద్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప

**బషీరాబాద్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప ఒక ప్రకటనలో మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమించాలని కోరారు వికారాబాద్ జిల్లా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ 20 సంవత్సరాల నుండి అత్యంత సహితంగా ఉన్నాను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి మాజీ మండల అధ్యక్షుడు పదవిలో ఉండి ఎమ్మెల్యే గెలుపుకు కష్టపడి పనిచేయడం జరిగింది, అత్యంత సన్నిహితుడుగా ఉన్నారు. కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీకి సేవ చేయడం జరిగింది వెనుకబడిన బషీరాబాద్ మండలానికి వికారాబాద్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా శంకరప్పకు అవకాశం ఇవ్వాలని గడ్డం ప్రసాద్ కుమార్ , ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కోరుకుంటున్నామని అన్నారు. ప్రస్తుతం ఎస్సీ సెల్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కోటిపల్లి రాజు కాంగ్రెస్ లో రాష్ట్రస్థాయిలో ఆయనను ఉంచాలని పార్టీ అధిష్టానంలో పేరు వినిపిస్తుంది కాబట్టి జిల్లా ఉపాధ్యక్షునిగా ఉన్నాను, అధ్యక్ష పదవి నిలబెట్టే సాంప్రదాయం ఉంది ఆ సాంప్రదాయం కూడా కాంగ్రెస్ పార్టీలో ఉండే పెద్దలు ఆలోచించాలని అధిష్టానాన్ని కోరుకుంటున్నాను.అధిష్టానం గానీ జిల్లా పెద్దలు తీసుకుని నిర్ణయాన్ని కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి అధిష్టానం నిర్ణయం ప్రకారం నడుచుకుంటానని సూచించారు. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్ష పదవి తప్పించినట్లయితే అదే జిల్లా తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలం వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్పను జిల్లా అధ్యక్ష పదవి నియమించాలని అధిష్టానాన్ని కోరుకుంటున్నానని అన్నారు.

## వరంగల్‌లో జరగబోయే రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం

బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పి,శ్రీకాంత్ రెడ్డి



**ధారూర్ ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి) :** వరంగల్ లో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించనున్న రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి అన్నారు.ఆదివారం నాడు మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులతో కలిసి చలో వరంగల్ వాల్ పోస్టర్ ను ఆవిస్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ........ ఈ నెల 27 న వరంగల్ లో జరిగే రజతోత్సవ బహిరంగ సభలో మండలం నుండి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొని సభను విజయవంతం చేయాలనీ బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 27 ఏప్రిల్ తేదీతో 25 ఏండ్లు కావొస్తున్న శుభ తరుణంలో వరంగల్ లో నిర్వహించబోయే రజతోత్సవ సభకు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కే.వేణుగోపాల్ రెడ్డి,మండల యువజన విభాగం అధ్యక్షులు జైపాల్ రెడ్డి,హాఫీజ్ శశిందర్ రెడ్డి, లక్ష్మణ్, ఎస్సి సెల్ నర్సిములు, వెంకట్, షన్, మహేష్, శశాంక్, సద్దాం, టౌన్ అధ్యక్షులు యాత్ర గౌడ్, రవి, చిన్నయ్య, చిన్నయ్య గౌడ్,పూర్ షోత్తం,రహిమతుల్లా ఖాన్, దేవేందర్, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ నిధి అప్పులు సకాలంలో చెల్లించాం

• సోషల్ ఆడిట్ తప్పుడు లెక్కలతోనే తొలగించారు



**తాండూర్, ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం అల్లాపూర్ గ్రామ మహిళా సంఘంలో వివో ఏ గా విధులు నిర్వహించిన యూసుబ్ అనే వ్యక్తి మహిళా సంఘాలు స్త్రీ నిధి సంస్థ ద్వారా పొందిన అప్పు ను చెల్లించినప్పటికీ అట్టి డబ్బులు జమ చేయడంలో అవినీతి జరిగిందనే ఆరోపణలతో తొలగించిన వి వో ఏ మరోసారి ఆడిట్ చేయాల్సిందిగా సోషల్ ఆడిట్ బృందంతో పాటు ఉన్నతాధికార్లకు అప్పిలు చేయడంతో తదుపరి విచారణ చేపట్టిన సోషల్ ఆడిట్ బృందం స్త్రీ నిధి సంస్థ ద్వారా మహిళా సంఘాలు తీసుకున్న అప్పు సొమ్ము చెల్లింపులో అవినీతి జరుగ లేదనే విషయం సోషల్ ఆడిట్ బృందం ద్వారానే తెలిపారని వివోఏ యూసుఫ్ ఈనెల 8న జరిగిన మహిళా సమాఖ్య సమావేశంలో వివరించడం జరిగింది. దీంతో స్పందించిన అల్లాపూర్ గ్రామ మహిళా సమైక్య సభ్యులు , అలాగే తాండూర్ ఐకేపీ ఏపిఎం ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నెలరోజుల వ్యవదిలో తిరిగి విధుల్లోకి తీసుకోవడం కోసం అనుమతి వస్తే మాకు ఎలాంటి అభ్యంతరం లేదని మహిళా సంఘం ప్రతినిధులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఇట్టి సమావేశం వచ్చే నెల 13న తిరిగి గ్రామ సంఘం సభ జరుగుతుందని చెప్పారు.

## ప్రతి ఒక్కరు దేశభక్తిని అలవర్చుకోవాలి



**మోమిన్ పేట్ ఏప్రిల్ 13 ప్రజాజ్యోతి :** ప్రతి ఒక్కరూ దేశభక్తిని అలవర్చుకోవాలని బొంబాయి డాక్టర్ పిలుపునిచ్చారు ఆదివారం మోమిన్పేట్ మండల కేంద్రంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తిని అలవర్చుకోవాలని అన్నారు ప్రతి శనివారం భక్తులు హనుమాన్ మందిర్ వెళ్లి దర్శనం చేసుకోవాలని అన్నారు గ్రామంలో భక్తులు దేశభక్తి దైవభక్తి ఉండాలి అని అన్నారు బాంబే డాక్టర్ ప్రజలకు డాక్టర్ గా ఉండి ప్రజలకు ఆరోగ్యాలను సరి చేయడం చూడడం పలకరించడం ఎంత ఆప్యాయంగా చూస్తున్నారని ప్రజలు నినాదాలు వినిపిస్తున్నాయి అలాగే ప్రతి దేశభక్తి దైవభక్తి కార్యక్రమాలలో పాల్గొనడం అభినందనీయమని ప్రజలన్నారు హనుమాన్ జయంతి కార్యక్రమంలో పాలుపంచుకోవడం అభినందనీయమన్నారు ఆర్ఎంపీ డాక్టర్ గా పనిచేస్తూ ప్రజల రోగాలను గుర్తించి సరైన మందులు ఇవ్వడంలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని ప్రజలు ఉన్నారు ఇలాంటి డాక్టరు మోమిన్ పేట్ లో ఉండడం ప్రజలకు మేలు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు ఆలయ బృందం తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

• కాంగ్రెస్ పార్టీ మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీకాంత్



**మోమిన్పేట్ మార్చి 13 ప్రజా జ్యోతి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా యూత్ మండల ప్రజలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీకాంత్ సూచించారు ఆదివారం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన పురస్కరించుకొని గ్రామాలలో ప్రజలు యూత్ అధ్యక్షులు అభిమానులు కార్యకర్తలు అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని అన్నారు మండల యూత్ కార్యకర్తలకు అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి



**మోమిన్పేట్ మార్చి 13 ప్రజా జ్యోతి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా యూత్ మండల ప్రజలు నిర్వహించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి సూచించారు ఆదివారం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన పురస్కరించుకొని గ్రామాలలో ప్రజలు యూత్ అధ్యక్షులు అభిమానులు కార్యకర్తలు అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని అన్నారు మండల యూత్ కార్యకర్తలకు అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు

## రాజీవ్ యువ వికాసానికి మరో సారి గడువు పెంచాలి



**బొంరాస్ పెట్ ఏప్రిల్ 13 ప్రజాజ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి, దరఖాస్తులకు యువత మీ సేవ కేంద్రాల వద్ద గంటల కొద్ది వేచి ఉంటున్నారు గత నాలుగు రోజులుగా సర్వర్ డౌన్ ఉండటంతో ఇబ్బందులు పడుతున్నారు. సర్వర్ డౌన్ కారణంగా మీ సేవ కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. ఆదాయం %ఇ% కుల సర్టిఫికెట్లకి రోజుల తరబడి వేచి చూసే పరిస్తితి ఏర్పడింది అని మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగి శెట్టి విజయ్ కుమార్ వాపోయారు. ఈ నెల 14 వరకు గడువు ఉండటంతో యువతి,యువకులు ఆందోళన చెందుతున్నారు.ప్రభుత్వం మరో సారి గడువు పెంచాలని కోరారు. తద్వారా యువకుల ద్వారా ఎలాంటి ఆటంకాలు కాకుండా దరఖాస్తులు తీసుకోవడానికి వీలుంటుందని వారు అన్నారు.

## బిఆర్ఎస్ రజోత్సవం వాల్ పెయింట్




**బొంరాస్ పెట్ ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి :** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి కావడంతో వరంగల్ లో ఈనెల 27న సభను ఏర్పాటు చేసింది. సభను విజయవంతం చేయడానికి నియోజకవర్గ వ్యాప్తంగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సమక్షంలో వివిధ పట్టణాలలో సభను విజయవంతం చేయడానికి ప్రజలు తరలిరావడం కోసం వాల్ పెయింట్ వేయించడం జరిగింది. అందులో భాగంగా సోషల్ మీడియా ఇన్చార్జి నెహ్రూ నాయక్ కూడా ఇందులో పాల్గొనడం జరిగింది.

## మున్సిపల్ సిబ్బందికి ధన్యవాదములు తెలిపిన ఆలయ ఈఓ, చేర్మెన్

ధర్మపురి (ఏప్రిల్ 13)ప్రజా జ్యోతి : హనుమాన్ జయంతి సందర్భంగా చాలామంది భక్తులు జగిత్యాల జిల్లా ధర్మపురి గోదావరిలో స్నానం చేసి వారి బట్టలను గోదావరిలో వేయడం జరిగింది.వాటిని మున్సిపల్ సిబ్బంది సహకారంతో శనివారం, ఆదివారం రోజు నీళ్లలో వేసిన బట్టలను, ఫోటోలను తీసి



కుప్ప వేయడమైనది.వాటిని సోమవారం జెసిపి ద్వారా ట్రాక్టర్లలో అక్కడి నుండి పంపించడం జరుగుతుందని అదేవిధంగా భక్తులు స్నానం చేయడానికి షవర్లకు సంబంధించి రిపేర్ చేసి స్నానం చేయడానికి సౌకర్యం చేయడం జరిగింది.మున్సిపల్ సిబ్బందికి, సానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్ కి,మున్సిపల్ కమిషనర్ కి ఈసందర్భంగా తమ పక్షాన లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ధర్మపురి,ఆలయం చైర్మన్ జక్కు రవీందర్,పాలక మండలి సభ్యులు ధన్యవాదములు తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**జ్యోతి ప్రజ్వలన చేస్తున్న పూర్వ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు**

**కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థిని విద్యార్థులు**

ధర్మపురి(ఏప్రిల్ 13)ప్రజా జ్యోతి : జగిత్యాల జిల్లాలోని ధర్మపురి పట్టణ కేంద్రంలో గల స్థానిక శ్రీ వాణీ విద్యాలయం ఉన్నత పాఠశాల ఆవరణ యందు ఆది వారం రోజు ఉదయం వేళలో ఉన్నత పాఠశాల నందు విద్యను అభ్యసించిన 2004 – 2005వ సంవత్సరం నకు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలను ఎంతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమ నిర్వహణ శుభ సందర్భంగా పాఠశాల యజమాన్యం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఉన్నత పాఠశాలలో ఉన్నత విద్యాను అభ్యసించి వారు ఉ



న్నత స్థానంలో ఉండడం తమకు ఎంతో గర్వ కారణం అని 2004 – 2005వ విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులు ఇరవై సంవత్సరాల తర్వాత నేడు పూర్వ విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం లను ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం లతో ప్రారంభించి, ఆనాటి తమ మధుర స్మృతులను నెమరు వేసుకోవడం జీవితంలో మరచి పోలేని అనుభూతి అని వారు కార్యక్రమాన్ని ఉద్దేశించి తమ అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు.కార్యక్రమ తధానంతరం పాఠశాల యాజమాన్యం గట్ల శ్రీనివాస్, సంఘన భట్ల దినేష్, అక్కెన పెల్లి శ్రీనివాస్, సంఘన భట్ల దత్తాత్రి లతో పాటు, సబ్జెక్ట్ వారిగా భోదించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు జ్ఞాపికలు అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదం లను తీసుకున్నారు. చాలా కాలం తర్వాత మళ్ళీ చిన్న పిల్లల లాగా మారి తరగతి గది జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆట పాట లతో ఆడి పాడి ఎంతో ఆనందంగా తమ సంతోషం లను వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో వారితో పాటు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయ ట్రస్ట్ కమిటీ సమావేశం

చొప్పదండి, ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి): సాయిబాబా ఆలయ ట్రస్టు కమిటి అధ్యక్షులు గుర్రం హన్మంతరెడ్డి అధ్యక్షతన 2024–2025 సంవత్సర ఆదాయ, వ్యయాల వార్షిక సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు.

సమావేశంలో ఆదాయ వ్యయాలు ట్రస్టు సభ్యులకు వివరించారు. ఆదాయ, వ్యయాలను సభ్యులు ఆమోదించారు.

ట్రస్టు సభ్యులు బోయినపెల్లి నర్సింగరావు, నలుమాచు రామక్రిష్ణ, పెరుమండ్ల గంగయ్య, కొమ్ముల హన్మంతరెడ్డి,దండె రాజయ్య,గుర్రం ఆనందరెడ్డి, కమిటి సభ్యులు ప్రధాన కార్యదర్శి డోలి రాజయ్య, కోశాధికారి దండె లింగన్న ,సంయుక్త కార్యదర్శి కొల్లూరి ఆనందం,



దూస రాము, ట్రస్టు సభ్యులు తాటిపెల్లి అంజయ్య, కొత్తపెల్లి లక్ష్మణ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## మధ్య దళారులను నమ్మి మోసపోవద్దు ఏఎంసీ చైర్మన్ కచ్చకాయలఎల్లయ్య

కోనరావుపేట: ఏప్రిల్.13(ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని నిమ్మ పెల్లి ధర్మారం గ్రామాలలో సింగిల్ విండో ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం ఇవ్వాలని అలాగే చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని దీనిపై రైతులు అధైర్య పడవద్దని అన్నారు ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ లు రామ్మోహన్ బండ నరసయ్య వైస్ చైర్మన్ లు బూర్రెడ్డి మహేష్ ఏఎంసి వైస్ చైర్మన్ ప్రభాకర్ పాక్స్ డైరెక్టర్లు సత్యనారాయణ రావు గంగయ్య ఏఎంసి డైరెక్టర్లు వెంకన్న నాగరాజు అజీమ్ పాషా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ఉప సర్పంచ్ శ్రీనివాస్ మానుక సత్యం ప్రతాపరెడ్డి శ్రీధర్ శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు



# ఇల్లందకుంట అపర భద్రాద్రిలో చంద్ర రథోత్సవం

### శ్రీ సీతారాముల దర్శనానికి భారీగా హాజరుకానున్న భక్తులు.....

### ఏర్పాట్లను పరిశీలించిన ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు...

ఇల్లందకుంట,ఏప్రిల్13( ప్రజాజ్యోతి ): ఇల్లందకుంట అపర భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి 11గంటలకు చంద్ర రథోత్సవం (పెద్ద రథం) పైన శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువు కొలువుదీరనున్నారని ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు తెలిపారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఆదివారం రాత్రి 11 గంటల తర్వాత మేళతాళాలతో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారిని చంద్ర రక్తం పైకి తీసుకువస్తారని అన్నారు. ఆదివారం రాత్రి నుండి సోమవారం సాయంత్రం 5 గంటల వరకు తెలంగాణలోని వివిధ జిల్లాల నుండి భక్తులు సుమారు స్వామి వారిని 70 వేల మంది దర్శించుకోనున్నారు. భక్తులకు కోసం హనుమకొండ, జమ్మికుంట, పరకాల, పెద్దపెల్లి లాంటి పట్టణాల నుండి ఆలయం వరకు బస్సు సౌకర్యం ఉంటుందన్నారు.. స్వామివారిని దర్శించుకునే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్ మార్గాన్ని, చలువ





పందిర్లు, వైట్ టెంట్ పాండాలు, తాగునీరు, వైద్య సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.. సోమవారం సాయంత్రం 5గంటలకు తిరుమడవీధులలో పెద్ద రతాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి అనంతరం స్వామివారిని ప్రధాన దేవాలయంలోకి తీసుకెళ్తారన్నారు.. అనంతరం సాయంత్రం8గంటలకు మహా పూర్ణాహుతి కార్యక్రమం వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహిస్తారని భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు తెలిపారు.ఈ కార్యక్రమం లో ధర్మ కర్తలు పరమేష్, చిరంజీవి, రామ్ రెడ్డి, రాజేందర్,నారాయణ రెడ్డి,నాగరాజు రాజు, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గింజ కటింగ్ లేకుండా వరి కొనుగోలు చేస్తాం

- **గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కోతల ప్రభుత్వం**
- **చివరి ఆయకట్టు వరకు ఎస్సారెస్పీ కాలువ నీరు అందించాం**
- **ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

కాల్వ శ్రీ రాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 13 రైతులు కట్టించి పండించిన వరి పంట గింజ కటింగ్ కాకుండా కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు రైతులకు సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు మడిపల్లి కాలనీ ఆశాన్న పల్లె అంకంపల్లి పెగడపల్లి ఉషన్నపల్లె గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఆయన ఆదివారం రోజున ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులు పండించిన వరి కోతలతో రైతులను ఆర్థికంగా నట్టేట ముంచిందని విమర్శించారు ఎస్సారెస్పీ కాలువల గుండా చివరి ఆయకట్టు వరకు నీరు విడుదల చేసి రైతుల పంటలను కాపాడమని అన్నారు



కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఏమేమో మాట్లాడుతున్నారని విమర్శించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజ నవీన సదయ్య మాజీ ఎంపీటీసీ రావి సదానందం మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోల్సాని సునీల్ రావు దాసరి నరేందర్ కొత్తూరి మొండయ్య దాగేటి రామచంద్రం రాజశేఖర్ సి ఈ ఓ కొల్లేటి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## బాధితురాలికి ప్రమాద బీమా లక్ష రూపాయల చెక్కు అందజేత

### ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 13

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఊషన్న పల్లె గ్రామానికి చెందిన పెండ్లి సంపత్ గత సంవత్సరం విద్యుత్ షాక్ తో మృతి చెందాడు మృతుని భార్య అనే సూర్యకు ప్రమాద బీ మా పథకంలో మంజూరైన రూపాయలు లక్ష చెక్కును ఆదివారం రోజున ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వీణ సదయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి సింగిల్విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ జిన్న రామచంద్రారెడ్డి జంగ శ్రీనివాస్ రెడ్డి మాదాసి సతీష్ సదయ్య సి ఈ ఓ కొల్లేటి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## యాంకర్ వాయిస్

**-రమణీయం...రథోత్సవం...**

**-రామనామస్మరణతో మార్మోగిన రాములగుట్ట**

**-భక్తజనంతో పులకించిన మామిడిపల్లి**

కోనరావుపేట, ఏప్రిల్ 13:(ప్రజాజ్యోతి ) న్యూస్ వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయం అయిన మామిడిపల్లి శ్రీసీతారామస్వామి ఆలయ ఆవరణలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి ఘట్టమైన రథోత్సవం అత్యంత రమణీయంగా సాగింది. ఆదివారం చైత్ర పౌర్ణమి సందర్భంగా రథోత్సవం నిర్వహించగా రాములగుట్ట భక్తజనంతో పులకించిపోయింది. భక్తుల జేజేలు, జయజయ ధ్వానాల మధ్య రామనామస్మరణ మార్మోగింది. యాజ్ఞచార్యులు మరిగంటి రామగోపాలచార్యులు, అర్చకులు కృష్ణ, లక్ష్మణ్‌లు వేకువజామునే స్వామివారిని మేల్కొల్పి ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలతో అలకంరించారు. అనంతరం సుందరాంగుడు రామయ్యను, ముగ్ధ మోహనురాలు సీతమ్మను పల్లకీలో తీసుకువెళ్లి రంగురంగుల పూలతో ముస్తాబు చేసిన రథంపై ఆశీనులు చేశారు. వివిధ గ్రామాల నుండి అశేషంగా తరలివచ్చిన భక్త జనవహిని రథంపై ఉన్న స్వామివారిని దర్శించుకొని అనాధిగా వస్తున్న ఆచారంలో భాగంగా రూపాయి పెట్టి స్వామివారికి కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ప్రధాన ఆలయం నుంచి



గుంటి హనుమాన్ దేవాలయం వరకు రథాన్ని లాగుతూ డీజే పాటలు, యువకుల నృత్యాలు, మహిళల కోలాటాలు, శ్రీరామంజనేయ దీక్షాపరుల భజనల సంకీర్తనలతో తరలివెళ్లి అత్యంత వైభవోపేతంగా అపురూప రథోత్స ఘట్టాన్ని నిర్వహించారు. సాయంత్రం వేళలో పుష్పయాగం నిర్వహించి ఉత్సమూర్తులను రాములగుట్టపైకి తీసుకువెళ్లి ఏకాంత సేవతో బ్రహ్మోత్సవాలను ముగించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఇన్‌చార్జీ నరేందర్, జూనియర్ అసిస్టెంట్ దేవయ్య, శ్రీరామంజనేయ దీక్షాపరులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీపాదరావు సేవలు అజరామరం

### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

గోదావరిఖని , ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ స్పీకర్ దివంగత దుద్దిల్ల శ్రీపాద రావు రాష్ట్రానికి,కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు అజరామరమని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు.ఆదివారం రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో శ్రీపాదరావు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.గోదావరిఖని బస్టాండ్ ఎదుట గల శ్రీపాదరావు విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై శ్రీపాద విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దుద్దిల్ల శ్రీపాద రావు రాష్ట్ర రాజకీయాలలో చెరగని ముద వేశారన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి జీవితాన్ని అంకితమిచ్చిన మహోన్నత వ్యక్తి శ్రీపాదరావు అని,ప్రజాస్వామ్య పరిరక్షణకు చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయన్నారు.శ్రీపాదరావు ఆశయలకనుగుణంగా ప్రతి కార్యకర్త అంకిత భావంతో పనిచేయాలని రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు.



## గుండెపోటుతో యువకుడు మృతి

కోనరావుపేట: ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని వెంకట్రావుపేట గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. ఈరోజు ఉదయం మృదు స్వభావి మంచికి మారుపేరు నిరుపేద యువకుడు. సిర్రం ప్రశాంత్ హార్ట్ స్ట్రోక్



తో మరణించడం జరిగింది చిన్ననాటి నుండి ఎన్నో కష్టాలను అనుభవించి ఇప్పుడిప్పుడే కుదుటపడుతున్న ఆ కుటుంబాన్ని విధి హార్ట్ ఎటాక్ రూపంలో కబలించడం చాలా బాధాకరం అని గ్రామస్తులు చింతిస్తున్నారు కుటుంబానికి ఆధారమైన ఎదిగి వచ్చిన వ్యక్తిని కోల్పోయి ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. మృతుడు ప్రశాంత్ కు భార్య మరియు మూడు సంవత్సరాల కొడుకు వృద్ధురాలైన అమ్మమ్మ ఉన్నారు నిరుపేద అయినా ఆ కుటుంబానికి ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## కొత్త జయపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న అంజన్న స్వాములకు భిక్ష

### 300 మంది స్వాములకు అన్నప్రసాద వితరణ

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 13, (ప్రజాజ్యోతి) మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన హనుమాన్ స్వాముల భిక్ష నాలుగో రోజు కొనసాగింది.



కొత్తపల్లిలోని జయపాల్‌రెడ్డి ఫామ్‌హౌజ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చల్లహరీష్‌శంకర్ అన్నదాతగా వ్యవహరించగా.. పలువురు ఆంజనేయ స్వామి దీక్షాపరులు, భక్తులు హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా విద్యానగర్ బాలభక్తాంజనేయస్వామి ఆలయ ప్రధాన అర్చకులు చింతల రమేష్ హాజరై..ప్రత్యేక పూజలు చేశారు. దాదాపు 300 మంది ఆంజనేయ స్వాములకు గురుస్వామి డి. సంపత్ ఆధ్వర్యంలో అన్నప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మల్లేశంచారి, గొల్ల రవి, రాజ్‌కుమార్, కుమార్, శ్రీను, విజయ్, పొరండ్ల శ్రీను, నాయక్, కొమురయ్య, తీగలగుట్టపల్లి శ్రీను, రాగంపేట శ్రీనివాస్, సాగర్, మహిళా సేవకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించి 50కిలోల రైస్ అందజేత

జమ్మికుంట,ఏప్రిల్13( ప్రజాజ్యోతి ): జమ్మికుంట మండలం నాగారం గ్రామానికి చెందిన దొంతునూరి ఓదెలు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మృతుని కుటుంబాన్ని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ



చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న – సదానందం పరామర్శించి మృతుని కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.. మృతుని కుటుంబానికి తను అన్ని విధాలుగా అండగా ఉంటానని 50కిలోల బియ్యాన్ని అందించి భరోసనిచ్చారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాసాడి కిషన్ రావు నాగారం, వావిలాల కాంగ్రెస్ కమిటీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర కుమార్, వానరాశి జాన్, నాగారం గ్రామ ఉపసర్పంచ్ ప్రతాప్, నాగారం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బుర్ర సాయిరాం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్రి సదానందం, గణేష్, జస్వంత్, విగ్నేష్, రాకేష్, కట్ట శ్రీను, దొంతునూరి కుమార్, దొంతునూరి మహేందర్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్

జమ్మికుంట, ఏప్రిల్13( ప్రజా జ్యోతి ): జమ్మికుంట మండలంలోని మడిపల్లి తాజా మాజీ సర్పంచ్ మూగల పరశురాములు – పద్మ దంపతుల కూతురు ప్రియాంక వివాహం శ్రీకాంత్ తో మడిపల్లి లో జరుగగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న – సదానందం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం, కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి చెన్నవేన రమేష్, కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల సాంబశివరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, ఎగ్గేటి కుమారస్వామి, తొర్రె సంతోష్, మాసాడి కిషన్ రావు, వడ్లూరి రాములు, యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ల్యాదల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..



## కొప్పుల వారి అన్నప్రాసన వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

పెనుబల్లి, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండల పరిధిలోని మర్లకుంట గ్రామానికి చెందిన కొప్పుల గోవిందరావు మనమడు (కొప్పుల తిరుపతిరావు, తనూజ దంపతుల కుమారుడు) శ్రీ సాయి హర్షిత్ అన్నప్రాసన వేడుకకు సత్తుపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదివారం హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కనగాల వెంకట్రావు, కూసంపూడి మహేష్, లక్కినేని వినీల్ బాబు, లక్కినేని అలేఖ్య, మందడపు అశోక్, చిక్కిలాల మోహన్ రావు,






కోటగిరి సుధాకర్ బాబు, లగడపాటి శ్రీను, చిక్కిలాల లక్ష్మణరావు, నరుకుల్లా రాధాకృష్ణ, కనగాల సురేష్, నరుకుల సత్యనారాయణ, యలమర్తి శ్రీనివాసరావు, పర్సా వెంకట్ నారాయణ, మరకల చంటి, మరీదు చంద్రశేఖర్, మరకాల వెంకీ, ఇంకా బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు చ్యుతి

నేలకొండపల్లి, ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి :
రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ముదిగొండ మండలం లోని పండ్రేగిపల్లి గ్రామం కు చెందిన షేక్ సోహెల్ (25) అనే యువకుడు సూర్యాపేట జిల్లా లోని మఠంపల్లి లో బంధువుల





ఇంటికి బైక్ పై వెళ్తున్నాడు. ఆదివారం తెల్లవారు జామున నేలకొండపల్లి మండల కేంద్రం లోని ప్రభుత్వ కాలేజీ సమీపం లోకి రాగానే జాతీయ రహదారి పై మరమ్మతుల కోసం ఆగి ఉన్న ట్రాక్టర్ ను ఢీకొట్టింది. దీంతో అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడు సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహం కు స్థానిక ప్రభుత్వ హస్పిటల్ లో పోస్టుమార్టమ్ నిర్వహించారు. కాగా ట్రాక్టర్ యాజమాని పై కేసు నమోదు చేశారు.

## పెద్దమ్మ తల్లి కమిటీ చైర్మన్ పదవి స్థానిక గిరిజనులతో భర్తీ చెయ్యాలి

**సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్**

పాల్వంచ, ఏప్రిల్ 13, ప్రజాజ్యోతి :
పాల్వంచ పెద్దమ్మ తల్లి కమిటీ చైర్మన్ పదవి స్థానిక గిరిజనులతో భర్తీ చెయ్యాలని సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం పాల్వంచ మండలం , జగన్నాధపురం గ్రామంలో సేవాలాల్ సేన సమావేశం మండల అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్



నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా పెద్దమ్మ తల్లి కమిటీ చైర్మన్ పదవిని గిరిజనేతరులకు ప్రభుత్వ అధికారులు కట్టబెడుతున్నారని అన్నారు. గిరిజన ప్రజలకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కును కూని చేస్తూ గిరిజనులకు దక్కాల్సిన పెద్దమ్మ తల్లి కమిటీ చైర్మన్ పదవి నీ గిరిజనేతరులకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. ఏజెన్సీ చట్టాల ప్రకారం ఏజెన్సీ ప్రాంతాలలో చైర్మన్ పదవులు అన్నీ కూడా గిరిజనులతో భర్తీ చేయాలని ఏజెన్సీ చట్టాలలో ఉన్నప్పటికీ వాటిని ఉల్లంఘిస్తూ కొంతమంది అధికారులు డబ్బుకు లాలూచీపడి గిరిజనులకు దక్కాల్సిన పదవులను గిరిజనేతరులకు అమ్ముకుంటున్నారని అన్నారు. ఇలా గిరిజన చట్టాల ద్వారా గిరిజనేతరులు లాభం పొందుతూ గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ చట్టాల ను పట్టించుకోవాల్సిన అధికారులు ఎవరూ కూడా నోరు మెదపకపోవడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. గిరిజనులకు దక్కాల్సిన పదవిని గిరిజనేతురులకు కట్టబెట్టిన అధికారులపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి అందరిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. 1/70 యాక్ట్, పీసా చట్టాలను ఐటీడీఏ పీఓ ఏజెన్సీ ప్రాంతాలలో పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు . అగ్రవర్ణాలతో కూడిన పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ పదవిని రద్దు చేయాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనులకు దక్కాల్సిన పదవులు అన్నీ కూడా గిరిజనులతోనే భర్తీ చేయాలని ప్రభుత్వానికి విన్నవించారు. లేనియెడల సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఐటిడిఏ భద్రాచలం పిఒ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, కిషన్ నాయక్, పవన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు గిరిజన దర్బార్ రద్దు

భద్రాచలం, ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి ):
భద్రాచలం ఐటీడీఏ సమావేశ మందిరంలో ప్రతి సోమవారం జరిగే గిరిజన దర్బార్ సోమవారం రద్దు చేస్తున్నట్లు ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వ సెలవు కావడంతో గిరిజన దర్బార్ రద్దు చేయడం జరుగుతుందని, యూనిట్ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండని కారణంగా ఆదివాసీ గిరిజన ప్రజలు ఈ విషయాన్ని గమనించి కార్యాలయానికి రావద్దని సూచించారు.

# వనజీవి రామయ్య జీవితం స్ఫూర్తిదాయకం

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**వనజీవి (దరిపల్లి) రామయ్య పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి పొంగులేటి**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
వనజీవి రామయ్య జీవితం స్ఫూర్తిదాయకమని రాష్ట్ర



రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం మంత్రి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి ఖమ్మం రూరల్ మండలం రెడ్డిగూడెం లో దివంగత పద్మశ్రీ వనజీవి(దరిపల్లి) రామయ్య పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వనజీవి రామయ్య మృతి చాలా దురదృష్టకరం, బాధాకరమని అన్నారు. పద్మశ్రీ గ్రహీత వనజీవి రామయ్య మనకు కలిపించనంతగా దూరమయ్యారని, చేసిన పనులు కలకాలం గుర్తుండిపోతాయని అన్నారు. ప్రభుత్వ పక్షాన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్షాన, స్థానిక శాసనసభ్యునిగా తన పక్షాన వనజీవి రామయ్య ఆత్మ శాంతించాలని, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మనిషి జీవించినంత కాలం చేసిన మంచి పనులే వారిని చిరస్మరణీయులని చేస్తాయని మంత్రి తెలిపారు. వనజీవి రామయ్య చేపట్టిన కార్యక్రమాలు యావత్తు దేశ ప్రజలు గౌరవించే విధంగా చేశాయన్నారు. వనజీవి రామయ్య చెట్లను పెంచే కార్యక్రమాన్ని జీవిత కాలమంతా చేశారని, ఎన్ని ఇబ్బందులు వచ్చిన, ఎన్ని కష్టాలు ఎదురైనా, ఆర్థికంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్న, వాటన్నిటినీ అధిగమించి, కోటి మొక్కలకు పైగా నాటారని అన్నారు. వేలాది కోట్ల విత్తనాలను, వందలాది ఎకరాల్లో జీవం పోశారన్నారు. పచ్చదనాన్ని పెంచడానికి, ఆర్థిక పరిస్థితులు సహకరించకపోయిన, ఒక పూట తిన్నా, తినకపోయిన మొక్కలు పెంచాలని, మొక్కలతో వచ్చే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తూ, వారి గ్రామంలోనే కాకుండా చుట్టుపక్కల అటవీ భూములు, ప్రభుత్వ భూములు, ఎక్కడైతే మొక్కను నాటోచ్చో, ఆ ప్రాంతాల్లో మొక్కలు నాటి, ప్రాంతాన్ని అద్భుతంగా పచ్చదనం చేశారని, పద్మశ్రీ అవార్డు అందుకున్నారని మంత్రి తెలిపారు. వనజీవి రామయ్యకు చిరకాల కోరికలు ఉన్నాయని కుటుంబ సభ్యులు తెలిపారని, వాటన్నిటినీ సాధ్యాసాధ్యాలు పరిశీలించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి, వాటన్నిటిని నెరవేర్చడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్



సునీల్ దత్, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, రూరల్ తహసిల్దార్ రాం ప్రసాద్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు**

**ఏప్రిల్ 16 న యూ.జి.డి., ట్యాంక్ బండ్ పనులపై ఉన్నత స్థాయి సమీక్ష**

**జాలిముడి ప్రాజెక్టు సోర్స్ త్రాగునీటి సరఫరాకు వినియోగించాలి**

**సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ఫస్ట్ ఫ్లోర్ వినియోగంలోకి తేవాలి**

**మధిరలో అభివృద్ధి కార్యక్రమాల అమలుపై తన క్యాంపు కార్యాలయంలో సమీక్షించిన డిప్యూటీ సిఎం**

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి
నిర్ణీత గడువులోగా చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆదివారం ఉప ముఖ్య మంత్రి వర్యులు, తన క్యాంపు కార్యాలయంలో మధిరలో అభివృద్ధి కార్యక్రమాల



అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మధిర పట్టణంలో 128 కోట్లతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు స్పష్టమైన షెడ్యూల్ తయారు చేసి, ఏప్రిల్ 16న హైదరాబాద్ లో జరిగే సమావేశంలో సమర్పించాలని తెలిపారు. యూ.జి.డి. నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు.మే నెల మొదటి వారంలో ఎట్టి పరిస్థితుల్లో పనులు ప్రారంభం కావాలని అన్నారు. మధిర పట్టణానికి త్రాగునీటి సరఫరాకు సమీపంలో గల జాలిముడి ప్రాజెక్టు సోర్స్ గా వినియోగించుకోవాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. జాలిముడి నుంచి మధిర పట్టణానికి త్రాగునీటి సరఫరా అవసరమైన లైన్ వేయాలని, అనవసరంగా డబ్బులు వృథా చేయవద్దని అన్నారు. జాలి ముడి ప్రాజెక్టు నుంచి మధిర పట్టణానికి త్రాగునీటి సరఫరాకు అవసరమైన మోటార్, ఇతర మరమ్మత్తు పనులు చేపట్టాలని, పట్టణానికి అవసరమైన త్రాగు నీటి సరఫరా చేయాలని గ్రామీణ నీటి సరఫరా అధికారులను ఆదేశించారు.మధిర పట్టణంలో ట్యాంక్ బండ్ అభివృద్ధికి పకడ్బందీ ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ఏప్రిల్ 16 న ఈ అంశంపై నీటి పారుదల శాఖ, టూరిజం, రోడ్లు భవనాల శాఖ అధికారులు ప్రతిపాదనలు తయారు చేసి హైదరాబాద్ కు రావాలని అన్నారు. మధిర పట్టణంలో ఉన్న సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ఫస్ట్ ఫ్లోర్ ను వినియోగంలోకి తీసుకొని రావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్, మునిసిపల్ ఇంజినీరింగ్ ఇంజనీర్ ఇన్ చీఫ్ ఎస్. భాస్కర్ రెడ్డి, ఎస్.ఈ. ఎన్. శ్రీనివాస్ రావు, మధిర మున్సిపాలిటీ డీఈఈ వై. నరేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులపై గిరి గిరి ఫైనాన్స్ దందా

**మితిమీరిన వడ్డీలతో కుదేలవుతున్న చిరు వ్యాపారులు**

**వచ్చిన ఆదాయం అంతా వడ్డీలకే సరి**

కూసుమంచి ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి
కూసుమంచి పట్టణంలో చిరు వ్యాపారులు గిరిగిరి ఫైనాన్స్ కోరల్లో చిక్కుకొని విలవిలలాడుతున్నారు. వడ్డీ వ్యాపారుల ఆగడాలకు తీవ్రంగా నష్టపోతున్నారు. రిజిస్ట్రేషన్ లేని ఫైనాన్స్‌లతో పాటు అక్రమ చీటీ వ్యాపారులు మితిమీరిన వడ్డీ వసూలు చేస్తూ వ్యాపారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. వ్యాపారాలు అభివృద్ధి చేసుకోవాలనే తపనతో ఎవరికి వారే సొమ్ములు పొందుతున్నా, అధిక వడ్డీతో పాటు చెల్లింపుల్లో చిన్న లోపం వచ్చినా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.వడ్డీ వ్యాపారుల వద్ద రోజువారీ ఫైనాన్స్ తీసుకోవాల్సిన పరిస్థితుల్లో, ఒక్క రోజు కిస్తీ ఆలస్యం అయితే వడ్డీకి వడ్డీ వేస్తూ రెండింతలు డబ్బులు వసూలు చేస్తున్నారని చిరు వ్యాపారులు వాపోతున్నారు. మార్కెట్‌లో పెరిగిన పోటీ, కుటుంబ అవసరాల నిమిత్తం పనిచేస్తూ వడ్డీ కట్టడం మరింత



కష్టంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చీటి వ్యాపారుల అక్రమ కార్యకలాపాలు కూడా వ్యాపారులకు తలనొప్పిగా మారాయి. చీటి డబ్బులు సమయానికి ఇవ్వక, డైలీ ఫైనాన్స్‌ల కోసం డబ్బులు నిలిపి వేస్తున్నారని బాధితులు చెబుతున్నారు. కొంతమంది పోలీసు అధికారులు గతంలో చర్యలు తీసుకున్నారు. కానీ ప్రస్తుతం దృష్టి సారించకపోవడంతో ఈ వీరి ఆగడాలు మరింత పెరిగిపోతున్నాయి.ప్రభుత్వ అధికారులు, స్థానిక పోలీసులను అప్రమత్తం చేసి, రిజిస్ట్రేషన్ లేని ఫైనాన్స్‌లను, అక్రమ చిట్టి వ్యాపారాలను నిరోధించి తమ జీవితాలలో వెలుగు నింపాలని చిరు వ్యాపారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల సంక్షేమానికి ఈ వ్యాపారాల నియంత్రణ తక్షణం అవసరమనిపట్టణప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## ఘనంగా టీఎస్ యుటీఎఫ్ 12వ ఆవిర్భావ దినోత్సవం

భద్రాచలం టౌన్, ఏప్రిల్ 13, ప్రజాజ్యోతి :
12 వ టీఎస్ యుటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని భద్రాచలం ప్రాంతీయ కార్యాలయం నందు డివిజన్ స్థాయిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎస్. విజయ్ కుమార్ అధ్యక్షతన పతాకావిష్కరణ చేశారు. తదనంతరం ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి బి. రాజు మాట్లాడుతూ, తెలంగాణలో ఉపాధ్యాయ సమస్యల మీద టీఎస్ యుటిఎఫ్ రాజి లేని పోరాటం చేస్తుందని, టీఎస్ యుటిఎఫ్ పోరాటం వల్లనే ఉపాధ్యాయ సమస్యలు చాలా వరకు సాధించుకున్నామని అన్నారు. రానున్న కాలంలో ఉపాధ్యాయ సమస్యలపై సంఘం నిర్వహించే పోరాటాలకు ఉపాధ్యాయులు కదిలి రావాలన్నారు ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు డి ఏ లు, పి ఆర్ సి, పెండింగ్ బిల్లులు, సిపిఎస్ రద్దు, వంటి సమస్యలు వెంటనే పరిష్కరించాలని, లేకపోతే గత ప్రభుత్వాలకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని అన్నారు. వెంటనే ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల మీద స్పందించి సమస్యను పరిష్కరించే దిశగా ఆలోచన చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సబ్ కమిటీ కన్వీనర్ టి. బాలు, భద్రాచలం ఉపాధ్యక్షులు ఎం. రమేష్, మండల కార్యదర్శి సైదులు, ప్రసాద్,



భారతి, కరుణకుమార్ , భద్రాచలం ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ సిహెచ్ శ్రీనివాసరావు, సీనియర్ రిటైర్డ్ నాయకులు జీవి సత్యనారాయణ, పి విజయబాబు, జీ వెంకటేశ్వర్లు, బూర్గంపాడు మహిళా కార్యదర్శి అనిత, తదితరులు పాల్గొనడం జరిగింది.

## అమ్మ జన్మనిస్తే రక్తదానం పునర్జన్మని ప్రసాదిస్తుంది

**– డాక్టర్ మహమూద్ పాషా**

భద్రాచలం టౌన్, ఏప్రిల్ 13, ప్రజాజ్యోతి :
మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు చైర్మన్ కొప్పుల మురళి జన్మదినోత్సవం సందర్భంగా భద్రాచలం పట్టణంలోని



ప్రభుత్వ ఏరియా వైద్యశాలలోని బ్లడ్ బ్యాంక్ నందు మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ మహిళలు, తల సేమియా, సికిల్ సెల్ ఎనీమియా వ్యాధితో బాధపడుతున్న వారి కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని ఉద్దేశించి డాక్టర్ మహమ్మద్ పాషా మాట్లాడుతూ ఈ రోజుల్లో యువత పుట్టినరోజు అంటే కేక్ కటింగ్ లు పార్టీలు జరుపుకునే రోజులలో ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన మధర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. ఆరోగ్యంగా ఉన్నవారు మూడు నెలలకోసారి రక్తదానం చేయడం వల్ల సదరు వ్యక్తి ఆరోగ్యంగా ఉండడంతోపాటు ప్రమాదకర పరిస్థితుల్లో మరొకరికి ప్రాణదానం చేసినవారవుతారు అని అన్నారు. ట్రస్టు వ్యవస్థాపకులు కొప్పుల మురళి మాట్లాడుతూ తల సేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లలు 21 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించుకోవాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. అలాగే ప్రతి రోజూ గర్భిణీ మహిళలకు సకాలంలో రక్తం సరియైన సమయంలో దొరకక చాలా ఇబ్బంది పడుతున్నారని, అత్యవసర చికిత్సలు, క్లిష్టమైన ప్రసవాల సమయంలో రక్తం ఎంతో అవసరమవుతుంది. దేశంలో ప్రతి రెండు సెకండ్లకు ఒకరికి రక్తం అవసరమవుతుందని తెలిపారు. సరైన అవగాహన లేనందున రక్తదానం చేసేవారి సంఖ్య పూర్తిగా తగ్గిపోతుందని అన్నారు. రక్తదాతలు ముందుకొస్తే ఎన్నో ప్రాణాలను కాపడవచ్చు అని అన్నారు. రక్త నిలువలు పెంచేందుకు స్వచ్ఛందంగా యువత, విద్యార్థులు ముందుకు రావాలని కోరారు. రక్తదానం చేయడం వలన మనిషి శరీరంలో రక్త ప్రసరణ సక్రమంగా ఉండటంతో పాటు గుండె సంబంధిత వ్యాధుల నుండి కూడా కాపాడటంతో పాటు మనిషి ఆయుషుని పెంచుతుందని అన్నారు. అడగగానే స్పందించి అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా రక్తదానం చేసిన ప్రతీ ఒక్కరికీ మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రక్తదాన శిబిరంలో 20 మంది రక్తదానం చేశారని ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి తెలియజేశారు.అనంతరం రక్తదాతలకు డౌన్లోడ్ సర్టిఫికెట్స్, పండ్లు , ఫ్రూటీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు జయరాం, ఎడ్విన్ కిషోర్, బురం.నవీన్, శ్రీకాంత్, పడిదెల వంశీ, ఆనంద్, అజిత్, ఉమామహేశ్వరరావు, లోకేష్, మధుసూదన్ రావు, టి నవీన్, సారయ్య, రాజు, చంటి, భాను ప్రకాష్, పవన్ కళ్యాణ్, సాయి వీరేష్, విజయ్ ఏరియా వైద్యశాల బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్స్ చందు, శ్రీను నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వనజీవి రామయ్య జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

**వనజీవి ఆశయాలను కొనసాగించాలి**

**వనజీవి రామయ్య పార్థివ దేహాన్ని సందర్శించిన రజాక్**

కొత్తగూడెం, ఏప్రిల్ 13, ప్రజాజ్యోతి :
హరిత ప్రేమికుడు, పర్యావరణ పరిరక్షకుడు పద్మశ్రీ వనజీవి రామయ్య పార్థివ



దేహానికి ఆదివారం ఖమ్మం లోని ఏదులాపురం మున్సిపాలిటీలో ఐఎన్టియుసి కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ రెడ్డిపల్లిలో నివాళులు అర్పించి, సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వనజీవి రామయ్య జీవితం స్ఫూర్తిదాయకమని, ఆయన స్ఫూర్తితో వనజీవి ఆశయాలను నెరవేర్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ కె. గౌస్, అన్నం శ్రీనివాసరావు, మల్లికఖార్జున్, మధు, షాంశీర్, కె ఎన్. రాజశేఖర్, మస్తాన్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తు తేదీని పొడిగించాలి

**యం ఆర్ పి యస్ నాయకులు తోకల దుర్గ ప్రసాద్**

భద్రాచలం టౌన్, ఏప్రిల్ 13, ప్రజాజ్యోతి :
రాజీవ్ యువ వికాసం దరఖాస్తు తేదీ నేటితో ముగియనుండగా దరఖాస్తు తేదీని పొడిగించాలని యం ఆర్ పి యస్ సినీయర్ నాయకులు తోకల దుర్గ ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా ఈ స్కీమ్ కి అప్లై చేద్దామంటే పలుమార్లు సర్వర్ డౌన్ అవుతుందని, ఒక్కొక్కరికి గంటల సమయం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓవైపు ప్రభుత్వ కార్యాలయాలు సోమవారం వరకు సెలవులు ఉండగా ఎంతోమంది కుల, ఆదాయ ధ్రువీకరణ



పత్రాలు పెండింగ్ లోనే ఉన్నాయని, చివరి తేదీని పొడిగించాలని అన్నారు.

## జర్నలిస్టు సంఘాలపై అవగాహన లేని వారు యూనియన్ నాయకులా?

-దశాబ్దాల పాటు ఐజేయూలో పని చేసిన నేతలను గుర్తుపట్టని స్థితిలో అధ్యక్ష, కార్యదర్శులు

-జిల్లా అధ్యక్షుడిగానైనా సంఘం ఆఫీసులో పరిచయం చేశారా?

-ఒకసారి గత కమిటీలో పనిచేసిన నేతల వివరాలు తెలుసుకోవాలని సూచన

-టీయూడబ్ల్యూజే (ఐజేయు)కి రాజీనామా చేసిన రంగారెడ్డి జిల్లా నేతలు రఘుపతి, గణేష్


రంగారెడ్డి బ్యూరో, ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి):

జర్నలిస్టుల సమస్యలు, జర్నలిస్టు సంఘాల పట్ల కనీసం అవగాహన లేని వ్యక్తులు టీయూడబ్ల్యూజే (ఐజేయు) సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా చెలమణి అవుతూ... జర్నలిస్టు సంఘాల పట్ల ఆనాలోచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని టీయూడబ్ల్యూజే (ఐజేయు) కి ఇటీవల రాజీనామ చేసిన సీనియర్ జర్నలిస్టులు రఘుపతి, గణేష్ లు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు వారు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా తామేనని చెప్పుకుంటున్న వ్యక్తులు తమపై చేసిన వాఖ్యల ద్వారా జర్నలిస్టు సంఘాలతో వారికున్న సంబంధాలు యేపాటివో స్పష్టమైందని అన్నారు. జిల్లా అధ్యక్ష స్థాయికి చేరుకున్న వ్యక్తి ఒకసారి గత కమిటీ నాయకుల వివరాలను ఇప్పటికైనా సంఘం కార్యాలయం నుంచి తెప్పించుకొని చూసుకోవాలని గుర్తు చేశారు. పెద్దల మెప్పుతో పదవులు పొందిన వారికి సంఘంలోని సభ్యులు, కమిటీలో పనిచేసిన వారు ఎలా తెలుస్తారని విమర్శించారు. వ్యవస్థగా నడవాల్సిన సంఘం ఒకరిద్దరు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిందనే ఆవేదనతోనే జర్నలిస్టులంతా ఆ సంఘానికి దూరమవుతున్నారని, భవిష్యత్తులో ఇంకా చాలామంది దూరమయ్యేది ఉందని పేర్కొన్నారు. ఎలాగోలా అధ్యక్ష పదవిలోకి వచ్చి నెలరోజులు పూర్తి చేసుకున్న మిమ్మల్ని ఇప్పటికైనా యూనియన్ ఆఫీసు మెట్లు ఎక్కనించారా..? ఒకసారి చెక్ చేసుకోవాలని హితువు పలికారు. జిల్లా అధ్యక్షుడి హోదాలో నిన్ను యూనియన్ కార్యాలయంలోకి గనుక రానిస్తే... ఒకసారి రంగారెడ్డి జిల్లా పాత కమిటీల నియామకం, జిల్లాలోని మండలాల కమిటీల ఎంపిక తీరు, అందులోని సభ్యుల వివరాలు, ఇటీవల సంఘాన్ని వదిలిన వారు యూనియన్ పిలుపుమేరకు చేసిన పోరాటాల వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేయాలని వారు సూచించారు. మేమంతా రోడ్లపై ధర్నాలు చేసేటప్పుడు మీరెక్కడున్నారో ఒకసారి గుర్తు తెచ్చుకుంటే అంతా మీకే అర్థమవుతుందని హితువు పలికారు. మాపై మీరు చేసిన వ్యాఖ్యల ద్వారా సంఘంపైన, జర్నలిస్టుల సమస్యలపైన అవగాహన లేనిది ఎవరికో జర్నలిస్టు లోకానికి అర్థమవుతుందని వారు పేర్కొన్నారు.

## దామెరలో వైభవంగా శ్రీ అభయాంజనేయ స్వామి రథోత్సవం

నాంపల్లి,ఏప్రిల్,13(ప్రజా జ్యోతి):

మండలంలోని దామెర గ్రామంలో ఆదివారం శ్రీ అభయాంజనేయ స్వామి రథోత్సవం



జాతర బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,కట్న కానుకలు సమర్పించారు. భక్తులు స్వామి వారి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం యువకులు, పెద్దలు, చిన్నారులు కలిసి ఇరువైపుల రథాన్ని లాగారు. మహిళలు కోలాటం ఆటపాటలతో డిజె సప్పుళ్ళతో అలరించారు. చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారీ బ్రహ్మోత్సవాలు వీక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ సర్పంచ్ దామెర యాదగిరి, నాంపల్లి ఎస్సై మొగుళ్ళ శోభన్ బాబు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభను జయప్రదం చేయండి -కూరెళ్ళ మచ్చగిరి

ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి)

భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభను ఈనెల 15న జరిగే మహాసభను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కూరెళ్ల మచ్చగిరి కోరారు.ఆదివారం మండల కేంద్రంలో మహాసభ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోటకొండూర్ మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో జరిగే మహాసభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు,కుసుమాని హరిచంద్ర,మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జక్క దయాకర్ రెడ్డి,ఏఐటీయూసీ మండల అధ్యక్షులు కాలె మల్లేశం పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మెగా రక్తదాన శిబిరానికి రక్తదాతలు తరలిరావాలి

-ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 13.

కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్



అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రక్తదాతలు పెద్ద సంఖ్యలో విచ్చేసి రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడాలని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు, జమీల్ హైమాద్ లో మాట్లాడుతూ రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడి అంబేద్కర్ మహాశయునికి నివాళులు అర్పించాలని అన్నారు.రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేయడం జరుగుతుందని అన్నారు. తాడ్వాయి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం తొమ్మిది నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ రక్త దాన శిబిరం కొనసాగుతుందని రక్తదానం చేయాలనుకున్నవారు 9492874006 నంబర్ కి సంప్రదించాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్,ఉపాధ్యక్షులు వెంకటరమణ,ఎర్రం చంద్రశేఖర్, గంప ప్రసాద్ లు పాల్గొనడం జరిగింది.

## భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్న నూతన వక్ఫ్ చట్టాన్ని రద్దు చేయాలి

వక్ఫ్ బచావో మార్చ్ లో పాల్గొన్న భువనగిరి మైనార్టీ నాయకులు .. లక్షలాదిగా వచ్చిన ఎస్సీ ఎస్టీ, బీసీలు

భువనగిరి,ఏప్రిల్ 13(ప్రజాజ్యోతి)

ఇటీవల పార్లమెంట్లో అక్రమంగా, బిజెపి ప్రభుత్వం



ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్,వద్ద జరిగిన వక్ఫ్ బచావో మార్చ్ మహా ధర్నాలో పాల్గొన్న భువనగిరి ముస్లిం మైనారిటీ నాయకులు,ఈ సందర్భంగా,పలువురు నాయకులు మాట్లాడుతూ, పార్లమెంట్లో అక్రమంగా ప్రవేశపెట్టిన వక్ఫ్ బిల్లును 20 కోట్ల మంది ముస్లిం లు వ్యతిరేకించినప్పటికీ,కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన,నూతనవక్ఫ్ చట్టం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని దేశంలోని ఏ మత ప్రజలైనా తమ ధార్మిక వ్యవహారాల కోసం తాము సొంతంగా,నిర్వహించుకునే హక్కు రాజ్యాంగంలోని ఆర్టికల్,21 ఇచ్చిందని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టం,ఒక మత వ్యవహా రాలలో ఇతర మతస్తులు కల్పించుకోవడం రాజ్యం కల్పించుకోవడం,అనేది భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని దీన్ని పూర్తిగా వ్యతిరేకిస్తు న్నామని అన్నారు.దేశంలో ఉన్నటువంటి లక్షలాది ఎకరాల,వక్ఫ్ భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం కోసమే కొత్త చట్టాన్ని తీసుకు వచ్చారని ఒక చట్టాన్ని చేసే ముందు సంబంధిత సమాజంలో ఉన్నటువంటి మేధావులను,ఇతర వర్గాలను సంప్రదించి వారి అభ్యున్నతి కోసం చట్టం చేయవలసిన కేంద్ర ప్రభుత్వం,ఆర్ఎస్ఎస్ అడుగుజాడల్లో ఒక మతాన్ని అనగదొక్కే,ఉద్దేశంతో ఈ కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని వారు అన్నారు. పేద ముస్లిం అభ్యున్నతి కోసం తెచ్చామని చెప్పుకుంటున్న బిజెపి పాలకులు,దేశంలోమైనార్టీల సామాజిక స్థితి అట్టడుగు స్థాయిలో ఉందని దళితులు ఆదివాసీల కంటే ఘోర మైనటువంటి పరిస్థితులలో మైనార్టీలు జీవిస్తున్నారని చెప్పిన జస్టిస్ సచార్ కమిటీ నివేదికను బుట్ట దాఖలు చేసిన,ఈ పాలకులు మైనార్టీల అభ్యున్నతి కోసం కొత్తచట్టం తెచ్చామని చెప్పుకోవడం విడ్డూరమని అన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి పోటీ చేసిన పార్లమెంట్ సీట్లలో ఒక్క ముస్లింకు,కూడా పోటీకి నిల్పని ఈ మత తత్వ



పాలకులు ముస్లింల అభివృద్ధి కోసం ఆలోచిస్తున్నామని చెప్పుకోవడం హాస్యాస్పదమని బిజెపి ప్రభుత్వాన్ని,ఘాటుగా విమర్శించారు. అధికారంలోకి వచ్చిన గత,12 సంవత్సరాల నుండి అధికా రంలోకి వచ్చిన నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం నిరంతరం ముస్లింలను బూచిగా,చూపి తమ పబ్బం గడుపు కుంటున్నారని మండి పడ్డారు. దేశంలో పరిపాలన పూర్తిగా అస్తవ్యస్తమైందని నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాలుం టాయని నిరుద్యోగం పతాక స్థాయికి చేరిందని ప్రపంచం లోని 124 దేశాలలో ఆకలి సూచిలో భారతదేశం అట్టడుగున,104 వ స్థానంలో నిలిచిందని దేశమంతా కార్మికులు కర్షకులు పేదలు అన్నము రాజమచంద్రా అని అల్లాడుతున్న పరిస్థితులలో తమ వైఫల్యాలు కప్పి పుచ్చుకోవడం కోసం దేశ ప్రజల ఆలోచన బిజెపి పరిపాలన వైఫల్యాలపై పడకుండా ఉండడం కోసం నిరంతరం దేశంలో ఏదో ఒకచోట మతాల మధ్య కులాల మధ్య ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం బిజెపి పాలకులు చేస్తున్నారని ఇది గ్రహించి భవిష్యత్తులో బిజెపికి దేశంలోని ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు ఈ పరిస్థితులను మరిపించడం కోసం ఆర్టికల్ 370 35%ఖ% త్రిబుల్ తలాక్ లాంటి చట్టాలను చేసి ఇప్పుడు వక్ఫ్ చట్టంపై పడ్డారని కార్పొరేట్ గా తొత్తు నరేంద్ర మోడీ ప్రభుత్వం భూములను చూస్తుందని దేశంలోని ప్రజాతంత్ర వాదులు లౌకికవాదులు ముస్లిం సమాజానికి అండగా నిలిచి ఈ వ్యతిరేక పోరాటంలో భాగస్వాములు కావాలని , కేంద్రంలోని బిజెపిప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

ఎప్పటి వరకు అయితే వక్ఫ్ బిల్లును వెనక్కి తీసుకోరు అప్పటివరకు ఆందోళన కొనసాగుతూనే ఉంటుందనిబిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ధర్నాలో పాల్గొన్న వారు ఎండీ ఇంతియాజ్ అహ్మద్,ఎండి నజీర్,సయ్యద్ ఆమెర్, రఫీయొద్దీన్ గౌరీ,ఎండీ సిరాజ్ ఇష్తియాక్ తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణకు కేసిఆర్‌నే శ్రీరామరక్ష ...

- ఎన్నికలు పెట్టే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు...
- అబద్ధాలు అంటేనే కాంగ్రెస్ అడ్డా...
- రజతోత్సవ సభను విజయవంతం చేయండి...
- సత్తుపల్లి సత్తాసాటుదాం...
- రజోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ

పెనుబల్లి, ఏప్రిల్ 13,(ప్రజాజ్యోతి):

పెనుబల్లి మండల పరిధిలోని ముత్తగూడెం గ్రామంలో కర్నాటి భూమారెడ్డి మామిడి తోటలో పెనుబల్లి మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల



వెంకట్రావు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ ముఖ్య నాయకులు, కార్యకర్తల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హాజరయ్యారు. ముందుగా ప్రకృతి ప్రేమికుడు, హరిత స్వాప్నికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి దరిపెల్లి రామయ్య మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపాన్ని వ్యక్తం చేశారు. తదనంతరం సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభను పండుగలా నిర్వహించబోతున్నామని ఈ కార్యక్రమానికి సత్తుపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాల, గ్రామాల, ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని సండ్ర పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి తెలిపారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం పాలన ఎలా ఉందో ప్రజల్లో చర్చ నడుస్తుందని తెలిపారు. పార్టీ రజోతోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగురవేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లను ఇండ్లుగా మార్చారని, రెవిన్యూలో అంతా అయోమయం గా ఉన్నదని, ప్రభుత్వ కార్యక్రమాలను అన్ని సందిగ్ధంగా ఉన్నాయని తెలిపారు. గ్రామ పంచాయతీ రాజ్ వ్యవస్థ పూర్తిగా పడకేసిందని,మనం ఉన్నప్పుడు పచ్చగా కళకళలాడిన పల్లే ప్రకృతి వనం ఇప్పుడు ఎండిపోయాయి తెలిపారు. పల్లె ప్రకృతి వనాలు నరికేసిన పట్టించుకునే నాథుడు లేడని, హెచ్సీయూ లో పర్యావరణం ప్రమాదం లో పడిందని తెలిపారు. కళ్యాణ లక్ష్మి పథకం కింద బీఆర్ఎస్ ప్రభుత్వంలో చీరతో పాటు లక్ష చెక్కు ఇచ్చే వాళ్ళంమని, ఇప్పుడు కళ్యాణ లక్ష్మీ లేదు, షాది ముబారక్ లేదని తెలిపారు. అధికారంలోకి రావడం కోసం దళితులకు, రైతులకు మాయమాటలు చెప్పారని, పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి మీద ప్రణాళిక లేదని, పారిశుధ్యం మీద శ్రద్ధ అసలే లేదని తెలిపారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరుపుదాం అనే ఆరాటమే తప్పితే అభివృద్ధి మీద దృష్టి లేదని, రైతు బంధు లేదు, రుణమాఫి లేదు పూర్తిగా అమలు కాలేదని ఒకప్పుడు సక్రమంగా వచ్చిన రైతుబంధు ఇప్పుడు ఎందుకు రావడం లేదని, ఇది వాయిదాల ప్రభుత్వం తప్ప అభివృద్ధి చేసే ప్రభుత్వం కాదని తెలిపారు. ప్రజలు, రైతులు రైతు కూలీల ఇలా అన్ని వర్గాల్లో ఈ ప్రభుత్వం మీద వ్యతిరేకత వచ్చిందని, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేది కేసీఆర్, కేటీఆర్ మాత్రమేనని తెలిపారు. తదనంతరం రజోత్సవ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనకాల వెంకటరావు, మాజీ జెడ్పిటిసి చెక్కిలాల మోహన్రావు, మాజీ ఎంపీపీ లక్కినేని అలేఖ్య వినీల్, మాజీ కల్లూరు ఏఎంసీ అధ్యక్షులు చెక్కిలాల లక్ష్మణరావు, నీలాద్రి ఆలయ కమిటీ మాజీ చైర్మన్, సీనియర్ నాయకులు శీలం నాగిరెడ్డి, తిరుమలరెడ్డి నాగదాసు, కోటగిరి సుధాకర్ బాబు, చలికాని, నీలాద్రి బాబు, వంగా గిరిజపతిరావు, కనకాల సురేష్ బాబు, తడికమల శేఖర్, బండారిపల్లి నాగేశ్వరావు, మాజీ వైస్ ఎంపీపీ నరుకుళ్ళ సత్యనారాయణ, నరుకుళ్ళ రాధాకృష్ణ, తన్నీరు కృష్ణ, కొత్తగుండ్ల అప్పారావు, కాకా సీతారాములు, రాయపూడి మల్లయ్య, సూరపరెడ్డి కిరణ్ రెడ్డి, తన్నీరు కృష్ణ, ఏటుకూరి వెంకట అప్పారావు, తుమ్మలపల్లి రమేష్, మాజీ ఎంపీటీసీ



పోతురాజు కృష్ణారావు, బెల్లంకొండ చలపతిరావు, లగడపాటి శ్రీనివాసరావు, చిలుకూరు వెంకటరామరావు, గాయం వెంకటేశ్వరావు, తెలగొర్ల జనార్ధన్, కోట ప్రభాకర్, వాంకుడోత్ మురళి, పర్సా వెంకటనారాయణ, పసుమర్తి వెంకటేశ్వరరావు, సోషల్ మీడియా వారియర్స్ మరీదు. చంద్రశేఖర్, మరకాల చంటి, మరకాల వెంకీ, మాజీ సర్పంచులు, మండల ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 27 న చలో వరంగల్ భారీగా ప్రజలు తరలివెళ్లాలి విజయవంతం చేయాలి

సుమారు 6 వేల మంది తరలించే దిశగా కృషి

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 13.

బాన్సువాడ, ఏప్రిల్ 13 బీ అర్ ఎస్ పార్టీ ఏర్పాటు అయి 25 వసంతాలు కావస్తున్నా నేపథ్యంలో బీ అర్ ఎస్ పార్టీ అధినేత, బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి అర్ అదేశానుసారాం ఈ నెల 27 న వరంగల్ లోని ఎలక తుర్తి లో లక్షలాది మంది తో నిర్వహించే రజతోత్సవ కార్యక్రమం కు బాన్సువాడ నియోజక వర్గం నుండి బీ అర్ ఎస్ పార్టీ నాయకులు,



కార్యకర్తలు భారీగా తరలిరావాలని బీ అర్ ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుభేర్ సూచించారు. అదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా, ఎన్నికల్లో ఇచ్చిన ఆర్ గ్యారంటీలు, 420 హామీలను నెరవేర్చలేదని, గతం లో మాజీ ముఖ్యమంత్రి కే సీ అర్ హయం లో రైతులను రాజులను చేస్తే, ఈ ప్రభుత్వం రేవంత్ రెడ్డి రైతులను ద్రోహులను చేస్తున్నారని ఆరోపించారు. రైతుల కష్టాలను చూసిన కె సీ అర్ 24గంటల ఉచిత కరంటు, కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా సాగునీటి ని అందించారని, రైతుల కు పంట పెట్టుబడి సాయం అందించిన ఘనత అన్నారు.కానీ ప్రస్తుత సీ ఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారని దుయ్యబట్టారు.కాంగ్రెస్ సర్కారు రైతు సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రుణమాఫీ చేయలేదని, కౌలు రైతులకు , ఉపాది హామీ కూలీలకు ప్రతి ఏటా 12 వేలు ఇస్తామని చెప్పి ,ఇప్పటికి వారిని పట్టించుకోకపోవడం విడ్డురం అని అన్నారు. బీ అర్ ఎస్ పార్టీ ది కేవలం అధికారం పోయిందని, ప్రజా గుండెల్లో అభిమానము పోలేదని అన్నారు. వరంగల్ సభకు పెద్దమొత్తం లో తరలించేలా ప్రతి ఒక్కరు కృషిచేయాలని చెప్పారు..ఎంతో మంది బీ అర్ ఎస్ పార్టీ హయం లో ఎంపిటిసి లు, సర్పంచులు, ఇతరాత్ర పదవులు చేపట్టి, ప్రస్తుతం మౌనంగా ఉన్నవారందరు ధైర్యంగా ముందుకు రావాలని పార్టీ చేపట్టే కార్యక్రమం లో పాలుపంచుకోవాలని సూచించారు. ఈ నెల 15 న బాన్సువాడ లో ని భారత్ గార్డెన్ లో నిర్వహించే బీ అర్ ఎస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశానికి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, నిజామాబాదు రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ లు హాజరవుతారని తెలిపారు.వరంగల్ సభ కు సుమారు 6 వేల మందిని తరలించేలా దిశ నిర్దేశించనున్నారు. రైతుల బోనస్ డబ్బులుబోకస్ వాళ్ళు తీసుకుంటే ఎమ్మెల్యే మాట్లాడరే.బాన్సువాడ నియోజకవర్గం లోని కోటగిరి మండలం ఆరుగాలం శ్రమించి రైతులు పంటలు పండించి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను విక్రహిస్తే, బోకస్ పేరులతో రైతుల బోనస్ డబ్బులను కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కాజేసిన స్థానిక రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు పోచారాం మౌనంగా ఉండడం వెనుక అంతర్యం ఏంటని జుభేర్ ప్రశ్నించారు. వెంటనే రైతుల బోనస్ డబ్బులను తీసుకున్న వారిని పట్టి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ,త్వరలోనే బీ అర్ ఎస్ పార్టీ పేర్లు బయటపెట్టి ఉద్యమిస్తామని హెచ్చరించారు. కల్తీకల్లు బారిన పడి వందమంది అసిపత్రిలో చేరిన కనీసం ఎమ్మెల్యే పోచారం ఆబ్కారీ శాఖ అధికారులపై చర్యలు ఏవని జుభేర్ ప్రశ్నించారు. కేవలం గౌడన్నలను కొంతమందిని కక్ష పూరిత రాజకీయాలు చేయడం తప్ప, అసలు ఆబ్కారీ శాఖ అధికారులపై చర్యలు శూన్యం అని ఆయన హెద్దేవ చేశారు. వెంటనే కల్తీ కల్లు జరుగుతున్న పట్టించుకోని అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా ముఖ్యంగా గౌడన్నలు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడడం సబబు కాదని, ప్రకృతిలో సహజంగా వచ్చే స్వచ్ఛమైన కల్లు ను ప్రజలకు అమ్మలని, కానీ కృత్రిమంగా తయారు చేసే కల్లు అమ్మవద్దని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమం లో మోచి గణేష్, సాయిబాబా, రమేష్ యాదవ్, శివసూరి.అఫ్రోజ్, టేకుల్లా సాయిలు,కూర్మ గంగారం,సంజయ్ యాదవ్, రజాక్, గోపాల్, సంజీవ్, మహేష్, తదితరులు ఉన్నారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967